నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com
గురువారం
11 ఏప్రిల్ 2024
పేజీలు 12
ప్రకాశం
బాపట్ల





# టిడిపి నేతలపై వైసిపి గంజాయి బ్యాచ్ దాడి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : టిడిపి సానుభూతిపరులపై వైసిపి గంజాయి బ్యాచ్ దాడికి పాల్పడింది. ఒంగోలు శాసన సభ్యులు బాలినేని శ్రీనివాసరెడ్డి కోడలు కావ్యరెడ్డి ఎన్నికల ప్రచారంలో ఘర్షణ చోటు చేసింది. వైసిపి గూండాల దాడిలో గాయపడిన టిడిపి సానుభూతిపరులను ఎమ్మెల్యే, ఎంపి అభ్యర్థులు దామచర్ల, మాగుంట పరామర్శించారు. బాధితులకు న్యాయం చేయాలంటూ జిల్లా ఎస్పీకి వినతిని అందజేశారు. అక్కడ బైటాయించి ఆందోళన చేపట్టారు. వివరాల్లోకి వెళితే...

నగరంలోని 37వ డివిజన్



కార్పొరేటర్ గోలి తిరుపతిరావు ఆధ్వర్యంలో బాలినేని కావ్యరెడ్డి సమతా నగర్‌లో బుధవారం రాత్రి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ ప్రచారంలో వాలంటీర్ సుజన ప్రియా పాల్గొంది. అది గమనించిన టిడిపి సానుభూతిపరులు ప్రభావతి కుటుంబ సభ్యులు ఫోటో తీసేందుకు ప్రయత్నించారు. ఆగ్రహించిన వైసిపి మత్తు బాబులు ఆ కుటుంబంపై విచక్షణరహితంగా దాడి చేశారు. విషయం తెలుసుకున్న స్థానిక టిడిపి నేత మోహన్ రావు అక్కడికి వెళ్లి వారిని ప్రశ్నించారు. దీంతో గంజాయి మత్తులో జోగుతున్న వైసీపీ గూండాలు ఒక్కసారిగా పైకి దూకి దాడి చేసి గాయపరి చారు. విషయం తెలుసుకున్న ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి, టిడిపి రాష్ట్ర

మిగతా 3లో

**సమతానగర్‌లో బాలినేని కోడలు ప్రచారంలో ఉద్రిక్తత**

**ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న వాలంటీర్ సుజన ప్రియా**

**ఫోటో తీసేందుకు యత్నించిన ప్రభావతి కుటుంబ సభ్యులు**

**ఆగ్రహించిన వైసిపి మత్తు బ్యాచ్, కుటుంబంపై మూకుమ్మడి దాడి**

**ప్రశ్నించిన టిడిపి నేత మోహన్‌రావుపై పిడిగుద్దులు**

**బాధితులను పరామర్శించిన దామచర్ల, మాగుంట**

**బాధితులతో జిల్లా పోలీసు కార్యాలయం వద్ద ఆందోళన**

**న్యాయం చేయాలంటూ జిల్లా ఎస్పీకి కూటమి నేతలు వినతి**



## దర్శిలో ఎన్నికల ప్రచారం చేయండి

**క్యాడర్‌ను సమన్వయం చేయండి, గ్రామ, గ్రామాన పర్యటించండి**

**అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని మెజార్టీతో అసెంబ్లీకి పంపించండి**

**మాజీ ఇన్‌చార్జి పమిడి రమేష్‌కు అధినేత చంద్రబాబు సూచన**

దర్శిలో ఎన్నికల ప్రచారం చేయండి, క్యాడర్ ను సమన్వయం చేసుకుంటూ గ్రామ గ్రామన పర్యటించండి, అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిను అఖండ మెజార్టీతో అసెంబ్లీకి పంపించే విధంగా పని చేయాలని టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు మాజీ దర్శి ఇన్చార్జ్ పమిడి రమేష్ కు సూచించారు. ఈ సందర్భంగా ఎన్నికలకు సంబంధించి పమిడికి దిశా నిర్దేశం చేశారు. దర్శి గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. ఇన్చార్జ్ గా ఉన్న సమయంలో నియోజకవర్గంలో పని చేసిన విధానాన్ని గుర్తు చేస్తూ పమిడిని మెచ్చుకున్నారు. ఇదే విధంగా రెట్టింపు ఉత్సాహంతో పని చేయాలని, క్యాడర్ను సమన్వయం చేసుకుంటూ గెలుపే లక్ష్యంగా పని చేయాలని సూచించారు. గ్రామగ్రామంలో పర్యటించి, క్యాడర్‌ను సమన్వయం చేసుకుం టూ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి గెలుపే లక్ష్యంగా కష్టపడి పని చేస్తామని అధినేతకు పమిడి రమేష్ హామీ ఇచ్చారు.

## పర్చూరును అగ్రస్థానంలో నిలిపా

**వైసిపి హయాంలో రాష్ట్రం అధోగతి - అభివృద్ధి కావాలంటే టిడిపి రావాల్సిందే**

**అట్టహాసంగా వలపర్లలో ఎన్నికల ప్రచారం, ప్రజలు బ్రహ్మరథం**

**ఎంపీ అభ్యర్థి కృష్ణప్రసాద్‌తో కలిసి ప్రచారం నిర్వహించిన ఎమ్మెల్యే ఏలూరి**



మార్టూరు, మేజర్‌న్యూస్: తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో 2 వేల కోట్లతో పర్చూరు నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి రాష్ట్రంలోనే అగ్రస్థానంలో నిలిపామని తెలుగు దేశం బాపట్ల పార్లమెంటు అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం వలపర్ల గ్రామంలో ఆంజనేయ స్వామి దేవాలయంలో మొదటి పూజలు నిర్వహించి తన ఎన్నికల ప్రచారాన్ని ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ తో కలిసి ఎమ్మెల్యే ఏలూరి ఎన్నికల ప్రచారాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిడిపి ప్రభుత్వ హయాంలో కుప్పం తర్వాత అభివృద్ధిలో పర్చూరును రాష్ట్రంలో రెండవ స్థానంలో నిలపడం జరిగిందన్నారు. వెనకబడిన వలపర్ల గ్రామాన్ని కోట్ల రూపాయల నిధులు వెచ్చించి గణనీయ స్థాయిలో అభివృద్ధి చేయడం జరిగిందన్నారు. ప్రధాన సెంటర్లో,

మిగతా 3లో

## అరాచక పాలనకు ఓటుతోనే గుణపాఠం

**దర్శి అభివృద్ధే లక్ష్యం.. నన్ను ఆశీర్వదించండి**

**ప్రచారంలో దూసుకుపోతున్న డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గం అభివృద్ధే లక్ష్యంగా పని చేస్తానని, మీ ఇంటి ఆడపడుచుగా మీ ముందుకు వచ్చానాని నన్ను అశీర్వదించి గెలిపించాలని దర్శి ఎన్.డి.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి కోరారు. దర్శి నగర పంచాయతీ పరిధిలోని 1, 20వార్డులో బుధవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గొట్టిపాటి లక్ష్మి మాట్లాడుతూ దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధిలో అగ్రగామిగా నిలబెడతానని అన్నారు. ప్రజాసేవ చేయటానికే రాజకీయలోకి వచ్చాన్నారు. తమ కుటుంబం నాలుగు దశాబ్దాలు నుండి రాజకీయలో ఉండి ప్రజా సేవ చేస్తున్న కుటుంబం గొట్టిపాటిదేనని చెప్పారు. తన తాత గొట్టిపాటి హనుమంత రావు సమితి అధ్యక్షునిగా, ఎమెల్యేగా, జిల్లా పరిషత్ చైర్మన్‌గా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో మంత్రిగా పని చేసారని అన్నారు. తన తండ్రి గొట్టిపాటి నరసయ్య రెండు సార్లు ఎమెల్యేగా పనిచేసారని

మిగతా 3లో



## గౌరవం లేని చోట ఉండలేము

**మా మీద భౌతిక దాడులు చేసి మా పైనే కేసులు: ఎమ్మెల్యే మద్దిశెట్టి**

దర్శి, మేజర్‌న్యూస్: వై.సి.పి పార్టీ ఆవిర్భావం నుంచి పార్టీలో ఉండి, పార్టీ కోసం పని చేసిన మాకు గౌరవం లేదని, వైకాపా అధిష్టానం ఎవ్వరికి మద్దతు తెలుపుతూ వచ్చామని, ప్రస్తుతం వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్‌రెడ్డి తమకు కనీసం గౌరవం కూడా ఇవ్వడంలేదని, గౌరవం లేని చోట ఉండలేమని వైకాపా కార్యకర్తలు, నాయకులు ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ వద్ద వాపోయారు. దర్శి ఎమెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ బుధవారం దర్శికి వచ్చి తమ కార్యకర్తలతో సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా కార్యకర్తలు రెండు నెలలు నుండి తమను ఇబ్బంది పెడుతున్న తీరును కార్యకర్తలు, నాయకులు వివరించారు. తమపై భౌతిక దాడులు చేసి తమ పైన కేసులు పెడుతున్నారని గగ్గోలు పెట్టారు. బిల్లులు కూడా రాకుండా చేసారని నాయకులు వాపోయారు. వైకాపాకు ఓటు వేసిన మాకు ఇంత దౌర్భాగ్య పరిస్థితి ఏంటని కార్యకర్తలు వాపోయారు. గౌరవం లేని చోట ఉండా లేమని కరాఖండిగా చెప్పారు. రెండు రోజులులో రాజకీయ కార్యాచరణ ప్రకటిద్దామని అన్నారు. ఈ సమావేశంలో ఐదు మండలాలకు చెందిన నాయకులు, కార్యకర్తలు పాల్గొని మెజారిటీ మంది టిడిపి వైపు మొగ్గు చూపారు.

# దళితుల జీవితాల్లో వెలుగులు మీతోనే సాధ్యం: చారువాక

బాపట్ల, మేజర్‌న్యూస్: దళిత హక్కుల సాధనకై మాల సంఘాల జేఏసీ మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ని కలిసి వినతి పత్రం అందజేశారు. రాష్ట్రంలో గడచిన ఐదు సంవత్సరాలు మాలల పైన దాడులు, హత్యలు, అత్యాచారాలు, దౌర్జన్యాలు జరిగాయని గత ప్రభుత్వంలో ఉన్న దళిత వర్గాల అభివృద్ధి కోసం ఏర్పాటు చేసిన 27 సంక్షేమ పథకాలు జగన్మోహన్ రెడ్డి రద్దు చేశారని డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విదేశీ విద్య పేరును జగన్మోహన్ రెడ్డి పేరు గా మార్చారని ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను దారి మల్లించి దళితులకు తీరని అన్యాయం చేశాడని గత ప్రభుత్వంలో ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గా ఎన్నో సంక్షేమ పథకాలను దళితులకు చేర్చారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం దళితులను పూర్తిగా మోసం చేసి సంక్షేమ అనే మాటే లేకుండా అన్యాయం చేశారని ఎస్సీ కార్పొరేషన్ ద్వారా గా భూమి కొనుగోలు పథకాన్ని రద్దు చేశారని, యూనివర్సిటీలో పీజీ కోర్సులు చేస్తున్న దళిత విద్యార్థులకు స్కాలర్షిప్ రద్దు చేశారని,ఎయిడెడ్ స్కూలు రద్దు చేశారని ఇలా రాష్ట్రంలో ఎన్నో దళిత సంక్షేమ పథకాలను రద్దుచేసి దళితుల పైనే దాడులు చేయించాడని తెదేపా అధికారంలోకి వస్తే రద్దయిన పథకాలు మరలా అమలు చేయాలని అమలు చేసి దళితుల జీవితాల్లో వెలుతురు నింపాలని చంద్రబాబు నాయుడు ని కోరారు. చంద్రబాబు నాయుడు మాట్లాడుతూ దళితుల సంక్షేమాన్ని తెలుగుదేశం పార్టీ మొదటి నుంచి కూడా పెద్దపేట వేస్తుందని మాలా మాదిగలు నాకు రెండు కళ్ళని ఒకరు ఎక్కువ ఒకరు తక్కువగా నేను చూడనని మాల సంఘాల జేఏసీ నాకు అండగా నిలబడాలని ఆయన అన్నారు.దానికి చంద్రబాబు నాయుడు ని కలిసిన మాల సంఘాల వారందరూ కూడా ఏకగ్రీవంగా మద్దతు ప్రకటించారు. బాపట్లలో జరిగిన పత్రిక సమావే శంలో అంటరానితన నిర్మూలన పోరాట సమితి వ్యవస్థాపక అధ్య క్షులు డాక్టర్ చారువాక మాల మహా నాడు రాష్ట్ర అధికార ప్రతినిధి శీలం.రోజన్ బాబు మాట్లాడుతూ దళిత వర్గాలను చైతన్య పరుస్తూ దళితులు జరిగిన టువంటి ఆర్థిక నష్టాలను వివరించే కార్యక్రమాన్ని మొదలు పెడతా మని దళితులను హత్యలు చేసి డోర్ డెలివరీ చేసిన జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వానికి ఓటు ద్వారా తగిన బుద్ధి చెప్పాలన్నరు ఇప్పటికైనా దళితులంతా ఐక్యంగా ఉండి దళితుల పైన దాడి చేసిన ప్రభుత్వాన్ని కూల్చా లని రేపు రానున్న రోజుల్లో దళితుల అభివృద్ధికి పాటు పడే చంద్రబాబు నాయుడుని బలపరచాలని అన్నా రు.ఈ సమావేశంలో బాపట్ల జిల్లా ఏ ఎన్ పి ఎస్ అధ్యక్షులు గొర్రె ముచ్చు వందనం, మాల మహానాడు బాపట్ల జిల్లా అధ్యక్షులు మంచాల ఆనంద్, వున్నం విజయ్, గొల్లమూడి కిరణ్ కుమార్, దళిత మహిళ నాయకు రాలు దాసరి లక్ష్మి, తగరపు రవికుమార్ పాల్గొన్నారు.



## 518 రోజులుగా నిరంతరాయంగా కొనసాగుతున్న అన్న క్యాంటీన్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:నందమూరి తారకరామారావు శత జయంతి సందర్భంగా తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పిలుపు మేరకు పేద ప్రజల ఆకలి తీర్చాలన్న సంకల్పంతో బాపట్ల నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి పార్టీల ఉమ్మడి ఎం.ఎల్.ఏ అభ్యర్థి వేగేశన నరేంద్ర వర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్న క్యాంటీన్ నందు 518వ రోజు దాదాపు 350 మంది పేదలకు అన్న వితరణ చేయడం జరిగింది.

## రేపు చంద్రబాబు సభకు జనం తరలి రావాలి-మల్లాది



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: రేపు జరగబోయే చంద్రబాబు నాయుడు సభకు ప్రజలు తరలి రావాలి అని మండల పార్టీ అధ్యక్షుడు మల్లాది రామకృష్ణ అన్నారు. బుధవారం ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ శుక్రవారం సాయంత్రం ఐదు గంటలకు రేపల్లెలోని ఎన్టీఆర్ సర్కిల్ వద్ద రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ఆధ్వర్యంలో బహిరంగ సభ జరుగుతుంది. ఈ సభకు తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు పాల్గొని ఈ రాక్షస ప్రభుత్వాన్ని ఎలా ఎదుర్కోవాలో కార్యకర్తలకు వివరిస్తారు అని ఆయన తెలిపారు. కావున మండలంలోని తెలుగుదేశం, జనసేన, బిజెపి, నాయకులు, కార్యకర్తలు, ప్రజలు పెద్ద సంఖ్యలు పాల్గొని ఈ సభను విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## వాలంటీర్లకు 5 వేలు కాదు ...10 వేలు ఇస్తాం-కందుల



చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే వాలంటీర్స్ కు5 వేలు కాదు.. రూ 10 వేలు గౌరవ వేతనం పెంచుతామని బాపట్ల పార్లమెంట్ అధికార ప్రతినిధి కందుల వెంకటేశ్వరరావు అన్నారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ప్రజలకు సేవ చేసే వాలంటీర్లకు మేము అండగా ఉంటాం. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి అండగా ఉండే వాలంటీర్లను వదిలి పెట్టే పరిస్థితి లేదని ఆయన తెలిపారు. వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వాలంటీర్ల జీవితాలతో ఆడుకుంటుంది వారి మాయలో పడి మీ జీవితాలను నాశనం చేసుకోవద్దు అని ఆయన తెలిపారు. పెద్ద చదువులు చదివిన వారు కూడా వాలంటీర్ల గా ఉంటూ ప్రజలకు సేవ చేస్తున్నారు కావున వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ నాయకుల మాటలు విని కేసుల్లో ఇరుక్కొని మీ జీవితాన్ని నాశనం చేసుకోవద్దని ఆయన తెలిపారు. తెలుగుదేశం అధికారంలోకి వచ్చిన తర్వాత కూడా వాలంటరీ వ్యవస్థను కొనసాగిస్తామని ఆయన తెలిపారు. ప్రజలందరూ తెలుగుదేశం జనసేన బిజెపి కూటమి ప్రభుత్వం వైపే చూస్తున్నారు. కూటమి అభ్యర్థి రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ ను భారీ మెజార్టీతో గెలిపించుకోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని ఆయన కోరారు.

## ప్రత్యేక పూజలు చేసిన విశ్వహిందూ పరిషత్



బాపట్ల టౌన్,మేజర్‌న్యూస్:బాపట్ల రామకృష్ణపురం లోని నాగరాజు పుట్ట దగ్గర విశ్వహిందూ పరిషత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్యంలో సుబ్రమణ్య జీవిత చరిత్ర,సుబ్రహ్మణ్య అష్టకం పాఠనం చేశారు. రజని శ్రీరాముని యొక్క జీవిత చరిత్ర బోధించిన అనంతరం ప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో విశ్వహిందూ పరిషత్ సభ్యులు ఆలయ కమిటీ పాల్గొన్నారు.

# ఎస్.ఎఫ్.ఐ సేవలు విద్యార్థులకు చాలా అవసరం



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎస్ఎఫ్ఐ విద్యాసంస్థలపై పోరాటమే కాకుండా ఉన్నత చదువులకు కూడా మార్గం చూపడం అభినందనీయమని ప్రముఖ ప్రభుత్వ దంత వైద్యులు డాక్టర్ శ్రీపతి శివప్రసాద్ అన్నారు బుధవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా మోడల్ ఎంసెట్ కు ప్రిపేర్ అవుతున్న విద్యార్థులకు మోడల్ ఎంసెట్ పేపర్స్ ను స్థానిక చైతన్య కాలేజీ పరీక్ష కేంద్రం లో ఓపెన్ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ విద్యార్థులు సమస్యలు పోరాటాలు చేయటంతో పాటు విద్యార్థులనీ చదువులో ప్రోత్సహిస్తూ మేధావులతో ఎంసెట్ మోడల్ క్వశ్చన్ పేపర్ తయారుచేయించి గత 25 సంవత్సరాల నుంచి ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్ పరీక్షలు నిర్వహిస్తుంది. ఇది గ్రామీణ ప్రాంతాలలో పేద విద్యార్థులకి చాల ఉపయోగకరం అన్నారు.రాష్ట్రప్రభుత్వం మే18 నుంచి నిర్వహించే ఇంజనీరింగ్ ఎంట్రెన్స్ విద్యార్థులకు ఎస్ఎఫ్ఐ మోడల్ ఎంసెట్ ఉపయోగపడుతుందినీ అన్నారు. కావున విద్యార్థులు బాగా చదివి మంచి స్థానాలలోకి వెళ్లాలి అన్నారు.ఈ మోడల్ ఎంసెట్ పరీక్ష నిర్వహణ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రేపల్లె డివిజన్ ఉపాధ్యక్షులు వై.నవీన్, రేపల్లె చైతన్య కాలేజీ వైస్ ప్రిన్సిపల్ బి.తిరుమలరావు,ఎస్ఎఫ్ఐ నాయకులు హైమ నాగ శ్రీ,వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన వసంత నవరాత్రులు



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: ఉగాది పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన భట్టిప్రోలులో నున్న శుక్రవారోత్సవ కమిటీ ఆధ్వర్యంలో తొమ్మిది రోజుల పాటు శ్రీరామ మరియు శ్రీలలి తాపారాయణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకురాలు బూర్లె అరుణకుమారి తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడు తూ మొదటి రోజు మంగళవారం రాత్రి మద్దుల శ్రీనివాస్ గృహంలో తొలి పూజా కార్యక్రమం జరిగిందన్నారు. రెండవ రోజైన బుధవారం మానేపల్లి నాగభూషణం గృహంలో పూజ కార్యక్ర మం జరిగిందని అరుణ కుమారి అన్నారు.చైత్ర నవరాత్రి ని,వసంత నవరాత్రి అని పిలుస్తారని,ఈనవరాత్రుల్లో దుర్గాదేవిని తొమ్మిది రూపాల్లో తొమ్మిది రోజులు పూజ చేస్తారని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దుల నళిని,కాళంగి హేమల త,దర్శి శశికళ, తూనుగుంట్ల కన్యా కుమారి,యెండూరి సూర్య ప్రభ,తూనుగుంట్ల శ్రీవాణి, బూర్లె ధనల క్ష్మి,తూనుగుంట్ల సుజా త,మానేపల్లి శశికళ తదితర మహిళలు పాల్గొన్నారు.

# యుక్తులు కుయుక్తులు సమయస్ఫూర్తి తోనే విజయం



రేపల్లె, మేజర్‌న్యూస్: యుక్తులు కుయుక్తులు సమ య స్ఫూర్తి తెలిసినవారికి విజయం వరిస్తుందని జనసేన పార్టీ పట్టణ అధ్యక్షులు రాసంశెట్టి మహేష్ స్పష్టం చేశారు. స్థానిక పార్టీ కార్యాలయంలో బుధవారం సనక వెంకట సుధీర్ రచించిన రాక్షస కళ.. ప్రపంచాన్ని మీకు దాసోహం చేయించే క్రీడ అనే పుస్తక ప్రమోషన్ లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మహేష్ మాట్లాడుతూ రచయిత సనగా వెంకట సుధీర్ నాలుగు సంవత్సరాల కఠోర శ్రమతో పుస్తకాన్ని రచించడం జరిగిందన్నారు. ఈ పుస్తకాన్ని ఆంధ్రప్రదేశ్ మాజీ శాసనసభ ఉపసభాపతి మండలి బుద్ధ ప్రసాద్ ఆవిష్కరించారని చెప్పారు. సమాజంలో ఎవరైతే మనపై యుద్ధం చేయాలని చూస్తున్నారో, రాజకీయంగా, వ్యాపార పరంగా వ్యక్తిగతంగా మన ఎదుగుదలను వెనక్కు లాగే వారిపై విజయం సాధించేందుకు, ఈ పుస్తకంలోని అంశాలు, ఉప యోగపడతాయన్నారు. మనుషుల్లో ఆత్మస్థైర్యాన్ని మనోధై ర్యాన్ని నింపే అత్యుత్తమ సాహిత్యం రాక్షస కళ లో దాగి ఉందన్నారు. రేపల్లె శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ సైతం పుస్తకాన్ని చూసి తన జీవిత లో రాజకీయ ఎదుగుదలకు చాలా దగ్గరగా ఈ పుస్తకం ఉందని చెప్పటం అభినందనీయమన్నారు. సమాజంలో ఏ రంగంలో ఉన్న ప్రజలైన ఆ రంగంలో ఎదుగుదల కావాలనుకుంటే ఈ పుస్త కం చదవాలని సూచించారు. ప్రతి ఒక్కరు రాక్షస కళ అనే పుస్తకాన్ని చదివి జీవితంలో ఉన్నత స్థాయిలో ఎదగాలని కోరారు. కార్యక్రమంలో రచయిత సనక వెంకట సుధీర్, కళ రత్న, వేసదాస, కవి తిలక బిరుదులు పొందిన డాక్టర్ సిహె చ్ బాబావలి రావు జనసేన పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ డి ఏ ఇంటికి ఇండియా కూటమి కేంద్రం లోకి: సీ ఐ టీ యు ధనలక్ష్మి




బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం అగ్రహారం సిఐటియు జిల్లా కమిటీ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి కే ధనలక్ష్మి దేశంలో కార్మిక వ్యతిరేక చట్టాలను అమలు చేస్తున్న ఎన్డీఏ కూటమిని ఇంటికి పంపాలని కార్మికులకు అండగా ఉండే ఇండియా కూటమికి కార్మిక సంఘాలు మద్దతు తెలిపి అధికారంలోకి తేవాలని పిలుపునిచ్చారు. సీఐటీయూ బాపట్ల జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్ అధ్యక్షతన జిల్లా కార్యాలయంలో నిర్వహించారు.ఈ సమావేశంలో సీఐటీయూ రాష్ట్ర కార్యదర్శి కె.ధనలక్ష్మి మాట్లాడుతూ దేశవ్యాప్తంగా కార్మికులు మీద భారాలు పడేలాగా ధరలు పెంచేశారు,కార్మికులు వేతనాలు పెంపుదల లేదు,కనిస వేతనాలు అమలు చేయడం లేదు,కార్మికులుకి ఉన్న హక్కులు హరించేస్తూ చట్టాలో మార్పులు చేయడం వల్ల అనేక మంది ఉద్యోగులు కోల్పోయి రోడ్డున పడ్డారు, ఆర్థికంగా తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు,ఇవే కాకుండా ప్రజలు మధ్య కార్మికులు మధ్య మతం పేరుతో కులం పేరుతో చీలికలు తెచ్చి విచ్ఛిన్నం చేస్తుంది కేంద్రం ప్రభుత్వం.కొవిడ్ సందర్భంలో కోట్లాది మంది కార్మికులు ప్రాణాలు కోల్పోయారు,నోట్లు రద్దు పేరుతో ఉపాధి దెబ్బతీశారు,జిఎస్టి పేరుతో ధరలు తగ్గిస్తామని ప్రజలు తినే ఆహార పదార్థాలుతో సహా అని వస్తువులు ధరలు పెంచారు.రాష్ట్రంలో ప్రధాన పార్టీలు కార్మికులుకి ఇచ్చినా ఏఒక్క హామీ అమలు చేయలేదు, కనీసవేతనాలు ,పర్మినెంట్ చేయటం లేదు,పెరిగినా ధరలు ప్రకారం వేతనాలు పెంపుదల లేదు,రాష్ట్రంలో న్యాయమైన కార్మికులు సమస్యలు మీద రాష్ట్రంలో పోరాటాలు చేస్తుంటే నిరంకుశంగా వ్యవహరించిది, కార్మికులు, ఉద్యోగులు వాళ్ల హక్కులు కోసం రోడ్డు మీదకు వస్తే అక్రమ అరెస్టులు చేస్తున్నారు, జైళ్లకి పంపుతుంది. ఉద్యోగాలు నుంచి తొలగిస్తామని బెదరింపులు చేస్తున్నది. రాష్ట్రంలో కార్మికులకు పెంకషన్ లేదు, రైటర్మెంట్ బెనిఫిట్స్ లేవు, రాష్ట్రంలో సాధారణ ప్రజలకు ఇచ్చే సంక్షేమ పథకాలు కార్మికులు ఇవ్వటం లేదు, ఉద్యోగభద్రత లేదు కావున దేశవ్యాప్తంగా కార్మికులు, ఉద్యోగులుకి వ్యతిరేకంగా ఉన్నా పార్టీలని కార్మికవర్గం వ్యతిరేకించాలి.రాజ్యగంలో హక్కులు రక్షించుకోవటానికి, కార్మికలు హక్కులని కాపాడు కోవటానికి ఇండియా కూటమిని బలపర్చాలాని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో సీఐటీయూ జిల్లా అధ్యక్షులు సిహెచ్.మణిలాల్, ప్రధాన కార్యదర్శి సిహెచ్.మజుందార్,జిల్లా నాయకులు కె.శ్రీనువాసరావు, సిహెచ్.గంగయ్య, కె.లక్ష్మి, ఏం.వెంకటేశ్వరమ్మ,టి.పుణ్యలక్ష్మి, కె.శరత్ బాబు, పి.ఆదాము,బుచ్చరావు పాల్గొన్నారు.

# ఏపికి అన్యాయం చేసిన బిజేపి, వైసిపిని ఓడించాలి : సిపిఎం జిల్లా ప్లీనరీలో రాష్ట్ర నేతలు

ఒంగోలు, మేజర్‌న్యూస్ : సిపిఐ(యం) ప్రకాశం జిల్లా ప్లీనం సమావేశం బుధవారం నగరంలోని సుందరయ్య భవన్లో పార్టీ రాష్ట్రకమిటి సభ్యులు పూనాటి ఆంజనేయులు అధ్యక్షతన జరిగింది. సిపిఐ (యం) రాష్ట్రకార్యదర్శి వి. శ్రీనివాసరావు, రాష్ట్రకార్యదర్శివర్గ సభ్యురాలు డి. రమాదేవి పాల్గొన్నారు. సమావేశ తీర్మానాలను సిపిఐ(యం) జిల్లా కార్యదర్శి సయ్యద్ హానీఫ్ మీడియాకు తెలియజేశారు. వి. శ్రీనివాసరావు మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో రాష్ట్రానికి తీవ్ర అన్యాయం చేసిన మతోన్మాద బిజెపి, దాని మిత్రపక్షాలను ఓడించాలని జిల్లా ప్రజలకు విజ్ఞప్తిచేశారు. రాష్ట్రంలో ప్రజావ్యతిరేక విధానాలను అనుసరిస్తున్న వై.ఎస్.ఆర్ కాంగ్రెస్‌ను తిరస్కరించాలని కోరారు. రమాదేవి మాట్లాడుతూ వివిధ వర్గాల ప్రజల ప్రయోజనాల రక్షణకు, లౌకికతత్వం, ఫెడరలిజం, ప్రజాస్వామ్యం, రాజ్యాంగ విలువలను కాపాడుకోవడానికి పోరాడుతున్న ఇండియాబ్లాక్ అభ్యర్థులను బలపర్చాలని ప్రజలకు పిలుపు నిచ్చారు. జిల్లాలో త్రాగునీటి సమస్యల



పరిష్కారానికి జిల్లా అధికార యంత్రాంగం చర్యలు చేపట్టాలని సిపిఐ(యం) ప్లీనం సమావేశం డిమాండ్ చేసింది. ఈ సంవత్సరం తక్కువ వర్షపాతం నమోదైంది. భూగర్భజలాలు అడుగంటాయి. సాగర్ నీటి విడుదల కూడా తగ్గిపోయింది. ప్రస్తుతం జిల్లా 300లకు పైగా గ్రామాల్లో తాగునీటి సమస్య వున్నది. వీటిలో 12 మండలాల్లో 182 గ్రామాల్లో తీవ్రంగా వున్నది. కేవలం 58 ఆవాసాలకు మాత్రమే ప్రభుత్వం ట్యాంకర్లద్వారా నీటి సరఫరా చేస్తున్నది. కనిగిరి, దరిశి, చీమకుర్తి పట్టణాల్లో తాగునీటి సమస్య మరింత తీవ్రంగా వున్నది. జిల్లాలో మంచినీటి పథకాలు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకుల్లో ప్రస్తుతం నీటినిల్వలులేవు. ప్రభుత్వ అధికారులు తక్షణమే స్పందించి త్రాగునీటిసమస్యకు పరిష్కారం చూపాలని డిమాండ్ చేస్తున్నాము. తాగునీటి కొరత ఏర్పడిన అన్ని గ్రామాలకు ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయాలి. చెడిపోయిన బోర్లను రిపేరు చేయాలి. సాగర్ నీటి ద్వారా తాగునీటి చెరువులు, సమ్మర్ స్టోరేజ్ ట్యాంకులను సంపూర్ణంగా నింపాలి. మంచినీటి పథకాల రిపేర్లు, పర్యవేక్షణ చేయాలి. ప్రజలకు తాగునీటి సమస్యలు లేకుండా చేయడానికి అవసరమైన నిధులను విడుదల చేయాలి. నిర్మాణదశలో వున్న మంచినీటి పథకాలను పూర్తిచేయడానికి అవసరమైన నిధులు కేటాయించాలి. రి

ఈ సమావేశంలో సిపిఐ(యం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు జి.వి.కొండారెడ్డి, కంకణాల ఆంజనేయులు, చీకటి శ్రీనివాసరావు, ఎస్.కె.మాబు, యం. రమేష్, డి. సోమయ్య, ఊసా వెంకటేశ్వర్లు, వెల్లంపల్లి ఆంజనేయులు మరియు వివిధ మండలాల నుండి పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# అరాచక పాలనకు ఓటుతోనే గుణపాఠం





**మొదటి పేజీ తరువాయి** అన్నారు. బాబయి గొట్టిపాటి రవికుమార్ నాలుగు దపాలుగా ఎమెల్యేగా పనిచేస్తున్నారని అన్నారు. దర్శి నియోజకవర్గంతో తమకు విడదీయారని బంధం ఉందన్నారు. నారపుశెట్టి శ్రీరాములు, తమ తాత మంచి స్నేహితులు అని, ఒకే కుటుంబం గా ఉండేవారని అన్నారు. శ్రీరాములు మరణానంతరం జరిగిన ఉప ఎన్నికలలో నారపుశెట్టి పాపారావుని గెలిపించటం జరిగిందన్నారు. మాజీ ఎమెల్యే పాపారావు, మా తండ్రి నరసయ్య మంచి స్నేహితులు అని అన్నారు. 1వ వార్డులోని అయ్యప్పస్వామి ఆలయంలో పూజలు అనంతరం ప్రచారాన్ని ప్రారంభించారు. టీడీపి కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మిని గెలిపించాలని కోరారు. గొట్టిపాటి లక్ష్మి ప్రచారానికి మహిళలు పెద్దఎత్తున నీరజనాలు పలికి, ఘన స్వాగతం పలికారు. వార్డులోని టీడీపి జనసేన నాయకులు కార్యకర్తలు సాదరంగా స్వాగతం పలికారు. నన్ను ఆశీర్వదించండి, ఆదరించండి అంటూ గొట్టిపాటి లక్ష్మి ప్రచారంలో దూసుకుపోతున్నారు.

ఈ కార్యక్రమంలో మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, బీజేపీ నాయకులు తిండి నారాయణరెడ్డి, పట్టణ పార్టీ అధ్యక్షులు వాసు, జనసేన నాయకులు పుప్పాల. పాపారావు, 1వ వార్డు టిడిపి నాయకులు శ్రీరామ్ రమణయ్య, 20 వార్డ్ కౌన్సిలర్ కనకం మల్లేశ్వరి శ్రీనివాసరావు, తెలుగు మహిళా నాయకురాలు శోభారాణి, తెలుగుదేశం, బీజేపీ, జనసేన పార్టీల నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# సలహాదారులకు ప్రభుత్వ సొమ్ము కోట్లు

## పూలే జయంతి నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వని జగన్

### దళిత నీలం నాగేంద్ర ఆగ్రహం

ఒంగోలు, మేజర్‌న్యూస్ : వందలాది మంది సలహాదారులకు జీతభత్యాల పేరుతో కోట్ల రూపాయల ప్రజాధనాన్ని కుమ్మరిస్తున్న జగన్, మహాత్మ జ్యోతిరావు పూలే 198వ జయంతి నిర్వహణకు ఒక్క రూపాయి కూడా ఇవ్వలేదని దళిత హక్కుల పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు నీలం నాగేంద్రరావు ఆగ్రహం వ్యక్తం చేశారు. బుధవారం ఒంగోలులోని తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో నాగేంద్ర మాట్లాడుతూ, బీసీ వెల్ఫేర్ డైరెక్టర్ కృష్ణమోహన్ అందుబాటులో ఉన్న నిధులతో పూలే జయంతి వేడుకలు జరపాలని కోరటం హాస్యాస్పదంగా ఉందన్నారు. పూలే జయంతి వేడుకలకు నిధులు కేటాయించాలని, ఒక్క సలహాదారు కూడా సలహా ఇచ్చినట్టు లేదన్నారు.

జగన్ నియమించుకున్న సలహాదారుల్లో ఒక్కరు కూడా ఎస్సీ, ఎస్టీ, బీసీ కులాలకు చెందిన వారు లేరన్నారు. 198వ మహాత్మ జ్యోతిరావు పూలే జయంతి వేడుక నిర్వహణ పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం, భాధ్యతారాహిత్యం, వివక్షలపై ప్రభుత్వ ప్రధాన సలహాదారు సజ్జల రామకృష్ణారెడ్డి సమాధానం చెప్పాలని నాగేంద్రరావు డిమాండ్ చేశారు.

# విద్యా ప్రదాత పూలే జీవితం స్ఫూర్తిదాయకం: ప్రొ. హరిబాబు

ఒంగోలు,మేజర్‌న్యూస్ : విద్య ద్వారానే వ్యవస్థను మార్చేందుకు కృషి చేసిన మహనీయుడు, బడుగు జీవుల విద్యా ప్రదాత మహాత్మా జ్యోతిరావు పూలే అని ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బి. హరిబాబు అన్నారు. బుధవారం ఏకేయూ సమావేశపు హాలులో కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ జి. రాజమోహన్ అధ్యక్షతన జరిగిన పూలే 197వ జయంతి వేడుకలకు ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ హరిబాబు మాట్లాడుతూ ఆనాటి రోజుల్లో సమాజంలో పాతుకొని పోయి ఉన్న కుల వివక్షత, సామాజిక రుగ్మతలకు వ్యతిరేకంగా ఉద్యమం నిర్వహించి, మహిళా విద్య ద్వారానే వ్యవస్థను మార్చేందుకు అహర్నిశలు శ్రమించిన ధీరోదాత్తుడు పూలే అని కొనియాడారు. ఆంధ్ర కేసరి విశ్వ విద్యాలయం సి. ఈ.డాక్టర్ కె.వి.ఎన్.రాజు మాట్లాడుతూ సమాజంలో వివక్షతకు గురైన మహిళల సంక్షేమం కోసం ఆయన అనాధ శరణాలయాలను స్థాపించడం జరిగిందని, శూద్ర,అతి శూద్ర వర్గాల అభ్యున్నతి కోసం అహర్నిశలు శ్రమించిన ధీరోదాత్తుడు పూలే అని కొనియాడారు. ఎన్.ఎస్.ఎస్. యూనివర్సిటీ సమన్వయ కర్త డాక్టర్ మండే.హర్ష ప్రీతం దేవ్ కుమార్ మాట్లాడుతూ పూలే ఏదో ఒక కులానికో, మతానికో చెందిన వ్యక్తిగా కాకుండా సాంఘిక సంస్కరణ కోసం వెలుగెత్తి పోరాడిన యోధుడు అని అభివర్ణించారు. ఏకేయూ ఇంజనీరింగ్ విభాగం ఇంఛార్జి డాక్టర్ ఆర్.



శ్రీనివాస్ మాట్లాడుతూ నిమ్న జాతుల సంక్షేమం కోసం అహర్నిశలూ శ్రమించిన బహుముఖ ప్రజ్ఞాశాలి జ్యోతిరావు పూలే అని అన్నారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు పూలే గురించి,ఆయన సమాజానికి చేసిన సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో ఆంధ్ర కేసరి యూనివర్సిటీకి చెందిన అధ్యాపక, ఆధ్యాపకేతర సిబ్బంది,పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# పర్చూరును అగ్రస్థానంలో నిలిపా



**మొదటి పేజీ తరువాయి** ప్రతి కాలనీలను సిమెంట్ రోడ్లు, సైడ్ కాలువలు, కమ్యూనిటీ హాల్‌లు నిర్మించి ముఖ్యంగా బీసీలకు అనేక పథకాలు అమలు చేసి అండగా ఉండడం జరిగిందన్నారు. టిడిపి హయాంలో వలపర్ల గ్రామాన్ని సకలహంగులతో ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దామని అనంతరం వైసిపి పాలనలో అభివృద్ధి శూన్యమన్నారు. దోచుకోవడం దాచుకోవడం లక్ష్యంగావైసిపి పాలన జరిగిందన్నారు. రాజధాని లేని రాష్ట్రంగా ఆంధ్రప్రదేశ్ ను చేశారన్నారు. ఒక ఛాన్స్ పేరుతో అనేక హామీలు ఇచ్చి జగన్ అధికారంలోకి వచ్చి ఒక హామీ కూడా అమలు చేయకుండా రాష్ట్రాన్ని నాశనం చేయడం జరిగిందన్నారు. మరల మరోసారి మోసం చేసేందుకు జగన్ సిద్ధమయ్యాడని ప్రజలు విజ్ఞతతో ఆలోచించి టిడిపిలో జరిగిన అభివృద్ధిని ప్రస్తుత విధ్వంసాన్ని పరిశీలించి విజ్ఞతతో చంద్రబాబును మరోసారి ముఖ్యమంత్రిని చేసి రాష్ట్ర బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని ఎమ్మెల్యే ఏలూరి అన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం చంద్రబాబు సూపర్ సిక్స్ ప్రకటించారని ప్రతి ఏటా రైతులకు 20వేలు, చదువుకొనే విద్యార్థికి ఏటా 15వేలు, 20 లక్షల మందికి ఉద్యోగాలు మూడువేల నిరుద్యోగ భృతి, ప్రతి మహిళకు ఏటా 18వేలు, మహిళలకు మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు,ఉచిత బస్సు ప్రయాణం పథకాలు తప్పనిసరిగా అమలు చేస్తామన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచించి టిడిపి హయాంలో జరిగిన అభివృద్ధిని ప్రస్తుతం జరుగుతున్న విధ్వంసాన్ని గమనించి చంద్రబాబుకు మరోసారి అవకాశం ఇచ్చి ప్రజల బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలన్నారు.

## వలపర్లలో ఘన స్వాగతం

సార్వత్రిక ఎన్నికలలో ప్రచార ప్రారంభానికి ఆనవాయితీగా వలపర్ల గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే ఏలూరి కి, ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ కు గ్రామ ప్రజలు ఘన స్వాగతం పలికారు. గ్రామంలోని సినిమా హాలు సెంటర్కు గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున చేరుకుని బాణసంచా కాలుస్తూ పూలవర్షం కురిపిస్తూ ఘన స్వాగతం పలికారు. పెద్ద ఎత్తున ప్రజలు తరలి రావడంతో ఎన్నికల ప్రచారం కాస్త భారీ ర్యాలీగా మారిపోయింది.ప్రజలతో మమేకమౌతు, అవ్వ తాతలకు తానున్నానంటూ భరోసానిస్తూ, మహిళలను, యువతను ఆప్యాయంగా పలకరిస్తూ తొలి రోజు ప్రచారం అశేష జన సందోహం మధ్య ఉత్సాహభరితంగా జరిగింది. వలపర్ల ప్రజలు ఎమ్మెల్యే ఏలూరికి బ్రహ్మ రథం పట్టారు. అడుగడుగునా నీరాజనం పలుకుతూ హారతులు ఇచ్చారు. మహిళలు చిన్నారులు ఎమ్మెల్యే ఏలూరికి పూల వర్షం కురిపించారు.

# టిడిపి నేతలపై వైసిపి గంజాయి బ్యాచ్ దాడి



**మొదటి పేజీ తరువాయి** ఉపాధ్యక్షులు దామచర్ల జనార్ధన్ హుటాహుటీన అక్కడి వెళ్లి గాయపడిన బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించారు. దాడి ఎలా జరిగిందో నాయకులు ఎమ్. మోహన్‌రావు, ప్రభావతి కుటుంబ సభ్యులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం బాధితులతో కలిసి న్యాయం చేయాలంటూ జిల్లా పోలీసు కార్యాలయం వద్ద పెద్ద యెత్తున టిడిపి శ్రేణులు ఆందోళన చేపట్టారు. ప్రధాన ద్వారం వద్ద బైటాయించి నిరసన తెలియజేశారు. ఎన్నికల కోడ్ అమల్లో ఉన్నా వైసిపి గూండాల ఆగడాలు ఆగడం లేదని దామచర్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం టిడిపి, జనసేన, బిజేపి నేతలతో కలిసి జిల్లా ఎస్పీని కలిసి దామచర్ల, మాగుంట శ్రీనివాసులురెడ్డి వినతి పత్రం అందజేశారు.

# నాగయ్య మృతి పార్టీకి తీరని లోటు: డాక్టర్ లలిత్ సాగర్



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి పట్టణం లోని 4వార్డు కు చెందిన టిడిపి నాయకులు గుంటూరు నాగయ్య మృతి టిడిపికి తీరని లోటు అని దర్శి నియోజకవర్గం కూటమి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి భర్త డాక్టర్ లలిత్ సాగర్ అన్నారు. దర్శి నగర పంచాయతీలోని 4వ వార్డుకు చెందిన గుంటూరు నాగయ్య అనారోగ్యంతో మరణించారు. ఆయన పార్థివ దేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు సానుభూతి నగర పంచాయతీ చైర్మన్ నారపుశెట్టి పిచ్చయ్య, వైస్ చైర్మన్ గర్నెపూడి స్టీవెన్, అనిల్, సన్నీ నివాళ్ళు అర్పించారు.

## జె బి పి వేమూరు నియోజకవర్గ అభ్యర్థిగా శ్యాంప్రసాద్



వేమూరు(భట్టిప్రోలు),మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ జై భీమ్ రావ్ భారత్ పార్టీ(జె బి పి)అసెంబ్లీ అభ్యర్థిగా యల్లమాటి శ్యాం ప్రసాదు ను నియమిస్తూ ఆ పార్టీ అధినేత,మాజీ న్యాయమూర్తి జడా శ్రావణ్ కుమార్ ఖరారు చేస్తూ ఉత్తర్వులు వెలువరించారు. అభ్యర్థిగా నియమితులైన శ్యాం ప్రసాద్ వేమూరు మండలం వరహాపురం గ్రామానికి చెందిన వారు.ఈ సందర్భంగా శ్యాం ప్రసాద్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి వేమూరు ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎంపిక చేసిన జడా శ్రావణ్ కుమార్ వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా నియోజక వర్గంలో పార్టీని బలోపేతంచేసి,రానున్న ఎన్నికల్లో పార్టీ పతాకాన్ని ఎగురవేస్తామన్నారు.ఈ కార్యక్రమంలో బాపట్ల జిల్లా పార్టీ అధ్యక్షులు దోవా రమేష్ రాంజీ తదితరులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు



రేపల్లె, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరులు ఎంతో పవి త్రంగా జరుపుకునే రంజాన్ పండుగను పురస్కరిం చుకొని ముస్లిం సోదరులకు రేపల్లె వైఎస్ఆర్ పార్టీ అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ బుధవారం శుభాకాంక్షలు తెలిపారు రంజాన్ పర్వదినాల పురస్కరించుకొని ఉప వాసాలు ఉంటూ అల్లాను ప్రార్థించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.

## బాల సేవ ఆధ్వర్యంలో నిత్యవసర సరుకులు పంపిణీ



కొల్లూరు,మేజర్‌న్యూస్: కొల్లూరు మండలం పరిధిలోని తడికలపూడి గ్రామంలో ఇటీవలప్రమాదవశాత్తు ఇల్లు కాలిపోయిన రావుల కిరణ్ బాబు కుటుంబానికి బాల సేవ అనే కార్యక్రమం ద్వారా కొంత ఆర్థిక సహాయం బుధవారం నిత్యవసర వస్తువులు ఇనప మంచాలు రెండు దుప్పట్లో బట్టలు రైస్ బాగ్ కొంత ఆర్థిక సహాయాన్ని గుంటూరుకు చెందిన కొరిటిపాటి బాబ్జి (రవీంద్ర బాబు) డేవిడ్ అందించారు. ఈ కార్యక్రమంలో నాగేశ్వరరావు ,గొరిగపూడి ప్రసన్నకుమార్, సునీత పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే



రేపల్లె, మేజర్‌న్యూస్: ఎంతో ప్రతిష్టాత్మకంగా భక్తిశ్రద్ధలతో పేద ధనిక తారతమ్యాలు లేకుండా జరుపుకునే ప్రతి ముస్లిం సోదరీ సోదరులకు స్థానిక శాసనసభ్యులు అనగాని సత్యప్రసాద్ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా జరుపుకునే పండుగను ప్రతి ఒక్కరం కులమతాలకు అతీతంగా శుభాకాంక్షలు తెలుపుతూ సోదర భావంతో ముందుకు సాగుతూ ఒకరిని ఒకరం గౌరవించుకోవాలని ఎమ్మెల్యే కోరారు.

## ముస్లిం సోదరులకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు మోపిదేవి



రేపల్లె, మేజర్‌న్యూస్: భక్తిశ్రద్ధలతో ఉపవాసాలు ఉంటూ ఎదుటి వ్యక్తికి సాయపడే గుణంతో ముందుకు సాగుతున్న ముస్లిం సోదరులకు రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణ రావు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. రంజాన్ నెల్ పట్టిన నాటి నుంచి ఉపవాసాలు ఉంటూ ఎదుటి వ్యక్తి కొరకు ప్రార్థించే గుణం కలిగిన ప్రతి ముస్లిం సోదరులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు.

# 18 ఎస్ ఎఫ్ టి బృందాలు 24/7 ప్రజలకు అందుబాటులో ఉన్నాయి: జిల్లా ఎస్పీ







బాపట్ల, మేజర్‌న్యూస్: ఎఫ్.ఎస్.టి బృందాలు సమర్ధవంతంగా విధులు నిర్వహిస్తూ నిత్యం అప్రమత్తంగా వ్యవహరించాలని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ సూచించారు. ఏప్రిల్ 10న బుధవారం నాడు జిల్లా ఎస్పీ క్యాంప్ కార్యాలయం నుండి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా జిల్లాలోని అన్ని నియోజకవర్గాల నోడల్ పోలీస్ అధికారులు, ఎఫ్.ఎస్.టి బృందాలతో జిల్లా ఎస్పీ సమీక్ష సమావేశం నిర్వహించి, వారు నిర్వహిస్తున్న విధులు గురించి సమీక్షించి పలు సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ మాట్లాడుతూ రాబోయే సర్వత్రిక ఎన్నికలు ప్రశాంతమైన వాతావరణం లో జరిగేందుకు జిల్లాలో మొత్తం 18 ఎఫ్.ఎస్.టి బృందాలను ఏర్పాటు చెయ్యడం జరిగిందన్నారు. ఎన్నికల నియమావళిని ఎవరు అతిక్రమించకుండా పరిరక్షించేందుకు 18 ఎఫ్.ఎస్.టి బృందాలు 24/7 విధులు నిర్వహించే విధంగా మొత్తం 216 మంది పోలీస్ సిబ్బందిని నియమించడం జరిగిందన్నారు. సి విజిల్ యాప్ ద్వారా వచ్చిన ఫిర్యాదులకు వెంటనే స్పందించి నిర్దిష్ట సమయంలోపు ఎఫ్.ఎస్.టి బృందాలు సమస్యాత్మక ప్రదేశానికి చేరుకుని ఆ సమస్యపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.అక్రమ మద్యం, నగదు, బహుమతులు, ఇతర వస్తువుల అక్రమ రవాణాను కట్టడి చేయడానికి ముఖ్యమైన కూడళ్ళు, ప్రదేశాలలో వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు.తమ పరిధిలో ఉన్న గ్రామాలను తరచు సందర్శించి గ్రామస్తులతో సమావేశమై ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించడానికి పోలీస్ శాఖ పటిష్టమైన భద్రత చర్యలు తీసుకుంటుందని, ఎటువంటి ఒత్తిడికి లోనుకాకుండా స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకునేందుకు పోలీస్ శాఖ అండగా ఉంటుందనే భరోసాను ప్రజలలో కల్పించాలి. అంతేకాకుండా ఆ గ్రామాలలోని అసాంఘిక కార్యకలాపాలకు సంబంధించిన సమాచా రాన్ని సేకరించుకొని వాటిపై తగిన చర్యలు తీసుకోవాలి. అక్రమ మద్యం, నగదు, ఓటర్లను ప్రలోభాలకు గురి చేయడానికి ఉపయోగించే వస్తువులు, బహుమతులు ఎక్కడైనా నిల్వ చేసిన, (లేదా) రవాణా చేస్తున్న దానికి సంబంధించిన సమాచారాన్ని ఎప్పటికప్పుడు సేకరించుకుంటూ ఆ ప్రదేశాలలో సోదాలు నిర్వహించాలన్నారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా అభ్యర్థులు ర్యాలీలు, మీటింగ్ లు నిర్వహిస్తున్న ప్రదేశాలను తెలుసుకుని అక్కడికి చేరుకోవాలని, వారు నిర్వహిస్తున్న ప్రచారాన్ని క్షుణ్ణంగా పరిశీలిస్తూ వారు ఎన్నికల నియమావళి అతిక్రమించకుండా వీడియోలో చిత్రికరించాలన్నారు. ప్రభుత్వ మద్యం దుకాణాలు, రెస్టారెంట్లను తనిఖీ చేస్తూ ఉండాలని, సూచించిన సమయంలోపు వాటిని మూయకుంటే వారిపై చర్యలు తీసుకోవాలన్నారు. వీడియోగ్రఫీ తీస్తూ వాహన తనిఖీలు నిర్వహించాలన్నారు. అక్రమ మద్యం నగదు ఇతర వస్తువులను సీజ్ చేసినప్పుడు దానికి సంబంధించిన వివరాలు క్షుణ్ణంగా ఇ.ఎస్.ఎం.ఎస్ యాప్ లో పొందు పరచాలన్నారు. ఎఫ్.ఎస్.టి బృందాలు సమర్థవంతంగా విధులు నిర్వహించడానికి వారి వాహనాలకు జిపిఎస్ అమర్చడం జరిగిందన్నారు. దీని ద్వారా ఎక్కడ తిరుగుతున్నారు, ఏ సమయానికి ఏ ప్రదేశానికి చేరుకున్నారు అను సమాచారాన్ని ఎప్పటికప్పుడు పరిశీలించడం జరుగుతుందన్నారు. కనుక ఎఫ్.ఎస్.టి బృందాలలలో విధులు నిర్వహించే వారు నిత్యం అప్రమత్తంగా వ్యవహరిస్తూ సమర్థవంతంగా విధులు నిర్వహించాలని ఆదేశించారు. ఎవరైనా ఎన్నికల విధుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వారి పై చట్టప రమైన చర్యలు తీసుకుంటామని ఎస్పీ హెచ్చరించారు. ఈ జూమ్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశంలో ఎలక్షన్ సెల్ ఇన్స్పెక్టర్ లు ఏ.శ్రీనివాస రెడ్డి, సిహెచ్. సింగయ్య, జిల్లాలోని నియోజకవర్గ నొడల్ పోలీస్ అధికారులు, ఎఫ్.ఎస్.టి బృందాల సభ్యులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎన్నికల్లో మద్యం నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నాం



రేపల్లె, మేజర్‌న్యూస్: మద్యం అక్రమంగా నిల్వ ఉంచి రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో డిప్యూటీ కమిషనర్ కె శ్రీనివాసరావు హెచ్చరించారు. రేపల్లె సెబ్ సర్కిల్ కార్యాలయంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఎన్నికల కమిషన్ ముఖేష్ కుమార్ మీనా, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో ఐజి రవి ప్రకాష్ ఆదేశాల మేరకు ఎన్నికల్లో మద్యం నిరోధించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఎన్నికల్లో మద్యం పంపకాలను అరికట్టేందుకు అధికారులకు సూచనలు ఇవ్వడం జరిగిందన్నారు. అక్రమంగా మద్యం నిలువ చేసే వారిపై, రవాణా చేసే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. నాటు సారా, అక్రమ మద్యం బాటిళ్లు కలిగి ఉన్న వారిపై వివిధ సెక్షన్ల కింద కేసులు నమోదు చేస్తామని హెచ్చరించారు. ప్రశాంతంగా ఎన్నికలు జరిగేందుకు తీసుకునే చర్యల్లో భాగంగా మద్యం రవాణా నిరోధించినట్లు చెప్పారు. ఒక వ్యక్తి ఒక బాటిల్ కంటే ఎక్కువ కలిగి ఉండరాదు అన్నారు. గ్రామాలలో పట్టణ పరిధిలోను అక్రమ మద్యం తీసుకువచ్చే వారిపై నిఘా ఏర్పాటు చేసినట్లు చెప్పారు. నిబంధనలు ఉల్లంఘించి మద్యం అమ్మకాలు చేసిన, ఎన్నికల కోసం దాచిపెట్టిన చట్టపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఈ విలేకరుల సమావేశంలో అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపర్నిడెంట్ ప్రభాకర్ రావు,సెబ్ ఇన్స్పెక్టర్ ఆర్.యూ.వి.ఎస్.ప్రసాద్,సబ్ ఇన్స్పెక్టర్ హర్షవర్ధన్ రెడ్డి సర్కిల్ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## స్పెషల్ ఇన్ఫోర్స్మెంట్ బ్యూరో కమిషనర్ ఆకస్మిక తనిఖీ



బాపట్ల,మేజర్‌న్యూస్: మేలో జరగబోవు అసెంబ్లీ, పార్లమెంట్ సాధారణ ఎన్నికల సందర్భముగా కమిషనర్, స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో,ఆంధ్రప్రదేశ్, ఎం.రవి ప్రకాశ్ ఆదేశాల మేరకు డాక్టర్ కె.శ్రీనివాసులు, డిప్యూటీ కమిషనర్ (హెడ్ క్వార్టర్స్) జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో వారి కార్యాలయము,బాపట్ల నందు స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్, బాపట్ల యొక్క పనితీరును సమీక్షించడమైనది. ఈ సందర్భముగా డిప్యూటీ కమిషనర్ స్టేషన్ పరిధి లోని స్టూవర్ట్ పురం, వెదుల్లపల్లి,చిన్న బేతపూడి గ్రామాలలో సారాయి కాయకుండా తీసుకున్న ముందస్తు చర్యలగురించి సదరు ప్రదేశాలలో చేసిన దాడుల గురించి సమీక్షించి తగు సూచనలు చేశారు. నాన్ డ్యూటి పైడ్ లిక్కర్,అనధికార మద్యం విక్రయాలు, అక్రమ మద్యం నిల్వల గోడౌన్ ల సమా చారము సేకరించి దాడులు నిర్వహించాలని, సారాయి, నాన్ డ్యూటి పైడ్ లిక్కర్, అనధికార మద్యం పాత ముద్దాయిలను బైండ్ ఓవర్ చేయుటకు వారిపై పి.డి.చట్టం ప్రయోగించుటకు తగు చర్యలు తీసుకొనవల్సినదిగా స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్ బ్యూరో స్టేషన్, బాపట్ల ఇన్స్పెక్టర్ వేంకటేశ్వరరావు ని ఆదేశించారు. రాబోవు ఎన్నికల సందర్భ ముగా సారాయి, మద్యం యొక్క ప్రభావం ఎన్నికల మీద చూపకుండా ఫ్రీ అండ్ ఫెయిర్ ఎన్నికలు జరుపుటకు వారి యొక్క విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈ సమీక్షా సమావేశము నందు బాపట్ల జిల్లా స్పెషల్ ఎన్ఫోర్స్మె ంట్ బ్యూరో అధికారి, సి.హెచ్.వి.మహేష్ కుమార్, ఎన్ఫోర్స్మెంట్ సూపెరింటెండెంట్ గోవింద నాయక్,అసిస్టెంట్ ఎన్ఫోర్స్మెంట్ సూపెరింటెండెంట్ (హెడ్ క్వార్టర్స్) ప్రభాకరరావు పాల్గొన్నారు.

# నేడు గొట్టిపాటి లక్ష్మి ఎన్నికల ప్రచారం

దర్శి, మేజర్‌న్యూస్: ఎన్.డీ.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి దర్శి నగర పంచాయతీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారని కార్యాలయం మేనేజర్ కోటి తెలిపారు. ఉదయం 7:30కి ఎన్నికల ప్రచారం. 9వవార్డు, 11వ వార్డులో ప్రచారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దర్శి టౌన్‌లో పొదిలి రోడ్లో, సాయిబాబా గుడి వద్ద నుండి కార్యక్రమం జరుగును అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గొట్టుపాటి లక్ష్మీ భర్త కడియాల లలిత్ సాగర్ మాజీ ఎమెల్యే నారపుశెట్టి పాపా రావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్య, దర్శి నియోజకవర్గ తెలుగు యువత అధ్యక్షులు పుల్లలచెరువు చిన్న పాల్గొంటారని తెలిపారు. టిడిపి జనసేన బిజెపి మహిళలు, సీనియర్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొనవలసిందిగా కోరారు.

## 45 వసంతాల వార్షికోత్సవం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: భట్టిప్రోలు గ్రామంలో నాయి బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన శ్రీరామ మందిరం 45వ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు.1979 ఉగాది రోజున గుడి ప్రతిష్ట జరిగిన సందర్భంగా 45 సంవత్సరాలు పూర్తి అయినందువల్ల వేడుకలు జరుపు తున్నట్లు నిర్వాహకులు తెలిపారు.ఈ సందర్భంగా అద్దేపల్లి మాత ఇంగ్లీష్ మీడియం హై స్కూలు వారి సౌజన్యంతో పాత శాల విద్యార్థులతో రామ మందిరం దగ్గర కోలాటం భజననిర్వహించారు.ఈ కార్యక్ర మంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

## రంజాన్‌కు ముస్తాబైన ఈద్గాలు



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణంలో పవిత్ర రంజాన్ పండుగ సందర్భముగా పట్టణంలోని నంద్యాల రోడ్డు వద్ద గల ఈద్గా, కొంగలవీడు రోడ్డులోని ఈద్గాలను రంజాన్ పండుగ నమాజుకొరకు సర్వాంగా సుందరంగా ముస్తాబు చేశారన్నారు. ఈ కార్యక్రమంను గిద్దలూరు నగరపంచాయతీ కమీషనర్ వి.శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నగర పంచాయతీ శానిటరీ ఇన్స్పెక్టర్ టపావలి తన సిబ్బందితో ఈద్గాలలోని పిచ్చి మొక్కలను తొలగించి చదును చేయించి జమాయత్ సఫాల కొరకు వరుస క్రమంలో లైన్‌లను వేసి ఈద్గాల చుట్టూ ప్రక్కల సున్నం, బ్లీచింగ్‌తో శుభ్రం చేయించారు.

## నేచర్ సేవా ఫౌండేషన్ చందుకి సన్మానం



మార్టూరు, మేజర్‌న్యూస్: ఒంగోలు కేశవ స్వామి పేట ప్రసన్న చెన్నకేశవ స్వామి కాశీ విశ్వేశ్వర స్వామి దేవాలయ ప్రాంగణం బిఎంఆర్ కళ్యాణమండపం నందు నేచర్ సేవా ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో జరిగిన ఉగాది వేడుకలులో భాగంగా స్థానిక అమ్మ ఆశ్రమం 4 సంవత్సరాలుగా వృద్ధులకు అన్నదానం మహిళలకు ఉపాధి శిక్షణ పలు సేవలను గుర్తించి ఆశ్రమం అధ్యక్షులు గుంటుపల్లి చందును ఆహ్వానించి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఆలయ చైర్మన్ గురునాధరావు కార్యనిర్వాహణాధికారి రజిని కుమారి దేవాలయ కమిటీ నేచర్ సేవా ఫౌండేషన్ కమిటీ వారు పాల్గొని ఈ కార్యక్రమం ఎంతో ఘనంగా నిర్వహించారు. అమ్మ ఆశ్రమం సేవల ను గుర్తించి సత్కారాన్ని అందజేసిన సేవా ఫౌండేషన్, ఆలయ కమిటీ వారికి చందు ధన్యవాదాలు తెలియజేశా రు.

## కాంగ్రెస్ అభ్యర్థి భవానీ విస్తృత ప్రచారం



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ కాంగ్రెస్ అభ్యర్థి కె.భవానీ బుధవారం మండలంలో పర్యటించి కాంగ్రెస్ పార్టీకి హస్తం గుర్తుపై ఓటువేసి గెలిపించాలని పలువురిని కలిసి అభ్యర్థించారు. ఈ సందర్భంగా సి.ఎస్.పురం, కోవిలంపాడు గ్రామాల్లో పర్యటించి కాంగ్రెస్ ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి ప్రజాసంక్షేమం అని ఇందిరమ్మ రాజ్యం స్థాపనకు కాంగ్రెస్ అధిష్టానం ఆశీస్సులతో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించాలని పలువు రిని కలిసి ప్రచారం చేశారు.

## టీడీపీలోకి నాగరాజుపాలెం సర్పంచ్ మస్తాన్ బి కాశిం



కర్లపాలెం, మేజర్‌న్యూస్: కర్లపాలెం మండలం నాగరాజుపాలెం గ్రామ సర్పంచ్ మస్తాన్ బి కాశిం దంపతులు ఇటీవల టీడీపీ ,జనసేన ,బీజేపీ పార్టీల ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి వేగేశాన నరేంద్ర వర్మ సమక్షంలో టీడీపీలోకి చేరారు.పార్టీ కండువా కప్పి సాధరంగా ఆహ్వానించారు. ఈ సందర్భంగా కాశిం మాట్లాడుతూ ఎన్నికల్లో మరో సుమారు మరో 250 మంది పార్టీలో చేరనున్నారని, గ్రామంలో తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పిట్ల వేణుగోపాల్ రెడ్డి,టీడీపీ పార్టీ మండల అధ్యక్షులు వై భూపతిరావు ,నక్కల వెంకటస్వామి,జనసేన పార్టీ సమన్వయ కర్త నామన శిమన్నారాయన తదితరులు పాల్గొన్నారు.

## ముస్లింలకు రంజాన్ శుభాకాంక్షలు - దారపనేని



పామూరు, మేజర్‌న్యూస్: పవిత్ర రం జాన్ పండుగ పర్వదినం సంద ర్భంగా నియోజకవర్గంలోని ముస్లిం సోదరు లకు కనిగిరి మాజీ ఏఎంసీ చైర్మన్ దార పనేని చంద్రశేఖర్ రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలిపారు. కఠోర దీక్షతో 30 రోజులు ఉపవాసాలు ఉండి నమా జులు చేస్తూ ఆ మహమ్మద్ ప్రవక్త కృపకు పాత్రు లవుతారని, కుల మతాలకు అతీతంగా ఇఫ్తార్ విందులు ఏర్పాటు చేసుకుంటూ సర్వమత సౌభ్రాతత్వం తో ఉండే పం డుగ రంజాన్ అని దారపనేని పేర్కొన్నారు. రంజాన్ నమాజ్‌తో పుణ్యఫలాలకు మార్గం సుగమం అవుతుందని ముస్లిం సోదరులందరూ నమాజ్ చేయవలసిన ఆవశ్యకత ఎంతైనా ఉందని దారపనేని చంద్రశేఖర్ తెలిపారు.

# పేద ప్రజల కష్టాలను తీర్చుతున్న జగనన్నను ముఖ్యమంత్రి ని చేసుకుందాం





చెరుకుపల్లి, మేజర్‌న్యూస్: పేద ప్రజల కష్టాలను తీర్చేందుకు నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని రెండో పర్యాయం ముఖ్యమంత్రి చేసుకునేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు కోరారు. బుధవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా చెరుకుపల్లి మండలం నడింపల్లి గ్రామంలో రోడ్ షో నిర్వహించారు ప్రజలందరికీ అభివాదాలు చేస్తూ రోడ్డుషో సాగించారు. అనంతరం మోపిదేవి మాట్లాడుతూ పరిపాలనలో సంస్కరణలను తీసుకువచ్చి పేద ప్రజల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తూ వారి ఆర్థిక రాజకీయ అభివృద్ధికి నిరంతరం శ్రమిస్తున్న ముఖ్యమంత్రిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు కడుపు ఉబ్బరం తో బాధపడుతున్నాయని ఎద్దేవ చేశారు. బస్సు యాత్రకు ప్రజల నుండి వస్తున్న స్పందనను చూసి తట్టుకోలేక ఓటమిని అంగీకరించి ప్రతిపక్షాలు అధికార పక్షం పై బురదజల్లేందుకు విశ్వ ప్రయత్నాలు చేస్తుందని అందులో భాగంగానే వాలంటీర్లపై అసత్య ఆరోపణలు చేసి ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేపించిన ఘనత చంద్రబాబునాయుడుకే దక్కిందన్నారు. తద్వారా ప్రతినెల ఇంటి వద్దకు తీసుకువస్తున్న పెన్షన్ ను చంద్రబాబు పిర్యాదు వల్ల సచివాలయాల వద్ద రోజుల తరబడి పడి కాపులు కాయవలసిన పరిస్థితి నెలకొని ఉందని కొందరు వృద్ధులైతే ప్రాణాలను కూడా కోల్పోయారని ఇలాంటి ప్రజా వ్యతిరేక విధానాలకు పాల్పడుతున్న కూటమి అభ్యర్థులను చిత్తుచిత్తుగా ఓడించేందుకు ప్రతి ఒక్కరు సిద్ధంగా ఉండాలని కోరారు. కల్లబొల్లి మాటలతో మోసపు వాగ్దానాలతో చంద్రబాబు నాయుడు మిత్ర బృందం ప్రచారాలు చేస్తూ ప్రజలను మరోసారి మభ్య పెట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నారని ప్రజలు వారి నమ్మే పరిస్థితులు లేరని మోపిదేవి అన్నారు. రేపల్లె ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ ను బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి నందిగం సురేష్ ను ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని కోరారు.వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం పదితప్పిస్తున్న ముఖ్యమంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి దొరకడం మన అదృష్టం అని అలాంటి వ్యక్తిని మరోసారి ముఖ్యమంత్రి చేసుకోవడానికి మనం అందరం ఏకతాటి పైకి వచ్చి పేద ప్రజల ముఖ్యమంత్రిని గెలిపించుకుందామని డాక్టర్ కోరారు ప్రతి గ్రామంలో సంక్షేమ పథకాలు అందనివారు అంటూ ఎవరూ లేరని ఎదుటి వ్యక్తి మేలు చేస్తే అతనికి మేలు చేసే వరకు ఆంధ్రప్రదేశ్ ప్రజలు నిద్ర పోరని అలాంటి మేలు చేసిన జగన్మోహన్ రెడ్డిని గెలిపించుకునేందుకు రాష్ట్ర ప్రజలు తహతహ లాడుతున్నారని ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఎన్నికల పరిశీలకులు గాదె మధుసూదన్ రెడ్డి, అడపా శేషు, జిల్లా పరిషత్ సభ్యులు మర్రివాడ పా వని, మండల పరిషత్ అధ్యక్షులు మత్తి దివాకర రత్న ప్రసాద్, చెరుకుపల్లి మండల వైయస్సార్ పార్టీ కన్వీనర్ పైనం ఏడుకొండలు రెడ్డి, మాజీ ఎంపీపీ లు కోటే శ్వరరావు, పద్మావతి, సర్పంచులు ఎంపీటీసీలు వైయ స్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకు ఖాతాల లావాదేవీల పై నివేదికలు అందజేయాలి





బాపట్ల, మేజర్‌న్యూస్: బ్యాంకుల నుంచి అనుమానాస్పద నగదు లావాదేవీలపై బ్యాంకు అధికారులు ఎప్పటికప్పుడు నివేదికలు ఇవ్వాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. బ్యాంకు అధికారుల సమావేశం బుధవారం స్థానిక కలెక్టరేట్లో జరిగింది.నామినేషన్ వేసే అభ్యర్థులు కొత్తగా బ్యాంకు ఖాతా తెరవడానికి బ్యాంకు అధికారులు సహకరించాలని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. కొత్తగా తెరిచిన బ్యాంకు ఖాతాను వినియోగించాలనే నిబంధనలు పరిగణనలోకి తీసుకోవాలన్నారు. ముఖ్యంగా బ్యాంకు ఖాతాల నుంచి రోజుకు రూ.10 లక్షలు, అంతకంటే ఎక్కువ మొత్తంలో నగదు లావాదేవీలు జరిపిన వివరాలు ఎప్పటికప్పుడు అందజేయాలన్నారు. నెలవారీగా రూ.50 లక్షలు, అంతకంటే ఎక్కువ మొత్తంలో లావాదేవీలపై నివేదించాలన్నారు. అసాధారణమైన, అనుమానాస్పద నగదు ఉపసంహరణ లేదా బ్యాంకులో నగదు డిపాజిట్ చేసే ఖాతాలపై దృష్టి పెట్టాలన్నారు. డిపాజిట్ లేదా ఉపసంహరణకు సంబంధించిన ఎలాంటి సందర్భాలు లేకుండా రూ.ఒక లక్ష కంటే ఎక్కువ నగదు లావాదేవీలు జరిపిన వాటిని పరిశీలించాలన్నారు. ఒకరి నుండి ఆర్ టి జి ఎస్ లేదా రెమిటెన్స్‌ల విధానంతో అనేక మంది వ్యక్తుల ఖాతాలకు అసాధారణమైన బదిలీపై నిఘా ఉంచాలన్నారు. జిల్లాలోని 256 బ్యాంకు బ్రాంచ్ ల లావాదేవీలపై నిఘా ఉందన్నారు. మైక్రో అబ్జర్వర్లకు త్వరలోనే ప్రత్యేక శిక్షణలు ఇస్తామన్నారు. జిల్లా రెవిన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎల్.డి.ఎం. శివకృష్ణ, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, జిల్లాలోని ఆయాబ్యాంకుల మేనేజర్లు, తదితరులు పాల్గొన్నారు.

## 100 ముస్లిం కుటుంబాలకు తోఫా పంపిణీ



కర్లపాలెం,మేజర్‌న్యూస్: గన్నవరం ఎయిర్ పోర్ట్ మాజీ మేంబర్ మోహిద్దీన్ బేగ్ కుమారులు డాక్టర్ దావుద్దీన్ బేగ్ ,డాక్టర్ ముజిరుద్దీన్ బేగ్ తాత గారైన స్వాతంత్ర్య సమరయోధులు అటావుల్లా బేగ్ ,నుర్జాహన్ బేగం ల జ్ఞాపకార్థం జకాత్ లక్ష రూపాయల విలువైన రంజాన్ తోపాను 100 మంది మసీదు ఇమామ్ ,మోజాలు, పేద ముస్లింలకు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా దావుద్దీన్ బేగ్ ముస్లింలు రంజాన్ ను పవిత్రమైన నెలగా భావిస్తారని క్రమశిక్షణ, దాతృత్వం ,మానవత్వం, ధార్మిక చింతన కలయికే రంజాన్ పండుగ విశిష్టత అని తెలిపారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా రంజాన్ తోపా అందిస్తున్నామని మోహిద్దీన్ బేగ్ తెలిపారు.

## తెలుగుదేశం ఎన్నికల టీం ప్రత్యేక దృష్టి పెట్టాలి: ముత్తిరెడ్డి



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజక వర్గ మాజీ శ్యాసన సభ్యులు, టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి ఆదేశాల మేరకు వెలిగండ్ల మండలం లో ఎన్నికల ప్రచారానికి మూడు టీంలుగా విభజించి ఎన్నికల ప్రచారంపై సమీక్షిస్తున్న మండల పార్టీ అధ్యక్షుడు ముత్తిరెడ్డి వెంకటరెడ్డి నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో ఈ టీం వారు సైనికులుగా ప్రతిక్షణం పార్టీ కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఎన్నికల దగ్గర పడే ఆసన్నమైనందున ప్రతి ఒక్కరు గట్టిగా కృషి చేసి ఉగ్రహాన్ని గెలుపుకు పోరాడాలని భారీ మెజార్టీ సాధించుట దిశలో ప్రతి ఒక్కరూ కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల టిడిపి నాయకులు, కార్యకర్తలు, గ్రామ పార్టీ అధ్యక్షులు బూత్ ఏజెంట్లు అందరూ పాల్గొన్నారు.

# 12 రకాల గుర్తింపు కార్డులతో ఓటు వేయొచ్చు: జిల్లా ఎన్నికల అధికారి



బాపట్ల, మేజర్‌న్యూస్: ఈవీఎం, వివిపాడ్స్ ర్యాండమైజేషన్ ప్రక్రియ రాజకీయ పార్టీల సమక్షంలో ఈనెల 12వ తేదీన నిర్వహిస్తామని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా తెలిపారు. గుర్తింపు పొందిన రాజకీయ పార్టీల నాయకులతో బుధవారం స్థానిక కలెక్టరేట్ లో ఆయన సమావేశం నిర్వహించారు. సెగ్మెంట్ కింద అన్ని అసెంబ్లీ నియోజక వర్గాలకు ఈవీఎం, వివిపాడ్స్ యంత్రాల కేటాయింపులు ఉంటాయని జిల్లా ఎన్నికల అధికారి చెప్పారు. ఆన్ లైన్ ద్వారా అత్యంత పారదర్శకతతో ఈ ప్రక్రియ నిర్వహిస్తామన్నారు. ప్రతి నియోజకవర్గానికి 120 శాతంగా యంత్రాలు కేటాయింపు చేయాలని ఎన్నికల కమిషన్ నిబంధనలు ఉన్నాయని స్పష్టం చేశారు. ఆ మేరకు అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈవీఎం, వివిపాడ్స్ యంత్రాలు తరలించే వాహనాలకు జిపిఎస్ ట్రాకింగ్ ఉంటుందన్నారు. పోలీస్ బందోబస్తు మధ్య వాటిని ఆయా అసెంబ్లీ నియోజకవర్గాలకు తరలిస్తామన్నారు. ఎన్నికల రోజున ఓటు వేయడానికి వచ్చే పౌరులు ఓటరు గుర్తింపు కార్డు తమ వెంట తెచ్చుకోవాలని జిల్లా ఎన్నికల అధికారి రంజిత్ బాషా చెప్పారు. ఓటర్ కార్డు లేకపోయినప్పటికీ ఓటు వేసే వెసులుబాటు ఎన్నికల కమిషన్ కల్పించిందన్నారు. ఈసీఐ ధ్రువీకరించిన 12 రకాల గుర్తింపు కార్డులను అనుమతిస్తున్నట్లు వివరించారు. ఆధార్ కార్డు, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డ్, బ్యాంకు లేదా తపాలా శాఖ పాస్ పుస్తకం, కార్మిక శాఖ జారీ చేసిన ఆరోగ్య బీమా స్మార్ట్ కార్డ్, డ్రైవింగ్ లైసెన్స్, పాన్ కార్డ్, ఆర్ జి ఐ ఎన్ పి ఆర్ స్మార్ట్ కార్డ్, భారతీయ పాస్ పోర్ట్, పింఛన్ ధ్రువీకరణ పత్రం, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు జారీచేసిన గుర్తింపు కార్డు, ఎంపీ, ఎమ్మెల్యే, ఎమ్మెల్సీలకు అధికారికంగా జారీచేసిన గుర్తింపు కార్డులు, సామాజిక న్యాయ సాధికారతశాఖ భారత ప్రభుత్వం జారీ చేసిన దివ్యాంగుల ధృవీకరణ పత్రా లకు అనుమతి ఉంటుందన్నారు. ఈనెల 18 నుంచి 25వ తేదీ వరకు ఎన్నికల నామినేషన్ ప్రక్రియ జరుగు తుందన్నారు. ఎన్నికలలో పోటీ చేసే అభ్యర్థులు తప్పనిసరిగా కొత్త బ్యాంకు ఖాతా తెరిచి ఉంచాల న్నారు.ఈ సమావేశం లో జిల్లా రెవెన్యూ అధికారి సిహెచ్ సత్తిబాబు, ఎన్నికల విభాగం పర్యవేక్షకులు సీతారామయ్య, బిజెపి నాయకులు కె.వి.రామకృష్ణ, కాంగ్రెస్ పార్టీ నాయకులు డి.రవి, బి.ఎస్.పి నాయకులు కె.కోటేశ్వరరావు, టిడిపి నాయకులు షేక్.మహమ్మద్ గౌస్, వైసిపి నాయకులు ఐ.మాల్యాద్రి, సిపిఎం నాయకులు శరత్ పాల్గొన్నారు.

## కక్ష సాధింపులు, దోపిడీలకు పాల్పడటం జగన్ రెడ్డి నైజం

### - ఎమ్మెల్యే గొట్టిపాటి

అద్దంకి, మేజర్ న్యూస్: అధికారం కోసం అబద్ధాలు చెప్పడం ముఖ్యమంత్రి అయ్యాక కక్ష సాధింపులు దోపిడీలకు పాల్పడటం జగన్ రెడ్డి నైజం అని ఉమ్మడి కూటమి అభ్యర్థి ఎమ్మెల్యే గొట్టిపాటి రవికుమార్ అన్నారు. మండలంలోని గోవాడ పంచాయతీ పరిధిలో గల సాధు నగర్, గోవాడ



గ్రామాలలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామానికి వచ్చిన ఎమ్మెల్యేను స్థానికులు ఘన స్వాగతం పలికారు. అనంతరం ఇంటింటికి పర్యటిస్తూ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేసే సంక్షేమ పథకాలను వివరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ భూ సర్వే పేరిట రైతుల భూములను అస్తవ్యస్తం చేశారని, జగన్ ప్రభుత్వం సమగ్ర భూ సర్వే పేరుతో చేసిన సర్వేలో రైతుల భూముల ఆన్లైన్లో వివరాలు తప్పులు తడకగా మారాయి అన్నారు. దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. కోట్లాది రూపాయల ప్రజల డబ్బు ఖర్చు చేసి పంపిణీ చేసిన పాస్ పుస్తకాలు ఎందుకు పనికి రాకుండా నిరుపయోగం అయ్యాయన్నారు. ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశారని అన్నారు. భూ సమగ్ర సర్వేలో పంట పొలాల్లో ఏర్పాటు చేయాల్సిన సరిహద్దు



రాళ్లపై ముఖ్యమంత్రి తన ముఖచిత్రం వేసుకొని ఆనందం పొందుతున్నాడని దుయ్యబట్టారు. అధికారం కోసం జగన్ రెడ్డి ప్రజలకు చెప్పిన అవాస్తవాలకు ప్రతిరూపమే ఐదు సంవత్సరాల పాలన అని మరో 34 రోజుల్లో జగన్ రెడ్డి ఇంటికి వెళ్ళటం ఆయమని అన్నారు. ఈ నేపథ్యంలో మోసకారి జగన్ రెడ్డి మాటలు హామీలను ప్రజలు మళ్ళీ నమ్మి మోసపోయేందుకు సిద్ధంగా లేరని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక నేతలతో పాటు తెదేపా భాజపా జనసేన పార్టీల నేతలు కార్యకర్తలు గొట్టిపాటి అభిమానులు పాల్గొన్నారు.

## దుర్మార్గపు ప్రభుత్వాన్ని గద్దెదించాలి

### - టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి

కనిగిరి, మేజర్‌న్యూస్: దుర్మార్గపు వైసీపి ప్రభుత్వాన్ని సార్వత్రిక ఎన్నికల్లో గద్దె దించాలని టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి పిలుపునిచ్చారు. స్థానిక అమరావతి గ్రౌండులో బుధవారం ఎన్డీఏ కూటమితో సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ ఎన్డీఏ కూటమిపై ఫేక్ ప్రచారాలతో గెలవాలని వైసీపి కుటిల ప్రయత్నాలు చేస్తున్నదని విమర్శించారు .లేనివి ఉన్నట్లు చూపడంలో వైసీపి ఆరితేరిందన్నారు. పెన్షన్ దారుల పట్ల వైసీపి ప్రభుత్వం దుర్మార్గంగా



వ్యవహరిస్తున్నదని పేర్కొన్నారు. పెన్షన్ కోసం చనిపోవాల్సిన అవసరం వృద్దులకు లేదని మాట్లాడితే దానిని వైసీపి పేటీఎం బ్యాచ్ ఫేక్ వీడియో తయారు చేసి దుష్ప్రచారం చేయడం చూస్తుంటే ఎంత దుర్మార్గంగా వ్యవహరిస్తుందో అర్థం చేసుకోవాలన్నారు. బిజేపి అధ్యక్షురాలు పురందేశ్వరి పై కూడా వైసీపి ఫేక్ ప్రచారం చేసారని తెలిపారు. లేనిది ఉన్నట్లుగా చూపి కేవలం ఫేక్ ప్రచారంతో గెలవాలనుకోవడం అపోహ అన్నారు. రాష్ట్ర భవిష్యత్ దృష్ట్యా బిజేపితో తెదేపా పొత్తు పెట్టుకోవడం జరిగిందన్నారు. ఈ పొత్తును జీర్ణించుకోలేని వైసీపి ఫేక్ ప్రచారాలు చేస్తుందన్నారు. కనిగిరిలో ఎన్డీఏ కూటమి విజయం సాధించడం ఖాయమన్నారు. ఈ సమావేశంలో జనసేన నాయకులు వరికూటి నాగరాజు, బిజేపి నాయకులు కొండిశెట్టి రమణయ్య, ఇండ్ల సత్యం, టీడీపి మండల పార్టీ అధ్యక్షులు పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, నంబుల వెంకటేశ్వర్లు, తమ్మనేని శ్రీనివాసులురెడ్డి, రాచమళ్ళ శ్రీనివాసులు రెడ్డి, షేక్ ఫిరోజ్, తమ్మనేని వెంకటరెడ్డి, బేరి పుల్లారెడ్డి, వివిఆర్ మనోహరరావు, తదితరులు పాల్గొన్నారు.





# జగన్‌ను త్వరలో ఇంటికి పంపిస్తాం

- వైసీపీకి భారీ షాక్
- దర్శి వైసీపీ ఎమ్మెల్యే సోదరుడు టిడిపిలోకి
- లక్ష్మీ నరసాపురంలో వైసీపీ వీడి టిడిపిలోకి 63 కుటుంబాలు
- రేగిచెట్లపల్లిలో టిడిపిలోకి 10 కుటుంబాలు
- కండువా వేసి ఆహ్వానించిన ఉగ్ర నరసింహా రెడ్డి

పామూరు, మేజర్‌న్యూస్: ఆంధ్ర రాష్ట్రానికి రాజధాని కూడా లేకుండా చేసిన సీఎం జగన్మోమోహన్ రెడ్డిని త్వరలో ఇంటికి పంపించడం జరుగుతుందని టిడిపి కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి అన్నారు. టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో బుధవారం మండలంలోని లక్ష్మీ నరసాపురం, రేగిచెట్లపల్లి గ్రామాలలో 73 కుటుంబాలు వైసీపీ వీడి టిడిపిలో చేరారు. వారికి టిడిపి కండువా వేసి పార్టీలోకి ఆహ్వానించారు. దర్శి వైసీపీ ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్ సోదరుడు మద్దిశెట్టి రవి, ఆయన అనుచరులు లక్ష్మీ నరసాపురంలో వైసీపీ వీడి టిడిపిలోకి 63 కుటుంబాలు, రేగిచెట్లపల్లిలో 10 కుటుంబాలు టిడిపిలో చేరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ లో రాక్షస పాలన జరుగుతుందని ప్రజల మధ్య కుల మత విభేదాలు సృష్టించి పరిపాలన చేస్తున్నారన్నారు. దుష్ట పాలన అంతమయ్యే రోజు దగ్గరలో ఉందన్నారు. ప్రతి కార్యకర్తకు తాను ఎల్లవేళలా అండగా ఉంటానన్నారు. కనిగిరి కొండ పైన తెలుగుదేశం పార్టీ జెండా రెపరెపలా డించేందుకు ప్రతి కార్యకర్త సైనికుల్లాగా పనిచేసి సైకిల్ గుర్తుపై ఓటు వేసి అఖండ మెజారిటీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, గుంటుపల్లి శ్రీనివాసులు, పువ్వాడి వెంకటేశ్వర్లు (బెంగళూరు), ఆకుపాటి వెంకటేష్, షేక్. గౌస్ బాషా, మన్నం రమణయ్య, యారవ ప్రసాద్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధి చంద్రబాబుతోనే సాధ్యం

### ఎమ్మెల్యే గొట్టిపాటి తనయుడు హర్షవర్ధన్

సంతమాగులూరు, మేజర్ న్యూస్ :రాష్ట్రంలోని అన్ని వర్గాల అభివృద్ధి టిడిపి జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు తోనే సాధ్యమని రానున్న సార్వత్రిక ఎన్నికలలో తెలుగుదేశం పార్టీకి పట్టం కట్టాలని స్థానిక శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు హర్షవర్ధన్ పిలుపునిచ్చారు ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని కుందుర్రు గ్రామంలో ఆయన పర్యటించారు రానున్న కాలంలో



తెలుగుదేశం పార్టీని ఎమ్మెల్యేగా గొట్టిపాటి రవికుమార్ ను అఖండ మెజారిటీతో గెలిపించాలని ఆయన కోరారు ఈ సందర్భంగా టిడిపి ప్రకటించిన మేనిఫెస్టోలోని సూపర్ సిక్స్ పథకాల గురించి ఇంటింటికి వెళ్లి ప్రజలకు వివరించారు ఈ కార్యక్రమంలో ఆయన వెంట బాపట్ల పార్లమెంటు టిడిపి అధికార ప్రతినిధి తేలప్రోలు రమేష్ బాబు బాపట్ల పార్లమెంట్ మహిళ కార్యనిర్వాహక కార్యదర్శి నాగు బోతు సుజాత మండల టిడిపి అధ్యక్షులు గాడి పత్రి వెంకటరావు టిడిపి మహిళా అధ్యక్షురాలు కొనికి గోవిందమ్మ ధూపాటి ఏసోబు చేవూరి వాసిరెడ్డి కంచేటి మురళి తదితరులు పాల్గొన్నారు.

## వైయస్ షర్మిలను కలిసిన ఆమంచి

వేటపాలెం, మేజర్‌న్యూస్: బెంగళూరులో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిలని వారి నివాసంలో చీరాల మాజీ శాసన సభ్యులు ఆమంచి కృష్ణమోహన్ మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలోకి తనని ఆహ్వానించినందుకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలుపుతూ చీరాలలో జరగ బోయే బహిరంగ సభకు ఆహ్వానించారు. ఆమంచి కృష్ణమోహన్‌తో పాటు మాజీ ఏఎంసి చైర్మన్ మార్పు గ్రెగొరీ, చీరాల రూరల్ సీనియర్ నాయకులు మేడిబోయిన బలరామి రెడ్డి,



వేటపాలెం మండల సీనియర్ నాయకులు బండ్ల బాబు, చీరాల సీనియర్ నాయకులు కోటి దాసు, మాజీ కౌన్సిలర్ శీలం శ్యామ్, మాజీ ఏఎంసి డైరెక్టర్ బుజ్జి బాబు, షేక్ రెహ్మాన్, ఎండ్రపాటి సునీల్ తదితరులు వైయస్ షర్మిలని మర్యాద పూర్వకంగా కలిసి ధన్యవాదాలు తెలిపారు.

## ప్రజా సేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చా

### - గొట్టిపాటి లక్ష్మి

దొనకొండ, మేజర్‌న్యూస్: ప్రజాసేవ చేయడానికి రాజకీయాల్లోకి వచ్చానని మీ ఇంటి ఆడపడుచుగా ఆదరించి ఆశీర్వదించాలని దర్శి నియోజకవర్గ టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి కోరారు. స్థానిక నాలుగు రోడ్ల కోడలిలోని విజయ ఆంజనేయ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేసి నూతన పార్టీ కార్యాలయాన్ని ప్రారంభించారు. అనంతరం మండలంలోని చందవరం గ్రామపంచాయతీ పరిధిలో బుధవారం సాయంత్రం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమెకి గ్రామస్తులు అడుగడుగునా బ్రహ్మరథం పడుతూ మంగళ హారతులతో ఘన



స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఐదేళ్ల వైసిపి పాలనలో ప్రజలు అన్ని విధాలుగా నష్టపోయారని భవిష్యత్తు బాగు కోసం చంద్రబాబు ముఖ్యమంత్రి అవ్వాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత యువత భవిష్యత్తు అంధకారమైందన్నారు. ఆర్టీసీ నుంచి కరెంటు చార్జీల వరకు ఇష్టారాజ్యంగా ధరలు పెంచి ప్రజల నెత్తిన ఆర్థిక భారం మోపారన్నారు. దుర్మార్గపు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మాటలకు మోసపోవద్దన్నారు. రాష్ట్ర భవిష్యత్తు కోసమే టిడిపి జనసేన బిజెపి కూటమిగా ఏర్పడ్డాయని జగన్‌ను శాశ్వతంగా ఇంటికి పంపడానికి టిడిపి జనసేన బిజెపి చేసే పోరాటంలో ప్రజలు అండగా నిలవాలని కోరారు దర్శి నియోజకవర్గ టిడిపి, జనసేన, బిజెపి ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఆదరించి ఆశీర్వదించండి దర్శి నియోజకవర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానన్నారు. దర్శి నియోజకవర్గ ఉమ్మడి అభ్యర్థిగా పోటీ చేస్తున్న తనను ఒంగోలు ఎంపీగా పోటీ చేస్తున్న మాగుంట శ్రీనివాస్ రెడ్డిని గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు నాగులపాటి శివ కోటేశ్వరరావు, యగ్గొని యల్లారెడ్డి, వల్లపునేని వెంకటస్వామి, దర్శి నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మోడీ వెంకటేశ్వర్లు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు పోతిపోగు చెన్నయ్య, మన్నెం గాలయ్య, విప్పర్ల లక్ష్మీ రావు, దుగ్గెంపూడి చెంచయ్య, దొనకొండ మండల నాయకులు వీరప్పనేని వెంకన్న చౌదరి, తోట కోటేశ్వరరావు, దుగ్గెంపూడి కోటేశ్వరరావు, కొమ్ముతొట్టి సుబ్బయ్య, దర్శి నియోజకవర్గ తెలుగు యువత కార్యదర్శి కుందుర్తి లక్ష్మణ్, వల్లపునేని కేశవ కమ్మ వెంకటనారాయణ, శృంగారపు నాగ సుబ్బారెడ్డి, నిమ్మకాయల సుబ్బారెడ్డి, షేక్ సుభాని, కొత్త రఘునాథ్ రెడ్డి, తోహిద్, కందుల నారపురెడ్డి ,తదితర నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయకత్వంపై నమ్మకంతో చేరికలు



**ఉగ్ర సమక్షంలో టిడిపిలో చేరిన కంభంపాడు మాజీ సర్పంచ్, 39 కుటుంబాలు**

సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: రాష్ట్రంలో టీడీపీ అధినేత చంద్రబాబు నాయుడు నాయకత్వంలో టిడిపి జనసేన బిజెపి ఉమ్మడి ప్రభుత్వం ఏర్పాటు ఖాయమని చంద్రబాబుపై నమ్మకంతో ప్రజలు టిడిపిలో చేరుతున్నారని కనిగిరి మాజీ ఎమ్మెల్యే, టీడీపీ అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి అన్నారు. బుధవారం మండలంలోని కంభంపాడు గ్రామసర్పంచ్ మేకల అంజయ్య సహా 39కుటుంబాలు వైసిపి నుండి టీడీపీలో చేరారు. బుధవారం కనిగిరి అమరావతి గ్రౌండ్స్ నందు మండల టీడీపీ అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో ఉగ్ర పార్టీలో చేరినవారికి కండువాలువేసి ఆహ్వానించి అభినందించారు. ఈ సందర్భంగా ఉగ్ర మాట్లాడుతూ రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం చేపడుతున్న ప్రజావ్యతిరేక విధానాలు నియంతపాలన సాగిస్తూ అవినీతి అక్రమాలు దోపిడీ మాఫియా లక్ష్యంగా పనిచేసున్న వైసీపీ ప్రభుత్వ విధానాలను ప్రజలు వ్యతిరేకిస్తూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ,టీడీపీ అధినేత చంద్రబాబునాయుడు, జనసేనాని పవన్ కళ్యాణ్ నాయకత్వంలో టీడీపీ ఉమ్మడి ప్రభుత్వం గురించి ప్రజలు ఎదురుచూస్తున్నారని అందులో భాగంగా టీడీపీలో చేరుతున్నారని కష్టపడి పనిచేసి టిడిపి గెలుపు లక్ష్యంగా సమన్వయంగా కలసి పనిచేసి మెజారిటీ సాధించాలని అన్నారు. టీడీపీలో చేరినవారిలో మాజీసర్పంచ్ మేకల అంజయ్య, దాసరిమాధవ సహా 39కుటుంబాలు ఉన్నారు. ఈకార్యక్రమంలో ఉగ్ర, బి.వెంగయ్య, మన్నేపల్లి శ్రీనివాసులు, పాలకొల్లు వెంకటేశ్వరరెడ్డి, యన్.సి.మాలకొండయ్య, టి.పి. అల్లూరయ్య, జి.వెంకటరామరాజు, దాసరి మల్లికార్జున, యం.నరసింహ రాజు, డి.ఆదినారాయణ, బత్తుల వెంకటాద్రి, సుబ్బయ్య, రామకృష్ణంరాజు, శ్రీను, మాలకొండయ్య పలువురు పాల్గొన్నారు.

## తండ్రి గెలుపు కోసం తనయ ఎన్నికల ప్రచారం

**ప్రచారంలో హోరెత్తిస్తున్న ఎరిక్షన్‌బాబు కొడుకు, కూతురు**



యర్రగొండపాలెం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గ ఎన్నికల ప్రచారం జోరుగా సాగుతోంది. ప్రధాన పార్టీల అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలతోపాటు కుటుంబీకులు సైతం విస్తృతంగా ప్రచారంలో పాల్గొంటున్నారు. టీడీపీ, జనసేన బీజేపీ కూటమి అభ్యర్థి గూడూరి ఎరిక్షన్ బాబు తరపున ఆయన తనయుడు అజిత్ కుమార్తె చెల్సియా ప్రచారంలో పాల్గొంటున్నారు. ఒక్కసారి గెలిపించాలని ఇంటింటికీ వెళ్లి కోరుతున్నారు.నియజకవర్గంలో విస్తృతంగా పర్యటిస్తూ ప్రచారం చేస్తున్నారు. యువతను ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నారు. పొద్దున లేచిన దగ్గరి నుంచి రాత్రి వరకు ఊళ్లను చుట్టేస్తున్నారు. ముఖ్యంగా యువత ఓట్లను ఆకర్షించడమే లక్ష్యంగా దూసుకెళ్తున్నారు. వృద్ధులు, మహిళలను ఆత్మీయంగా పలుకరిస్తూ ముందుకు సాగుతున్నారు. సమస్యలు పరిష్కరిస్తామని అభ్యర్థి తరపున హామీలిస్తూ ఓటర్లను ఆకట్టుకుంటున్నారు. సైకిల్ గుర్తుకు ఓటేసి, తమ తండ్రిని దీవించాలని విజ్ఞప్తి చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వస్తేనే పేదల సంక్షేమం పల్లెలు అభివృద్ధి అది ఒక్క చంద్రబాబుతోనే సాధ్యమని ఓటర్లకు తెలియజేస్తున్నారు. తెలుగుదేశంపార్టీ అధికారంలోకి వచ్చాక అవ్వతాతలకు నాలుగు వేల రూపాయలు ఫెన్షన్ చంద్రబాబునాయుడు ఇస్తారని వారు ప్రచారంలో అవ్వతాతలకు తెలియజేశారు. ప్రతి ఒక్కరూ ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసరెడ్డి ఎమ్మెల్యే అభ్యర్థి గూడూరి ఎరిక్షన్‌బాబుకి సైకిల్ గుర్తుపై ఓటు వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని వారు కోరుతున్నారు.

# మద్దిశెట్టి సోదరులను కలసిన డాక్టర్ లక్ష్మి

**అయోమాయంలో బూచేపల్లి వర్గీయులు**

**దర్శిలో అనూహ్య పరిణామాలు**

**ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను కలసిన టిడిపి కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి**



దర్శి, మేజర్‌న్యూస్: దర్శి నియోజకవర్గంలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి. దర్శి టిడిపి అభ్యర్థిగా డాక్టర్ గొట్టిపాటి లక్ష్మిని ఆ పార్టీ అధిష్టానం ప్రకటించింది. అప్పటి నుంచి టిడిపి క్యాడర్‌లో రోజురోజుకు ఉత్సాహం మరింతగా పెరుగుతుంది. దీనికి తోడు అధికార వైకాపా నుంచి టిడిపి లోకి భారీగా చేరికలు కొనసాగుతున్నాయి. దీనితో టిడిపి క్యాడర్ రెట్టింపు ఉత్సాహంతో పని చేస్తున్నారు. గొట్టిపాటి లక్ష్మి ఈ నెల 4న భారీ ర్యాలీతో దర్శికి వచ్చారు. అప్పటి నుండి టిడిపి లో చేరికలు కొనసాగుతూనే ఉన్నాయి. దర్శి వైకాపా అభ్యర్థి బూచేపల్లి శివ ప్రసాద్ రెడ్డి సమీప బంధువు టిడిపిలో చేరేందుకు సిద్ధం అయ్యారు. దొనకొండ వైకాపా మండల కన్వీనర్ ఇప్పటికే ఒంగోలు పార్లమెంట్ టిడిపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో టిడిపిలో చేరారు. గ్రామ స్థాయి నాయకులు ఇప్పటికే టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. మద్దిశెట్టి వర్గీయులు భారీగా టిడిపి లో చేరేందుకు సిద్ధం అయినట్లు సమాచారం. దర్శి తెలుగుదేశం పార్టీలో అనూహ్య పరిణామాలు చోటు చేసుకుంటున్నాయి లక్ష్మికి మద్దతుగా అనేక వర్గాలు రోజురోజుకు మద్దతు తెలుపుతున్నాయి. వైసిపి ప్రస్తుత ఎమ్మెల్యే మద్దిశెట్టి వేణుగోపాల్‌ను బుధవారం మన టిడిపి అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి కలిసి చర్చలు జరపడం ఒక సంచలనంగా చెప్పవచ్చు. మద్దిశెట్టి నివాసానికి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి ఆమె భర్త డాక్టర్ లలిత్ సాగర్, మాజీ శాసనసభ్యులు నారపుశెట్టి పాపారావు, మున్సిపల్ చైర్మన్ పిచ్చయ్యలతో కలిసి మద్దిశెట్టి వేణుగోపాల్‌తో సుదీర్ఘంగా చర్చలు జరిపారు. తనకు సీట్ ఇవ్వకుండా బూసిరెడ్డి శివప్రసాదరెడ్డికి సీట్ ఇవ్వడంపై తొలి నుండి వ్యతిరేకిస్తున్న మద్దిశెట్టి ఇప్పుడు తెలుగుదేశానికి మద్దతు ఇచ్చేందుకు సుముఖత వ్యక్తం చేసిన నేపథ్యంలో నేడు గొట్టిపాటి లక్ష్మి నాయకులతో కలిసి ఆయన నివాసానికి వెళ్లి మద్దతును కోరారు. దానిపై మద్దిశెట్టి వేణుగోపాల్ సానుకూలంగా స్పందించినట్లు చెబుతున్నారు. త్వరలో తన అనుచరులు అభిమానులతో మాట్లాడి తెలుగుదేశం పార్టీకి మద్దతు ఇస్తానని హామీ ఇచ్చినట్లు కూడా పార్టీ వర్గాలు తెలిపాయి. ఏది ఏమైనా ఈ పరిణామం దర్శి నియోజకవర్గంలో చర్చనీయాంశంగా మారింది.

## ముస్లీం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు

**- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి**



ఒంగోలు, మేజర్‌న్యూస్: రంజాన్ పండుగను ముస్లీం సమాజం ఆనందంగా జరుపుకోవాలని ప్రకాశం జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఈదా సుధాకర్‌రెడ్డి ఆకాంక్షించారు. జిల్లాలోని ముస్లింలు ముఖ్యంగా పేదలకు దానాలు, ఉపవాస దీక్షలు, నమాజులతో రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని ఈదా సుధాకరెడ్డి ఆకాంక్షించారు.

## ఓటింగ్ పరికరాల కేటాయింపుకు సదుపాయాలను ఏర్పాటు చేసుకోవాలి

**ఈవిఎంల కేంద్రాన్ని పరిశీలించిన కలెక్టర్ దినేష్ కుమార్**



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: ఎలక్ట్రానిక్ ఓటింగ్ పరికరాల డిస్ట్రిబ్యూషన్ కోసం అవసరమైన అన్ని సదుపాయాలను ప్రణాళికాబద్ధంగా ఏర్పరచుకోవాలని కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ చెప్పారు. బుధవారం ఆయన సంతనూతలపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి, జాయింట్ కలెక్టర్ అయిన ఆర్. గోపాలకృష్ణతో కలిసి సంతనూతలపాడులోని ఎస్.ఎస్.ఎన్ కాలేజీలో ఏర్పాటు చేసిన ఈ.వీ.ఎం.ల డిస్ట్రిబ్యూషన్ కేంద్రాన్ని పరిశీలించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాల కమిషనింగ్, డిస్ట్రిబ్యూషన్ కోసం చేస్తున్న ఏర్పాట్ల గురించి రిటర్నింగ్ అధికారిని అడిగి తెలుసుకున్నారు. కాలేజీ ప్రాంగణంలో బస్సుల పార్కింగ్, ఈవీఎంలతో సిబ్బంది బయలుదేరుతున్న తీరును సమగ్రంగా పర్యవేక్షించాలని సూచించారు. సిబ్బందికి అవసరమైన భోజనం, ఇతర సదుపాయాల పైనా ఆయన ఆరా తీశారు.

# తెదేపాతోనే పేదల జీవితాల్లో మార్పు సాధ్యం

**వైసిపి వికృత పాలనతో జనజీవనం అస్తవ్యస్తం - పథకాలను రద్దు చేసిన ఘనత వైసిపిదే**

**- తెదేపా బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, ఎమ్మెల్యే ఏలూరి**





మార్టూరు, మేజర్‌న్యూస్: పేదలపై సీఎం జగన్ కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతూ అనేక సంక్షేమ, అభివృద్ధి పథకాలను రద్దు చేశారని, జగన్ వికృత క్రీడకు అనేకమంది పేదలు బలయ్యారని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం మార్టూరు మండలం రాజుపాలెం, పర్చూరు మండలం పోతుకట్ల గ్రామాల నుంచి పలువురు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో తెలుగుదేశం పార్టీలో చేరారు. వారికి ఎమ్మెల్యే ఏలూరి తెలుగుదేశం పార్టీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల జీవితాల్లో మార్పు తెలుగు దేశంతోనే సాధ్యమన్నారు. ప్రజా సంక్షేమం అభివృద్ధే తెలుగుదేశం పార్టీ లక్షమ న్నారు. పేదలను ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదిగేందుకు తెలుగుదేశం పార్టీ విశేష కృషి చేస్తుందన్నారు.

బిజెపి జనసేన తెలుగుదేశం అభ్యర్థులను అఖండ మెజారిటీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కలిసి వచ్చే వ్యక్తులతో పార్టీలతో ముందుకు సాగుదామని మన లక్ష్యం అరాచక వైసిపిని ఇంటికి పంపడమే అన్నారు.

**రాజుపాలెం నుంచి...**

రాజుపాలెం చెందిన పలువురు తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సమక్షంలో పార్టీలో చేరారు. వారిలో చల్లమచర్ల యోహాను, ఎటగిరి ప్రసాద్, ఎటగిరి సముద్రాలు, పాట్లూరి సుధాకర్, మిలిక కార్తీక్, పూనూరి రాజు, కరావతి నారాయణ, ఎటగిరి వెంకటేష్, పూనూరి సీతమ్మ, పాట్లూరి అరుణ, చల్లమచర్ల ఆషా, పూనూరి రాధా, పాట్లూరి మలీశ్వరి, మిలిక రజిని, పూనూరి అంజమ్మ లు చేరారు. అలాగే రాజుపాలెం), ఐమాల కిషోర్, జంద్రాజూపల్లి కిషోర్, జంద్రాజూపల్లి వీరయ్య, జంద్రాజూపల్లి నాగేశ్వరావు, ఉయ్యాల అంకమ్మ, ఉయ్యాల నాగరాజు, కుంభ వెంకటేశ్వర్లు, పల్లెపోగు పేరయ్య, ఉయ్యాల హుస్సేన్, గుంజి పెద్ద వీరయ్య, పల్లెపోగు కోటి, పాలపర్తి ఏసుబాబు, ఉయ్యాల నాగ ఆంజనేయులు, పాలపర్తి గోపి, పాలపర్తి కుపయ్య లు పార్టీలో చేరారు.

**పోతుకట్ల నుంచి..**

పోతుకట్ల గ్రామం నుంచి పలువురు తెలుగుదేశం పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. వారిలో తెలగతోటి మహేష్, మద్దు ఏలియ్య, దాసి అన్వేష్, దాసి శేషుబాబు, నక్క సందీప్, రావూరి సతీష్, మద్దు వంశీ, రావూరి లోకేష్, మిండాల నాగరాజు, గండికోట నాగేశ్వరావులు వున్నారు.

## ఎన్డీయే కూటమి అభ్యర్థులను గెలిపించాలి



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: బుధవారం మండల కేంద్రమైన సి.ఎస్.పురం పట్టణంలో మండల టిడిపి బిసి సెల్ ఆధ్వర్యంలో జయహెూ బిసి కార్యక్రమం జరిగినది. ఈ సమావేశంలో మండల టిడిపి అధ్యక్షుడు బొమ్మనబోయిన వెంగయ్య, పలువురు నాయకులు మాట్లాడుతూ తెలుగుదేశం ప్రభుత్వంలో వెనుకబడిన వర్గాలకు ప్రాధాన్యత ఇచ్చి అన్నిరంగాల్లో రాణించే విధంగా ఆర్థిక సంక్షేమాభివృద్ధికి టిడిపి ప్రత్యేక నిధులు మంజూరు చేసినట్లు రానున్న ఎన్నికల్లో ప్రధానమంత్రి నరేంద్రమోడీ టిడిపి అధినేత చంద్రబాబునాయుడు జనసేన అధినేత పవన్ కళ్యాణ్ నాయకత్వంలో రాష్ట్రంలో ఉమ్మడి ప్రభుత్వ ఏర్పాటుకు టిడిపి అభ్యర్థులను గెలిపించాలని ప్రతి బిసి కుటుంబం ఎన్డీఏ కూటమికి అండగా నిలబడి సహకరించాలని తెలుగుదేశం ప్రకటించిన బిసి డిక్లరేషనుతో వెనుకబడిన వర్గాలకు న్యాయం జరుగుతున్నట్లు ప్రతిఒక్కరు సహకరించి టిడిపి అభ్యర్థులు ఎమ్మెల్యేగా డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, ఎంపీగా మాగుంట శ్రీనివాసులురెడ్డికి సైకిల్ గుర్తుపై ఓటువేసి భారీ మెజారిటీతో గెలిపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ అధ్యక్షుడు బి.వెంగయ్య, ప్రధానకార్యదర్శి మన్నేపల్లి శ్రీనివాసులు, నాయకులు యన్.సి మాలకొండయ్య, కామనబోయిన వెంకటస్వామి (చెర్లోపల్లి సర్పంచ్), పి.నరసయ్య(ఉపసర్పంచ్), బండారు వెంకటస్వామి, జానపాటి రాజా(జనసేన), దేవేండ్ల తిరపతయ్య, పావలి తిరపతయ్య, బత్తుల వెంకటాద్రి, పలువురు నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

## ఎన్నికల నిఘా కేంద్రాన్ని పరిశీలించిన





బాపట్ల, మేజర్‌న్యూస్: ఎన్నికల కంట్రోల్ రూమ్ 24 గంటల పాటు సమర్థంగా పని చేసేలా అధికారులు పర్యవేక్షించాలని జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా ఆదేశించారు.ఎంసిసి, సి-విజిల్ కంట్రోల్ రూమ్, మీడియా కోఆర్డినేషన్ మోనిటరింగ్ కమిటీ సెల్, సోషల్ మీడియా సెల్, వెబ్ క్యాస్టింగ్, ఎన్నికల గ్రీవెన్స్ సెల్ కంట్రోల్ రూమ్,1950 హెల్ప్ లైన్ కేంద్రాలను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ పి.రంజిత్ బాషా, జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ కలిసి బుధవారం పరిశీలించారు. పార్లమెంట్ నియోజకవర్గానికి సంబంధించిన అభ్యర్థులు నామినేషన్లు వేయడానికి నూతనంగా ఏర్పాటు చేసిన వీడియో సమావేశ మందిరం, సీసీ కెమెరాల పనితీరును పరిశీలించారు. ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ లు వినియోగించే వాహనాలకు ఏర్పాటుచేసిన జిపిఎస్ ట్రాకింగ్ పనితీరును పరిశీలించారు. జిల్లా సరిహద్దుల్లో ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ లు, వెబ్ క్యాస్టింగ్ పనితీరును ఆయన నిశితంగా పరిశీలించారు. సువిధ యాప్ లో అనుమతుల కొరకు వచ్చిన దరఖాస్తులు, ధ్రువీకరణ పత్రాలను ఆయన తనిఖీ చేశారు. కోడ్ ఉల్లంఘించే అంశాలపై కంట్రోల్ రూమ్ లోని నోడల్ అధికారులు నిశిత పరిశీలన ఉంచాలన్నారు. అనుమతులు లేకుండా రాజకీయ పార్టీలు, అభ్యర్థులు ప్రచారాలు నిర్వహిస్తే తక్షణమే చర్యలు తీసుకోవాలని నోడల్ అధికారులకు ఆయన పలు సూచనలు చేశారు.ఎన్నికల పరిశీలకులు జిల్లాకు రానున్న నేపథ్యంలో వ్యవసాయ కళాశాలలోని అతిథి గృహం, ఆర్ అండ్ బి అతిథి గృహాలను ఎన్నికల అధికారి, జిల్లా ఎస్పీ కలిసి పరిశీలించారు.ఆయన వెంట సంబంధిత నోడల్ అధికారులు, తదితరులు ఉన్నారు.

# ప్రజాగళం బహిరంగ సభను జయప్రదం చేయండి: నక్కా



కొల్లూరు, మేజర్‌న్యూస్: కొల్లూరు ఎన్నికల ప్రచారంలో భాగంగా మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రజాగళం బహిరంగ సభ వేమూరుని యోజకవర్గం ,కొల్లూరు మండలం , మండల కేంద్రమైన కొల్లూరులోని గౌడపాలెం లికాళీకృష్ణ గుడిలి వద్ద ఏప్రిల్ 12 వ తేదీ శుక్రవారం సాయంత్రం 3.00 గంటలకు జరిగే ప్రజా గళం బహిరంగ సభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా నారా చంద్రబాబు నాయుడు హాజరు కానున్నా రాని వేమూరు నియోజకవర్గ పరిధిలోని తెలుగుదేశం పార్టీ ,జన సైనికులు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని కోరారు. ఈ సందర్భంగా మాజీమంత్రి టిడిపి, జనసేన ఉమ్మడి అభ్యర్థి నక్క ఆనందబాబు విలేకరులతో మాట్లాడుతూమనం చూస్తూ ఉన్నాం జగన్ మీటింగ్ కి బస్సులు పెట్టి జనాలు కి డబ్బులు ఇచ్చి తరలించిన కూడా జనాలు రాని పరిస్థితి,అదే చంద్రబాబు నాయుడు కానీ, పవన్ కళ్యాణ్ గాని మీటింగ్ పెడితే జనాలు స్వచ్ఛందంగా వచ్చే పరిస్థితిలో ఉన్నారు. ఒక్క ఛాన్స్ అని అధికారం ఇచ్చి ఈ జగన్ మోహన్ రెడ్డి ని అందలం ఎక్కించి తప్పు చేసాము అన్న బాధలో ప్రజలు ఉన్నారు. ఎలక్షన్ ఎప్పుడు వస్తాయా ఓటుతో బుద్ధి చెబుదాము అని ఎదురు చూస్తూ ఉన్నారు.వైసీపీ పార్టీలో అభ్యర్థులు కరువై ఒకే కుటుంబంలో ఇద్దరు ముగ్గురికి టికెట్లు ఇచ్చుకునే పరిస్థితి. అదే తెలుగుదేశం పార్టీలో అభ్యర్థులు ఎక్కువ అయ్యి ఎడ్జస్ట్ చేసుకునే పరిస్థితిలో ఉన్నాం. శుక్రవారం కొల్లూరు లో జరిగే ప్రజాగళం బహిరంగ సభను తెలుగుదేశం పార్టీ నాయకులు జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొని సభను విజయవంతం చేయాలని బుధవారం కోరారు. ఈ సమావేశంలో వేమూరు నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త ఊస రాజేష్ కొల్లూరు మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు శ్రీ మైనేని మురళీకృష్ణ , రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి డాక్టర్ కనగాల మధుసూదన్ ప్రసాద్ ,కొల్లూరు మండల జనసేన పార్టీ అధ్యక్షులు చలమయ్య తదితరులు పాల్గొన్నారు.

# చంద్రన్న పాలనలోనే పేదల అభివృద్ధి



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: పేద ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అమలు పరిచి అందించిన ఘనత టిడిపి జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుదేనని బాపట్ల పార్లమెంట్ అభ్యర్థి తేనేటి కృష్ణ ప్రసాద్ పేర్కొన్నారు. ఒంగోలు పరిధిలోని మహాలక్ష్మి ఫంక్షన్ హాల్ నందు బుధవారం సంతనూతలపాడు అసెంబ్లీ నియోజకవర్గస్థాయి టిడిపి జనసేన బిజెపి పార్టీల విస్తృతస్థాయి సమావేశం రాష్ట్ర పరిశీలకులు అడకా స్వాములు అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో కృష్ణ ప్రసాద్ పాల్గొని మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేరు చరిత్రలో నిలిచిపోయే విధంగా అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో హైటెక్ సిటీ ఏర్పాటు చేసి అనేక పరిశ్రమలు తీసుకొచ్చి ఎంతోమందికి ఉపాధి ఉద్యోగ అవకాశాలు కల్పించిధ గొప్ప వ్యక్తి అన్నారు. టిడిపి అధికారంలోకి రాగానే బిసి డిక్లరేషన్ అమలు చేస్తామని దీని ద్వారా బీసీ కులాలకు ఎంతో మేలు జరుగుతుందన్నారు. మహిళలకు రైతులకు బడుగు బలహీన వర్గాల ప్రజలు న్యాయం జరగాలంటే తిరిగి చంద్రబాబు నాయుడును ముఖ్యమంత్రిగా గెలిపించుకోవాలని కోరారు. ఎస్.ఎన్.పాడు నియోజకవర్గం టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి బి ఎన్. విజయకుమార్ మాట్లాడుతూ పేద బడుగు బలహీన వర్గాలు ప్రజలకు ఆరు సూత్రాల పథకాలు కచ్చితంగా అమలు జరగాలన్నా తిరిగి చంద్రబాబు నాయుడు ను ముఖ్యమంత్రిగా చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర పరిశీలకులు చౌద శ్రీనివాసరావు, ఎస్.ఎన్.పాడు నియోజకవర్గ జనసేన సమన్వయకర్త కందుకూరి వెంకటేశ్వరరావు (బాబు), జిల్లా నాయకులు బొమ్మినేని రామాంజనేయులు, నెప్పలి సుబ్బారావు, కరిచేటి శ్రీనివాసరావు, వివరం గోవింద్, తేళ్ళ మనోజ్ కుమార్, మండవ జయంతి బాబు, ముప్పవరపు వీరయ్య చౌదరి, గొట్టిపాటి రాఘవరావు, సిరిపురం రుద్రయ్య, రంపతోటి అంకారావు, బిజెపి నాయకులు దుంపా కోటిరెడ్డి, బత్తుల ఆనందకుమార్, సంకే సుబ్బారావు, జనసేన, బిజెపి, టిడిపి అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## ఆర్‌టిసి బస్టాండ్ నందు చలివేంద్ర ప్రారంభం



కనిగిరి, మేజర్‌న్యూస్: స్థానిక ఆర్టీసీ బస్టాండ్ నందు ప్ర యాణికుల దాహార్తి తీర్చుటకు కనిగిరి శ్రీ షిరిడి సాయి బాబా దేవస్థానం కమిటీ వారు ప్రయాణికుల సౌకర్యా ర్థం చలివేంద్రంను డిపో మేనేజర్ శ్రీమన్నారా యణ, ఆలయ అధ్య క్షులు దేవకి సుబ్రహ్మణ్యం బుధవారం ప్రారంభించారు. ఈ కార్య క్రమంలో ఆలయ కార్యవర్గ సభ్యు లు ము చ్చర్ల ధర్మా రావు, వాగిచెర్ల వెంక టేశ్వర్లు, ఏసి చెంచులు, మండ్ల వెంకటే శ్వర్లు ,బొమ్మిశెట్టి వెంకటేశ్వర్లు, బొగ్గరపు శ్రీనివాసులు, మారెళ్ళ ఉమాకాంత్, తిరుపతయ్య, ఆర్టీసీ కార్పొరేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థుల విజయం కోరుతూ భట్టిప్రోలు లో ప్రచారం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: వేమూరు నియోజకవర్గ తెలుగుదేశం,బిజెపి,జనసేన ఉమ్మడి శాసనసభ అభ్యర్థి గా మాజీ మంత్రి నక్కా ఆనందబాబు, పార్లమెంట్ అభ్యర్థిగా తెన్నేటి కృష్ణప్రసాద్ ల విజయం కోరుతూ గ్రామంలోని తెలుగుదేశం,బిజెపి, జనసేన పార్టీ నాయకులు భట్టిప్రోలులో 12వ రోజైన బుధవారం అద్దేపల్లి దళితవాడ ప్రాంతంలో,భట్టిప్రోలు గ్రామ తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో ప్రచారం నిర్వహిం చారు. ఈ సందర్భంగా చంద్రబాబు నాయుడు సూపర్ సిక్స్ కరపత్రాలను ఓటర్లకు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర పార్టీ కార్యదర్శి తూనుగుంట్ల సాయి బాబా ఆధ్వర్యంలో ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల గురించి వివరించడం,గాడి తప్పిన రాష్ట్రాన్ని మళ్ళీ బాగు చేయాలంటే కూటమి ప్రభుత్వం ఏర్పడేందుకు సహకరించాలని కోరారు.తుఫాను ప్రభావంతో డిసెంబర్ నెలలో నష్టపోయిన రైతులకు నేటి వరకు నష్టపరిహారం అందించలేదని,రెండో పంటగా సాగుచేసిన మొక్కజొన్న,జొన్న పంటలకు సకాలంలో నీరు అందించకపోవడంతో రైతులు పూర్తిగా పంటను కోల్పోయే పరిస్థితి ఏర్పడిందని సాయిబాబా ఆవేదన వ్యక్తపరిచారు.ఈ కార్యక్రమంలో నాయకులు డొక్కు శ్రీనివాసరావులు,యడ్ల జయశీలరావు,ఆదిన తాండవ కృష్ణ,ఇర్ఫాన్ బేగ్,కవుతరపు శివ నాగేశ్వరరావు, ఇంతియాజ్,కుందేటి కోట్లు, కనపర్తి రమేష్,వేల్పూరి వెంకట్రావు,లంకా ప్రసాద్,బలిజేపల్లి అర్జునరావు, పద్మజా సుబ్బు,శంషుద్దీన్,యార్లగడ్డ పాండురంగారావు,ఆదిన బసవన్నయ్య,ఇంతియాజ్,కుక్కల గోపి, బడుగు సాంబశివుడు తదితర పార్టీ నాయకులు,కార్యకర్తలు, పాల్గొన్నారు.

# చంద్రబాబు నాయుడు కు ఇవే ఆఖరి ఎన్నికలు



రేపల్లె, మేజర్‌న్యూస్: మాకు తెలిసినంతవరకు చంద్రబాబు నాయుడుకు ఇవే ఆఖరి ఎన్నికలు అనడంలో ఎలాంటి సందేహం లేదని రాజ్యసభ సభ్యులు మోపిదేవి వెంకటరమణారావు సంచలన ఆరోపణలు చేశారు. బుధవారం ఆయన విలేకరులతో మాట్లాడు తూ చంద్రబాబు నాయుడు రాజకీయ అధ్యాయం ముగిసిన అధ్యాయం కాబోతుందని అన్నారు. తెలుగు దేశం జనసేన బిజెపి పార్టీలను బంగాళాఖాతంలో కలపడానికి ప్రజల సిద్ధంగా ఉన్నారని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ మూడు పార్టీలను నమ్మడం లేదని ఆరోపి ంచారు. రాష్ట్రంలో బలమైన ప్రజాధరణ బలమైన పార్టీగా వైయస్సార్ పార్టీ నిలుస్తుందని తెలిపారు. గతంలో అధికారంలోకి వస్తే వాలంటరీ వ్యవస్థను రద్దు చేస్తామని చంద్రబాబు నాయుడు వాలంటీర్లు అఘాయిత్యాలకు పాల్పడుతున్నారని పవన్ కళ్యాణ్ లోకేష్ బిజెపి అధ్యక్షురాలు పురందేశ్వరి వాలంటీర్ల పైన ఆరోపణలు చేసి మరల మాట మార్చి తాము అధి,కారంలోకి వస్తే పదివేల రూపాయల గౌరవ వేతనం ఇస్తామని మాట్లాడుతున్నారంటే చంద్రబాబు గుండెల్లో భయం బయలుదేరిందని అధికారంలోకి రావడం కొరకు పనికిమాలిన వాగ్దానాలు చేస్తున్నారని ఆరోపించారు. రాష్ట్ర రాజకీయ చరిత్రలోనే కొత్త అధ్యాయానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తెర లేపారని అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. దానికి కారణం ప్రాంతాలవారీగా నాలుగు ప్రాంతాలలో నిర్వహించిన సభలకు తదనంతరం చేపట్టిన బస్సు యాత్రకు బహిరంగ సభలకు బస్సు యాత్రలో ప్రజలు దారి పొడవున వస్తున్న తీరుతెన్నులు చూస్తుంటే ఇప్పటివరకు ఏ రాజకీయ నాయకునికి లభించని ప్రజాదరణ లభిస్తుంది అనడంలో ఎలాంటి సందేహం లేదన్నారు. ఏ సభలో కూడా ఇసుకవేస్తే రాలనంత జనం మండుటెండలను సైతం లెక్కచేయకుండా ప్రజలు సభలలో పాల్గొంటున్న తీరు చూస్తే రెండో పర్యాయం ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. అని అనడంలో ఎలాంటి సందే హం లేదన్నారు. ప్రతిపక్షాలు ఎన్ని అవాంతరాలు సృష్టిస్తున్నప్పటికీ జగన్మోహన్ రెడ్డి ఒంటరి పోరాటానికి దేవుని ఆశీస్సులు ప్రజల అండదండలు మెండుగా ఉన్నాయి కాబట్టే రొమ్ము విరుచుకుని ధైర్యంగా రెండో పర్యాయ ముఖ్యమంత్రి అవుతున్నామని చెప్పగలు గుతున్నామని అని తెలిపారు. రాష్ట్ర ప్రజలు ఈ ఐదు సంవత్సరాల కాలంలో ఎంతో లబ్ధి పొందారని రెండో పర్యాయం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయితే ప్రతి పేదవాడు ఆర్థికంగా నిలదొక్కుకుం టారని దానికి అనుగుణంగానే జగన్మోహన్ రెడ్డికి ప్రజలు ప్రజాదరణ మెండుగా పెరిగిందని తెలిపారు.ఈ విలేకరుల సమావేశంలో వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ఈవూరు గణేష్, నియోజకవర్గ అబ్జర్వర్ గాదే మధు సూదన్ రెడ్డి, నియోజకవర్గ పరిశీలకులు అడపా శేషు, వైయస్సార్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# జగన్ పాలనలోనే పేదల సంక్షేమం సాధ్యం

## - ఎన్నికల ప్రచారంలో కల్పనారెడ్డి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: నగర పంచాయతీ పరిధిలోని 3వ వార్డులో ప్రతి ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి గెలిపించాలని అభ్యర్థించారు. ప్రజా సమస్యలను పరిష్కరించడంలో వైసీపీ ప్రభుత్వం ముందంజలో ఉందన్నారు. నాటి ప్రజా సంకల్ప పాదయాత్రలో జగనన్న పలువురి సమస్యలు తెలుసుకొని ఇచ్చిన హామీలనే కాకుండా ఇవ్వని హామీలను కూడా గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం ద్వారా నెరవేర్చారన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్ధి-సంక్షేమం రెండు కళ్లుగా జగనన్న పాలన అందిస్తున్నరన్నారు. మండుటెండను సైతం లెక్క చేయకుండా తన భర్త ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డికి మద్దతూ తెలపాలని కోరుతూ కల్పనా రెడ్డి కుటుంబ సభ్యులు, మండల, నగర పంచాయితీ ముఖ్య నాయకులు, మహిళా ప్రతినిధులు, కార్యకర్తలు



ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నగర పంచాయితీ నాయకులు చైర్మన్ పాముల వెంకట సుబ్బయ్య, వైస్ చైర్మన్‌లు ఆర్‌ది రామకృష్ణా రావు, కాతా దీపిక, జేసీస్ టౌన్ కన్వీనర్ ఈశ్వర్ నాయుడు, బాదాం గోపాల్, కో-ఆప్షన్ షేక్ మస్తాన్ వలీ, కౌన్సిలర్లు దొంతా లక్ష్మీదేవి, మత్తయ్య, శ్రీరాములు, మానం బాలిరెడ్డి, ముద్దర్ల శ్రీను, నాసరి శ్రీను, పోలేపల్లి శివ, షేక్షావలి,పెద్ద వలీ, గర్రె సుబ్బారావు, ఖాతా నరసింహ రెడ్డి, గుళ్ళ రామకృష్ణ రెడ్డి, చేరెడ్డి శ్రీకాంత్ రెడ్డి, కంచిపల్లె సర్పంచి సమాధుల రాజేశ్వరి, నిర్మలా దేవి, రమాదేవి, అనసూయమ్మ, హారూన్ రషీద్, అంబవరపు శ్రీకాంత్ రెడ్డి, సూరేపల్లి రామకృష్ణ, గఫూర్, పాలుగుల్ల నరసింహ రెడ్డి, పి.సుబ్బారెడ్డి, కలువ సుబ్బారావు, టెక్సమో నాగేశ్వర రావు, గర్రె వెంకటేశ్వర్లు, ఎస్.పాండురంగారెడ్డి, ఎస్.వెంకటరావు పాల్గొన్నారు.

# టిడిపికి గుడ్‌బై..

## కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నిక బరిలో భూదాల అజితారావు



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: యర్రగొండపాలెం అసెంబ్లీ నియోజకవర్గంలో అధికార వైయస్సార్ పార్టీ ఎమ్మెల్యేఅభ్యర్థిగా తాటిపర్తి చంద్రశేఖర రావు పోటీ చేయుచుండగా ప్రతిపక్ష పార్టీ తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా గూడూరి ఎరిక్షన్ బాబు రెండేళ్లుగా ఎర్రగొండపాలెంలో తెలుగుదేశం పార్టీ విజయం సాధించే విధంగా గ్రామ గ్రామాన 5 మండలాల్లో తిరిగి రెండో పులివెందుల అని చెప్పుకునే ఎర్రగొండపాలెం నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ 2024లో ఘన విజయం సాధించేందుకు అహర్నిశలు కృషి చేస్తున్నారు. ఈ క్రమంలో తెలుగుదేశం పార్టీ అభ్యర్థిగా 2014, 2019 ఎన్నికల్లో టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి ఓటమిపాలైన అజితారావు ఈ ఏడాది ఆమెకు పార్టీ టికెట్టు ఇవ్వలేదు. దీంతో రెండు సార్లుగా పార్టీ విజయంకోసం లక్షల రూపాయలు ఖర్చు చేసి ఓటమి చెందినప్పటికీ అజితారావు తెలుగుదేశం పార్టీ నాయకుల్లో ఉన్న పరిచయాన్ని 2024 ఎన్నికల్లో కాంగ్రెస్ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగి విజయం సాధించాలని ఎలక్షన్‌తో వైయస్సార్ పార్టీ తెలుగుదేశం పార్టీల మధ్యలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా రంగంలో దిగి రెండు పార్టీల అసమతి వాదులను గతంలో తనకు అనుకూలమైన ఐదు మండలాల పార్టీ నేతలతో కలుసుకుంటూ 2024లో ఏ విధంగానైనా గ్రామ గ్రామాన తిరిగి తమను గెలిపించాలని కోరుతూ సరికొత్త వ్యూహంతో ఎన్నికల రంగంలో బూదాల అజితమ్మ రంగ ప్రవేశం చేసి ఓటర్లను ఆలోచింపచేస్తుంది అధికార పార్టీలో గ్రూపులు ఉన్న అందర్నీ కలుపుకొని పోయే విధంగా వైయస్సార్ పార్టీ అభ్యర్థి చంద్రశేఖర్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు తెలుగుదేశం పార్టీ లో ఉన్న వర్గ విభేదాలను సరిదిద్దిఅభ్యర్థిగా ఎరిక్షన్ బాబు సరిచేసుకోలేదన్న విమర్శలు వినవస్తున్నాయి. ఈ తరుణంలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా ఎన్నికల బరిలో దిగిన అజితారావు రెండు వర్గాలకు కొంతమేర షాక్ ఇచ్చినట్లు సమాచారం. 2024 ఎన్నికల్లో ధనము మద్యము భోజనం ఎవరు ఎక్కువగా ఓటరు దగ్గరికి వెళ్లి అన్ని సమకూరుస్తారో వారిదే విజయం అనే విషయం యర్రగొండపాలెంలోని ఐదు మండలాల్లో చర్చ జరుగుతున్నది ఇదే జరిగితే తెలుగుదేశం పార్టీకి కొంత నష్టం జరిగే అవకాశం లేకపోలేదని నియోజకవర్గ ప్రజలు అభిప్రాయం వ్యక్తం చేస్తున్నారు. ఏది ఏమైనప్పటికీ 40 రోజుల వ్యవధిలో ఈ ముక్కోణం పోటీలో ఓటర్లను ఎవరు ఏ విధంగా ఆకర్షింప చేస్తారో వేచి చూడాల్సిందే మరి.

# కిడ్నీ బాధితుడిని పరామర్శించిన మున్సిపల్ చైర్మన్ అబ్దుల్ గఫార్

కనిగిరి, మేజర్‌న్యూస్: పట్టణంలోని దేవాంగనగర్ లో కిడ్నీ వ్యాధితో భాధపడుతున్న బంగి ఖాసీం పీరాను మున్సిపల్ చైర్మన్ షేక్ అబ్దుల్ గఫార్ బుధవారం పరామర్శించారు. బాధితుడికి 10వేలు ఆర్థిక సహాయంను అందజేశారు. అనంతరం డయాలసిస్‌కు సంబంధిన వైద్య సేవలు ఎలా అందుతున్నాయని బాధితుడిని అడిగి తెలుసుకున్నారు. మందులు కొరతగా ఉంటే తెలియజేస్తే ఉన్నత అధికారులతో మాట్లాడి మందులు కొరత లేకుండా చేస్తామని హామీ ఇచ్చారు. కనిగిరి పట్టణ పరిసర ప్రాంత కిడ్నీ బాధితులకు డయాలసిస్ కేంద్రం ఆర్థికంగా ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉపయోగపడుతుందన్నారు. మున్సిపల్ చైర్మన్ వెంట బసిరెడ్డి పిచ్చిరెడ్డి, కంటు గురవయ్య, ముకరంజి బాషా, మస్తాన్, మౌలాలి, కాలేశా, పీరా హుస్సేన్, చాంద్ బాషా తదితరులు ఉన్నారు.



# ఎమ్మార్వోకి వినతి

త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: హరిదాసుల సామాజిక వర్గానికి చెందిన దళితులమైన తమపై బీసీ వర్గాలవారు దౌర్జన్యం చేస్తున్నారని వారి పైన చర్యలు తీసుకొని తమపై దౌర్జన్యం చేయకుండా తమకు న్యాయం చేయాలని కోరుతూ మండలంలోని ఎండూరి వారి పాలెం హరిదాసులు మంగళవారం స్థానిక ఎమ్మార్వో ఆఫీస్‌లో వినతిపత్రం సమర్పించారు. ఎండూరువారిపాలెంలో హరిదాసులమైన తమ ఇంటి ముందు నుండి మురుగునీరు పోనివ్వకుండా దౌర్జన్యం చేశారని ఈ విషయమై పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేసినప్పటికీ బీసీ కాలనీవాసులు తమపై దౌర్జన్యం చేస్తున్నారని తమకు న్యాయం చేయాలని కోరుతూ యామర్తి కృష్ణ ఆంజనేయులు నాగేశ్వరరావు మరికొందరు కలిసి లిఖితపూర్వకమైన వినతిపత్రాన్ని స్థానిక తహసిల్దార్ కార్యాలయంలో మంగళవారం అందించారు.



# 8 మంది వాలంటీర్లు రాజీనామా

మార్కాపురం రూరల్, మేజర్‌న్యూస్: మండలంలోని చింతగుంట్ల గ్రామ సచివాలయంలో విధులు నిర్వర్తిస్తున్న 8 మంది గ్రామ వాలంటీర్లు బుధవారం స్వచ్ఛందంగా రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. ఈ



సందర్భంగా మండల కార్యాలయం వచ్చి ఎంపీడీవో తోట చందనకి మూకుమ్మడిగా రాజీనామా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వ్యక్తిగత కారణాల వల్ల వాలంటీర్ ఉద్యోగానికి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు.

# టెన్నిస్ కోచ్ బి.ఎన్.సతీష్ ఆకస్మిక మృతి



గిద్దలూరు, మేజర్‌న్యూస్: పట్టణానికి చెందిన టెన్నిస్ కోచ్ బి.ఎన్. సతీష్(52) సంవత్సరాలు హైదరాబాదులో ఆకస్మికంగా మంగళవారం రాత్రి 8 గంటలకు గుండె పోటుతో మృతి చెందారు. ఈ సందర్భంగా ప్రకాశం జిల్లా లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ జీకే మోహన్ రెడ్డి మాట్లాడుతూ సతీష్ టెన్నిస్ క్రీడలో కోచింగ్ సమయంలో క్రీడాకారులకు నైపుణ్యంతో కూడిన ఎన్నో మెలకువలను నేర్పించి మంచి క్రీడాకారులుగా తీర్చిదిద్దినారన్నారు. అదేవిధంగా క్రీడాకారులు జిల్లా, రాష్ట్ర, అంతరాష్ట్ర, స్థాయిలో మంచి ప్రశంసలు పొందినారని అన్నారు. గిద్దలూరు లాన్ టెన్నిస్ అసోసియేషన్ అధ్యక్షులు డాక్టర్ సిహెచ్ రంగారెడ్డి మాట్లాడుతూ కోచ్ సతీష్ టెన్నిస్ క్రీడకు సంబంధించి చేసిన సేవలను కొనియాడారు. ఇతని మృతి టెన్నిస్ క్రీడకు తీరని లోటు అన్నారు. రిక్రియేషన్ క్లబ్ కోశాధికారి పి.త్రిమూర్తి రెడ్డి, గిద్దలూరు టెన్నిస్ అసోసియేషన్ కార్యదర్శి జి.వి.రాఘవులు, ఉపాధ్యక్షులు శివప్రసాద్, ట్రెజరర్ ఖాదర్ బాషా, శేఖర్ ,కోటయ్య గౌడ్, టపావళి రామచంద్రారెడ్డి, డాక్టర్ శ్రీనివాసులు, కోచ్ మురళీమోహన్ రెడ్డి, డాక్టర్ సతీష్, డాక్టర్ సందీప్, మహేష్, రంగయ్య మొదలైన వారు సతీష్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రైతు రుణమాఫీ

### - రాష్ట్రానికి ప్రత్యేక హెూదా పుట్లూరి

దర్శి, మేజర్‌న్యూస్: కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రెండు లక్షలు రైతు ఋణ మాఫీ చేస్తామని, రాష్ట్రానికి ప్రత్యేక హెూదా ఇస్తామని దర్శి కాంగ్రెస్ అభ్యర్థి పుట్లూరి కొండా రెడ్డి అన్నారు. దర్శిలో పుట్లూరి కొండారెడ్డి పొదిలి రోడ్డులోని రామాలయం గుడి వద్ద నుండి ఇల్లు ఇళ్ళు తిరుగుతున్న కర పత్రాలను పంచుతూ, ప్రతి ఒక్కరిని హస్తం గుర్తుకు ఓట్లు వేసి గెలిపించాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే రెండు లక్షల రుణమాఫీ ప్రత్యేక హెూదా ప్రతి మహిళకు సంవత్సరానికి లక్ష రూపాయలు



చొప్పున ఇవ్వడం, పేద కుటుంబానికి నెలకు రూ.5వేలు, వృద్ధులకు పింఛను రూ.4వేలు, వికలాంగులకు రూ.6వేలు పింఛన్ ఇవ్వడం అలాగే దొనకొండ ఏరియాని ఇండస్ట్రీ ఏరియాగా చేసి ప్రతి ఒక్కరికి నిరుద్యోగులకు ఉద్యోగాలు ఇప్పించడం అలానే రైతులకు పండించిన పంటకు 50 శాతం లాభము కల్పించడం, ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాంట్ అమలు చేయడం ముస్లిం మైనార్టీలకు నాలుగు శాతం రిజర్వేషన్ కల్పించడం, ప్రతి ఆడపడుచు కట్టెలపొయితో అల్లాడుతూ గ్యాస్ కొనాలి అంటే మోడీ చేసినటువంటి 1200 గ్యాస్ ను 500 రూపాయలకు, అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో దర్శి మండల అధ్యక్షులు కర్ణ పుల్లారెడ్డి, దొనకొండ మండల అధ్యక్షులు చిన్నకోటయ్య, బీసీ సెల్ నియోజవర్గ అధ్యక్షులు వల్లపు శంకర్, దొనకొండ యువజన కాంగ్రెస్ అధ్యక్షులు పొట్టయ్య, దర్శి యువజన కాంగ్రెస్ అధ్యక్షులు దాసరి చెన్నకేశవులు, సోషల్ మీడియా చైర్మెన్ పారికొండ గురువయ్య, తాళ్లూరు మండలం సోషల్ మీడియా అధ్యక్షులు దాసరి రాము ప్రభుదాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

## ముస్లిం సోదరులకు రంజాన్ శుభాకాంక్షలు

### - జడ్పిటిసి గుంటక



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరిం చుకొని జిల్లా, వెలిగండ్ల మండల ముస్లిం సోదరులకు ప్రకాశం జిల్లా జడ్పిటిసిల సంఘం అధ్యక్షుడు వెలిగండ్ల జడ్పిటిసి గుంటక తిరుపతి రెడ్డి రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరుల భక్తి శ్రద్ధలకు ప్రతీక రంజాన్ పవిత్ర మాసమని ఆయన అన్నారు ఆధ్యాత్మికతతో చేసే ఏ పని అయినా మనసుకు సంతోషాన్ని ఇస్తుందని అదే ఆధ్యాత్మికతతో ప్రజాసేవ కూడా చేయటం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ మాస ఉపవాస దీక్షలను ముగించుకొని ఈద్ ఉల్ పితర్ వేడుకను జరుపుకుంటున్న సందర్భంగా రంజాన్ ముబారక్ అల్లా మీ జీవితంలో ఆనందాలు నింపాలని అష్ట ఐశ్వర్యాలు ప్రసాదించాలని కోరుకున్నారు.

## అభివాదంతో సరి..

## ఎండలో ఎదురుచూసిన జనం

సంతమాగులూరు, మేజర్ న్యూస్ : రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి తన బస్సు యాత్రలో భాగంగా పిడుగురాళ్ల వెళ్తూ మండలంలోని పుట్టపారిపాలెం అడ్డ రోడ్డు నందు ప్రజలకు కేవలం బస్సు నుండి అభివాదం చేస్తూ ముందుకు సాగారు కొంత సమయం అయినా మాట్లా డుతారని ఎదురు చూసిన నాయకులకు కార్య కర్తలకు నిరాశ మిగిలింది సంతమాగులూరు మండల శివారు గ్రామం గంటా వారి పాలెం నందు రాత్రి బస చేసిన ముఖ్యమంత్రి జగన్ రెడ్డి పిడుగురాళ్ల సిద్ధం సభకు వెళ్తూ మార్గమధ్యంలో పుట్ట వారి పాలెం అడ్డ రోడ్డు నందు ఆగి ప్రసంగిస్తారని నాయకులు కార్యకర్తలు ఎదురు చూశారు అయితే ఆయన కేవలం బస్సు నుండి ముందుకు సాగుతూ అభివాదం చేసుకుంటూ ముందుకు వెళ్లారు ముఖ్యమంత్రి ప్రసంగిస్తారని ఎదురుచూసిన నాయకులు కార్యకర్తలు నిరాశతోనే వెనుతిరిగారు.



# ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం.. సంక్షేమ ప్రభుత్వాన్ని అందుకుందాం

- మార్కాపురం ప్రచారంలో ఎమ్మెల్యే అభ్యర్థి అన్నా తనయుడు కృష్ణచైతన్య
- ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు




మార్కాపురం, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం- సంక్షేమ ప్రభుత్వాన్ని అందుకుందామని మార్కాపురం నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే అన్నా రాంబాబు తనయుడు అన్నా కృష్ణ చైతన్య కోరారు. బుధవారం మార్కాపురం పట్టణంలోని 26వ వార్డులోని తూర్పు ద్వారం ఏరియా, సత్యనారాయణ స్వామి గుడి వీధి, విజయలక్ష్మి స్ట్రీట్, శ్రావణి హాస్పిటల్ ఏరియా, పోతం వారి వీధి, కూరగాయల మార్కెట్ ఏరియాలోని ప్రతి ఇంటింటికి తిరిగి మార్కాపురం వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న తన తండ్రి అన్నా రాంబాబుని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తు పై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే అన్నా తనయుడు మాట్లాడుతూ మార్కాపురం పట్టణ అభివృద్ధి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంతోనే సాధ్యమని, వచ్చే ఎన్నికల్లో జగనన్నను మరోసారి ముఖ్యమంత్రిగా చేయడం ద్వారా మన పట్టణ అభివృద్ధికి పాటుపడదామని కోరారు. ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి తోనే రాష్ట్రంలో సంక్షేమం, అభివృద్ధి సాధ్యమన్నారు. కుల, మత రాజకీయాలకు అతీతంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ సుపరిపాలన అందిస్తున్నారని తెలిపారు. సంక్షేమ పథకాలు, అభివృద్ధి పనులు యధావిధిగా కొనసాగించాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాలన్నారు. ముందుగా ఎమ్మెల్యే అన్నా తనయుడుని పలువురు వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజలు ఘనంగా సన్మానించి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మార్కాపురం మున్సిపాలిటీ పరిధిలోని వైసీపీ ముఖ్య నాయకులు, ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వైభవంగా పార్వతీ పరమేశ్వరుల గ్రామోత్సవం



త్రిపురాంతకం, మేజర్‌న్యూస్: మండలంలో స్వయంభుగా వెలసిన శ్రీ పార్వతీ సమేత త్రిపురాంతకేశ్వర స్వామి వారిని ఉగాది వసంత నవరాత్రుల సందర్భంగా త్రిపురాంతకం గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో ప్రతి ఏటా నిర్వహించే విధంగా మంగళవారం శ్రీ పార్వతీ సమేత స్వామి వారి బ్రహ్మోత్సవాన్ని వేద పండితులతో మంత్రాచరణల మధ్య మేళా తాళాలతో వైభవంగా భక్తులు అధిక సంఖ్యలో ఊరేగింపు కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. సాధారణంగా ఉగాది పండుగకు పార్వతీ పరమేశ్వరులను ముందుగా ఒకరోజు త్రిపురాంతకం గ్రామస్తులు దేవేరులను కొండమీద నుంచి త్రిపురాంతకం ఉగాది పండుగ రోజున గ్రామోత్సవం నిర్వహించి గ్రామంలో రామాలయం వద్ద మొదటి రోజు ఉంచుతారు. మరుసటి రోజు మండలంలోని రాజుపాలెం గ్రామస్తులు అనాది నుండి కూడా దేవేరులను త్రిపురాంతకం నుండి మేళ తాళాలతో భజనలతో రాజుపాలెం తీసుకెళ్లి ఆ రోజంతా రాజుపాలెంలో ఉత్సవ కార్యక్రమం నిర్వహించి మరుసటి రోజు గ్రామస్తులంతా ఎంతో భక్తి భావంతో కుంకుమలు పూలు చల్లుకుంటూ మేళ తాళాలతో స్వామి అమ్మవార్లను త్రిపురాంతకం కొండపైకి చేరుస్తారు. ఈ కార్యక్రమాన్ని త్రిపురాంతకం దేవస్థానంలోని ఉభయ దేవాలయాల్లో గల ప్రధాన అర్చకులు పాలంక ప్రసాద్ శర్మ విశ్వం నారాయణ శర్మ సాంప్రదాయ పద్ధతిలో పూజ నిర్వహించి రెండు మూడు రోజులపాటు ఈ దైవ కార్యక్రమంలో పాల్గొంటారు. కొండపై నుండి స్వామి అమ్మవార్లను ఊరేగింపుగా గ్రామంలోకి తీసుకొస్తున్న త్వరలో ప్రధాన రహదారుల్లో టెంట్లు వేసి మహిళలంతా పసుపు కుంకాలు పూలు చల్లుకుంటూ స్వామివార్లకు ఎదురేగి కర్పూర నీరాజనాలు అందిస్తారు. అదేవిధంగా ఈ మూడు రోజులపాటు త్రిపురాంతకం రాజుపాలెం గ్రామస్తులు ఈ కార్యక్రమాన్ని సాంప్రదాయ బద్ధంగా శాస్త్రవేత్తంగా భక్తి భావంతో ఘనంగా నిర్వహిస్తారు. ఈ క్రమంలోనే త్రిపురాంతకంలో కూడా ఉగాది పండుగ రోజున స్వామి అమ్మవార్లను ఘనంగా గ్రామోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం కార్యనిర్వహణాధికారి చెన్నకేశవరెడ్డి దేవస్థానం పాలకమండలి అధ్యక్షులు ఇమ్మడిశెట్టి వెంకట సుబ్బారావు, పాలకమండలి సభ్యులు పాల్గొని కార్యక్రమం విజయవంతం చేశారు.

## వెంకటేష్‌బాబుకే మా సంపూర్ణ మద్దతు

చీరాల రూరల్, మేజర్ న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబుకే మా సంపూర్ణ మద్దతు తెలుపుకుంటున్నామని 32వ వార్డు నాయకులు పలువురు అన్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం పలువురు 32వ వార్డు నాయకులు కరణం వెంకటేష్‌బాబును మర్యాద పూర్వకంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కరణం వెంకటేష్‌బాబు విజయంలో మేము కూడా భాగస్వాములం అవుతున్నామని ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తమల్ల రాజేష్, తమల్ల ప్రసాద్, పసుపుల యేసుదాసు, బొల్లాపల్లి అనిల్, బొల్లాపల్లి వెంకటరావు, బిన్నయా పాల్గొన్నారు.



## పోలింగ్ కేంద్రాలను పరిశీలించిన రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా

పొదిలి మేజర్ న్యూస్:మండలంలోని కొండాయపాలెం, మూగచింతల, దొండలేరు, ఓబులక్కపల్లి,మాదాలవారిపాలెం, కంబాలపాడు, పోతవరం గ్రామాల్లో బుధవారం మార్కాపురం నియోజకవర్గ ఎన్నికల రిటర్నింగ్ అధికారి రాహుల్ మీనా సందర్శించారు. ఈ సందర్భంగా ఆయా పోలింగ్ కేంద్రాలను నిశితంగా పరిశీలించారు ఆయన మాట్లాడుతూ ఓటర్లకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చూడాలని సిబ్బందిని ఆదేశించారు. ప్రతి ఒక్కరు ఓటు హక్కును వినియోగించుకునేలా అవగాహన కలిగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ మహమ్మద్ జియా, పొదిలి సిఐ డి మల్లికార్జున రావు , ఎస్సై జి కోటయ్య , వీఆర్వో సుబ్బారావు, రెవెన్యూ అధికారులు మరియు పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.



## బారసాల వేడుకల్లో ఎంఎం కొండయ్య

చీరాల, మేజర్ న్యూస్: బారసాల జరుపుతున్న చిన్నారుడుని ఉమ్మడి కూటమి ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య ఆశీర్వచనాలు అందజేశారు. మండలంలోని ఈపూరుపాలెం గ్రామానికి చెందిన మురళీ-మౌనికల కుమారుడు బారసాల వేడుక జరుగగా ఎంఎం కొండయ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా చిన్నారుడుకి అంక్షితలు వేసి, తన అమూల్యమైన ఆశీర్వచనాలు అందజేసి, మురళీ-మౌనికలకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కూటమి నాయకులు, కార్యకర్తలు, మురళీ-మౌనికల బంధు,మిత్రులు పాల్గొన్నారు.



## ఇంటింటి మన కందుల ప్రచారం విగ్నేష్ రెడ్డి

పొదిలి రూరల్, మేజర్ న్యూస్ : మండలంలోని చింతగంపల్లి గ్రామపంచాయతీలో ఇంటింటికి మన కందుల ఎన్నికల ప్రచారంలో మార్కాపురం టిడిపి అభ్యర్థి కందుల నారాయణరెడ్డి తనయుడు విగ్నేశ్వర్ రెడ్డి బుధవారం నిర్వహించారు. ఒంగోలు అభ్యర్థిగా మాగుంట శ్రీనివాస్ రెడ్డి మార్కాపురం అభ్యర్థిగా కందుల నారాయణరెడ్డిని గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర రైతు సంఘ నాయకులు ఆవులూరి ఎలమంద, మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర రెడ్డి, మండల టిడిపి నాయకులు కట్ట బ్రహ్మా రెడ్డి టిడిపి మండల ,పట్టణ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వైసీపీకి ఓటుతో బుద్ధి చెప్పండి

- అంకాలమ్మ వీధిలో ఎన్నికల ప్రచారంలో టిడిపి నేతలు
- ఎన్నికల ప్రచారంలో బ్రహ్మరథం పట్టిన ప్రజలు
- ఆకుపాటి వెంకటేష్ వెంటే మేమంతా
- ఎన్నికల ప్రచారంలో పువ్వాడి, ఆకుపాటి, యారవ

పామూరు, మేజర్‌న్యూస్: ఐదేళ్లపాటు రాక్షస పాలన సాగించిన వైసీపీ ప్రభుత్వాన్ని రానున్న ఎన్నికల్లో ఓటుతో బుద్ధి చెప్పాలని టిడిపి మండల అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు పట్టణ రెండవ ప్రాదేశిగా ఎంపీటీసీ సభ్యులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్, టిడిపి యువ నాయకులు యారవ



శ్రీనివాసులు అన్నారు. కనిగిరి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి పిలుపుమేరకు బుధవారం అంకాలమ్మ వీధిలో బాబు ఘూరిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేశారు. టిడిపి అధికారంలోకి రాగానే అమలు చేయబోయే సంక్షేమ పథకాలను వివరించారు. ఇంటింటికి తిరిగి సూపర్ సిక్స్ పథకాల కరపత్రాలను పంపిణీ చేస్తున్న సమయంలో అంకాలమ్మ వీధిలోని ప్రజలు మా ఓటు సైకిల్ కేనంటూ ఆకుపాటి వెంకటేష్ వెంటే మేమంతా నడుస్తాం అంటూ టిడిపి నేతలకు చెప్పారు. ఒకసారి వైసీపీకి ఓటు వేసి మోసపోయామని ఉగ్ర నరసింహారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించేందుకు మేము సైతం మీ వెంటే అంటూ ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి యువ నాయకులు ప్రముఖ పారిశ్రామికవేత్త యారవ శ్రీనివాసులు, బొల్లా నరసింహారావు, సయ్యద్ అమీర్ బాబు, ఆకుపాటి రమణయ్య, గుత్తి మహేష్, నీరుకట్టు నాయబ్ రసూల్, ఆవుల నారాయణ, గాడి మాలకొండయ్య, పిడుగు శ్రీను, వాయినేని రాఘవ, సాంబయ్య, దేవరపు మాల్యాద్రి, మద్దిశెట్టి రమాదేవి, ఆవుల రమణమ్మ,తిరివీది చంద్రశేఖర్, తదితరులు పాల్గొన్నారు.

## విజయానికి విశేష కృషి చేద్దాం

చీరాల, మేజర్ న్యూస్: ఉమ్మడి కూటమి విజయానికి మనమందరం కలిసి విశేష కృషి చేద్దామని ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య సూచించారు. స్థానిక కొత్తపేట బైపాస్ రోడ్డు పక్కన ఉన్న పార్టీ కార్యాలయంలో బుధవారం 33వ వార్డు కమిటీ సభ్యుల సమావేశాన్ని నిర్వహిం చారు. ఈ



సందర్భంగా ఎంఎం కొండయ్య మాట్లాడుతూ కమిటీ సభ్యులకు పలు సూచనలు, సలహాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాతాని ఉమా మహేశ్వరరావు, గౌరీ అమర్నాథ్, షేక్ యాసిన్, గజవల్లి శ్రీనివాసరావు తదితర ఉమ్మడి కూటమి నాయకులు పాల్గొన్నారు.

## కరణంను కలిసిన మాజీ సర్పంచ్

చీరాల రూరల్, మేజర్‌న్యూస్: శాసన సభ్యుడు కరణం బలరాం మరియు వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌బాబులను దేవినూతల మాజి సర్పంచ్ సురేష్ కలుసుకున్నారు. స్థానిక క్యాంపు కార్యాలయంలో బుధవారం దేవినూతల గ్రామ మాజి సర్పంచ్ సురేష్ కరణం బలరాంను, కరణం వెంకటేష్‌బాబులను మర్యాద పూర్వ కంగా కలుసుకున్నారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ తమ పూర్తి మద్దతు కరణం వెంకటేష్‌బాబుకు తెలుపుతున్నామని, రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కరణం వెంకటేష్‌బాబును అత్యధిక మెజార్టీతో గెలిపించుకుంటామని అన్నారు.



## గోడ పత్రిక ఆవిష్కరణ

పామూరు, మేజర్‌న్యూస్: ఈనెల 14న కనిగిరిలో జరుగు డాక్టర్ బిఆర్ అంబేద్కర్ 133వ జయంతి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతూ టిడిపి ఎస్సీ సెల్ ఆధ్వర్యంలో గోడపత్రిక ఆవిష్కరించారు. బుధవారం పట్టణంలోని డోలా క్యాంపు కార్యాలయంలో టిడిపి ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు డోలా శేషాద్రితో కలిసి టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి గోన ప్రతాప్ కుమార్ గోడపత్రిక ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కనిగిరిలోని ఒంగోలు బస్టాండ్ వద్ద ఉన్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ విగ్రహం వద్ద జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డి హాజరవుతున్నారన్నారు. అనంతరం కనిగిరి టిడిపి కార్యాలయంలో జయంతి వేడుకలు నిర్వహించడం జరుగుతున్నారు ఈ కార్యక్రమానికి అదిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బద్దిపూడి మార్కు తదితరులు పాల్గొన్నారు.



## వైసీపీలో చేరిన 40 కుటుంబాలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని మక్కెనవారిపాలెం 40 కుటుంబాలు బుధవారం చీరాల శాసన సభ్యులు కరణం బలరామ కృష్ణ మూర్తిని, వైఎస్సార్సీపీ ఎమ్మెల్యే అభ్యర్థి కరణం వెంకటేష్‌ని కలిసి వారి సంపూర్ణ మద్దతు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో చింత రత్నం, గోపతోటి వినయ్ కుమార్, ఆసాది మస్తాన్ రెడ్డి, గాలి డేవిడ్ రాజు, బాలు, ఎస్వంత్, నాగర్, గోపి, బాజీ రెడ్డి, మస్తాన్ రెడ్డి, నాగూర్, అయ్యప్ప రెడ్డి, పున్నయ్య, సతీష్ తదితరులు పాల్గొన్నారు.



## బల్లవరంలో టిడిపి ప్రచారం

వెలిగండ్ల, మేజర్‌న్యూస్: కనిగిరి నియోజకవర్గ ఎన్డీయే ఉమ్మడి ఎమ్మెల్యే అభ్యర్థి డా.ఉగ్ర ఆదేశాల మేరకు మండలంలోని బల్లవరం గ్రామంలో టీడీపీ ప్రభుత్వం వస్తే చంద్రబాబు అమలు చేసే సంక్షేమ పథకాలు-ఇక్కడ ఉగ్ర చేసే అభివృద్ధి గురించి డోర్ టు డోర్ తిరిగి ప్రజలకు వివరించి వచ్చే మే నెల 13న జరిగే సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుకి ఓటు వేసి వేయించి అసెంబ్లీ అభ్యర్థి డా ముక్కు ఉగ్ర నరసింహా రెడ్డిని, పార్లమెంట్ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డిని ఇరువురుని అత్యధిక మెజారిటీతో గెలిపించాలని ప్రజలను కోరటం జరిగింది. ఈ కార్యక్రమంలో ఆ పంచాయతీ టీడీపీ నాయకులుతో కలిసి మండల టీడీపీ నాయకులు పాల్గొనటం జరిగింది.



## సాగర్ నీరు దుర్వినియోగం కాకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలి

### - ఆర్డీఓ జాన్ ఇర్విన్

కనిగిరి, మేజర్‌న్యూస్: సాగర్ నీటిని దుర్వినియోగం కాకుండా సజావుగా ఉపయోగించుకునేలా అధికారులు ప్రత్యేక శ్రద్ధ వహించి తగు చర్యలు తీసుకోవాలని కనిగిరి ఆర్డీఓ పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక ఆర్డీఓ కార్యలయంలో సాగర్ కాలువలకు నీటి విడుదలకు సంభందించి దర్శి



,కురిచేడు మండలాల తహసీల్దార్లు, ఆర్డబ్ల్యూఎస్, ఇరిగేషన్ అధికారులతో బుధవారం సమావేశం నిర్వహించారు. ఈ సంధర్భంగా మాట్లాడుతూ నాగార్జున సాగర్ కాలువ నందు నీటిని వదలడం జరుగుతుందని ఈ నీటిని వృధా చేయకుండా వేసవిలో త్రాగునీటి అవసరాలకు ఉపయోగించు కోవాలన్నారు. త్రాగునీటి అవసరాల నిమిత్తం చెరువులలో నింపడం జరుగుతుందని చెప్పారు. సాగర్ నీటిని ఇతర అవసరాలకు మళ్ళీచకుండా ఉండేలా వీఆర్వో, విఆర్ఏ, ఆర్‌డబ్ల్యూఎస్ , మహిళా పోలీసులతో బృందాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. ప్రజలు నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని కోరారు. ఈ సమావేశంలో తహసీల్దార్లు, ఇరిగేషన్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు పాల్గొన్నారు.

## ఇఫ్తార్ విందులో తెదేపా నేతలు

టంగుటూరు, మేజర్‌న్యూస్: ముస్లిం సోదరులు అందరూ పవిత్ర మాసంగా భావించేది రంజాన్ మాసం అని ఎంతో పవిత్రంగా ఉపవాసాలు ఉంటూ అల్లా కృప కోరుకుంటారని అన్నారు. అల్లా కృప అందరిపైన ఎల్లపుడు ఉండాలని వారు ఆకాంక్షిచారు. మొహమ్మద్ ప్రవక్త బోధనలైన ప్రేమ దయ కరుణ మనందరికీ అనుసరనీయమని ఒంగోలు తెదేపా ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులరెడ్డి అన్నారు. టంగుటూరు మండల తెదేపా వారి ఆధ్వర్యంలో బుధవారం సాయంత్రం స్థానిక మసీదు వద్ద నిర్వహించిన ఇఫ్తార్ విందుకు ఆయన ముఖ్య అతిధిగా పాల్గొన్నారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రంజాన్ మాసంలో ముస్లింలతో పాటు సర్వ మానవాళి కూడా సుఖ శాంతి సౌభాగ్యాలతో ఉండాలనికోరుకున్నారు. అదేవిదంగా తెదేపా రాష్ట్ర తెదేపా కార్య నిర్వాహక కార్యదర్శి దామచర్ల సత్య మాట్లాడుతూ అందరూ కలిసి ఇలా విందు ఏర్పాటు చేయడం సంతోషంగా ఉందని తెదేపా హయాంలోనే ముస్లింలకు న్యాయం జరిగింది అని అధికారం లోకి రాగానే మళ్ళీ ముస్లిం లకు వర్తించే పథకాలను



పునరుద్ధరిస్తామని తెలిపారు. నెలపొడుపు కనిపించిన సందర్భంగా అందరూ రంజాన్ పండగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని తెదేపా ఎమ్మెల్యే డోలా శ్రీ బాలవీరాంజనేయ స్వామి ఆకాంక్షించారు. అనంతరం ప్రార్థనల్లో పాల్గొని తథానంతరం అందరూ విందులో పాల్గొని ముస్లిం సోదరులకు వడ్డించారు. అందరికీ రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు కార్యక్రమం లో టంగుటూరు మాజీ ఎంపిపి చదలవడ చంద్రశేఖర్, మాజీ సర్పంచ్ బెల్లం జయంత్ బాబు, మండల అధ్యక్షులు కామని విజయ్ కుమార్, పలువురు తెదేపా నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మత పెద్దలు పాల్గొన్నారు.

## ఈవీఎం స్ట్రాంగ్ రూమ్‌లకి పటిష్ట భద్రత

### - పరిశీలించిన ఎస్పీ గరుడ సమిత్ సునీల్

మార్కాపురం, మేజర్‌న్యూస్: సాధారణ ఎన్నికల నేపథ్యంలో మార్కాపురం ఎస్.వి.కే.పి కళాశాలలో మార్కాపురం ఈవీఎం స్ట్రాంగ్ రూమ్ వద్ద భద్రత ఏర్పాటులను జిల్లా ఎస్పీ, మార్కాపురం సబ్ కలెక్టర్ రాహుల్ మీనా పరిశీలించారు. స్ట్రాంగ్ రూమ్ పరిసర ప్రాంతాలను, డిస్ట్రిబ్యూషన్, రిసెప్షన్, బందోబస్తు ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి అధికారులకు పలు సూచనలు



తెలియచేసారు. స్ట్రాంగ్ రూమ్ వద్ద సిబ్బంది 24×7 అప్రమత్తంగా ఉండాలని, స్థానిక అధికారులు స్ట్రాంగ్ రూంలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తుండాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఎన్నికల్లో ఎలాంటి అవాంచనీయ సంఘటనలకు తావులేకుండా ప్రశాంత వాతావరణంలో జరిగేలా పటిష్ట భద్రత మరియు బందోబస్త్ ఏర్పాటు చేశామని, ఎన్నికలు పకడ్బందీగా, నిష్పక్షపాతంగా, పారదర్శకంగా, విజయవంతంగా నిర్వహించేందుకు అన్ని ముందస్తు చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఎన్నికల నిబంధలు ప్రతి ఒక్కరు పాటించాలని, ఎన్నికల నిబంధనలు ఉల్లంఘించినట్లు తమ దృష్టికి వస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఎవరు గొడవలకు పోకుండా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు సజావుగా జరగడానికి సహకరించాలని కోరారు. ఎస్పీ వెంట మార్కాపురం డిఎస్పీ బాలసుందరం, మార్కాపురం సిఐ వెంకటేశ్వర్లు, ఎస్సైలు, ఇతర శాఖల అధికారులు ఉన్నారు.

## రౌడీ షీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన సీఐ మల్లికార్జునరావు

పొదిలి, మేజర్ న్యూస్: స్థానిక పోలీస్ స్టేషన్ లో రౌడీ షీటర్లకు బుధవారం కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా సీఐ మల్లికార్జునరావు మాట్లాడుతూ రౌడీ షీటర్లు ఎన్నికల నేపథ్యంలో ఎటువంటి గొడవలకు దిగరాదని, వివాదాలు సృష్టించినట్లయితే మళ్లీ కేసు నమోదు చేసి చట్టపరమైన చర్య తీసుకుంటామని హెచ్చరించారు. చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు పల్పడినా శాంతిభద్రతలకు విఘాతం కలిగించిన శిక్షలు తప్పవున్నారు. ఈ కార్యక్రమంలో పొదిలి ఎస్సై జి కోటయ్య, సిబ్బంది పాల్గొన్నారు.



## మాజీ మంత్రి రామారావు సమక్షంలో టిడిపిలో చేరికలు

వేటపాలెం, మేజర్‌న్యూస్: మాజీ మంత్రి డాక్టర్ పాలేటి రామారావు యువ నాయకులు మద్దులూరి మహేంద్ర నాథ్ సమక్షంలో బుధవారం తెలుగుదేశం పార్టీలో చేరిన పాపాయిపాలెం మాజీ సర్పంచ్ పులి వెంకటేశ్వర్లు, గవిని పోతురాజు చిమ్మట వెంకటేశ్వర్లు పులి శ్రీనివాస రావు పులి తిరుపతిరావు గొర్ల చక్రపాణి గవిని ప్రసాద్ గొర్ల కృష్ణమూర్తి, రాజు, తదితరులు పార్టీలో చేరారు. యువ నాయకులు మహేంద్ర నాథ్ వారికి తెలుగుదేశం పార్టీ కండువా కప్పి సాదరంగా పార్టీలోకి ఆహ్వానించడం జరిగింది. ఈ సందర్భంగా మాట్లాడుతూ చీరాలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరారు.



## సంక్షేమ పథకాలే గెలిపిస్తాయి

### - వైఎస్ఆర్సీపీ సమన్వయకర్త టి.చంద్రశేఖర్



పెద్దదోర్నాల, మేజర్‌న్యూస్: ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్న సంక్షేమ పథకాలే గెలిపిస్తాయని ఎర్రగొండపాలెం వైఎస్ఆర్సిపి సమన్వయకర్త తాడిపర్తి చంద్రశేఖర్ అన్నారు. బుధవారం మండలంలోని గంటవానిపల్లి పంచాయతీలోని కొత్తూరు అనంతరం కటకాని పల్లె పంచాయతీలోని చింతలఅగ్రహారం గ్రామాలలో వైసిపి యర్రగొండపాలెం అభ్యర్థితాటిపర్తి చంద్రశేఖర్ సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా నిర్వహించిన పర్యటనలో వివిధ గ్రామాలలో వైఎస్ఆర్ పార్టీ కార్యకర్తలు అభిమానులు భారీగా పాల్గొని ఘన స్వాగతం పలికి ఇంటింటికి అభ్యర్థి చంద్రశేఖర్ ను తిప్పుతూ ప్రజల ఆప్యాయతల మధ్య ఆయనప్రచారం కొనసాగిస్తున్నారు.ప్రజలను కలుసుకొని ప్రతి ఒక్కరూ సంక్షేమ రాజ్యం కావాలంటే జగనన్న ప్రభుత్వం రావాలంటే ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డికి ఎమ్మెల్యే అభ్యర్థిగా తాడిపర్తి చంద్రశేఖర్ అను నాకు



రెండు గుర్తులపై ఫ్యాను గుర్తుకు ఓటు వేసి అఖండ మెజార్టీతో గెలిపించి మా ఇద్దరిని గెలిపిస్తే సంక్షేమ రాజ్యం సంక్షేమ ఫలాలు ప్రజలకు అందుతాయని ఆయన ప్రజలకు విజ్ఞప్తి చేశారు. రాష్ట్రంలో వివిధ వర్గాలకు సంక్షేమ ఫలాలను అందించే దిశగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టి సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరూ పొందుతున్నారని అవన్నీ కొనసాగాలంటే వైయస్సార్సీపి గుర్తు ఫ్యాను గుర్తుకు ప్రతి ఒక్కరు ఓటు వేయాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆయన అన్నారు.ఈ పశ్చిమ ప్రకాశ ప్రాంతం ఎంతో వెనుకబడి ఉందని ఈ ప్రాంత అభివృద్ధి కోసం ఉన్న సమస్యలపై అధ్యయనం చేసి అభివృద్ధి పథంలో నడిపించుటకు కృషి చేస్తానని ప్రజలకు ఆయన హామీ ఇచ్చారు. ప్రస్తుతం మనకు రాష్ట్ర ప్రభుత్వము నుండి ఎన్నో రకాల సేవలు చేయుటకు మరియు ప్రత్యక్ష సంబంధాలు కలిగి ఉన్న వ్యక్తి మన ఎంపీ అభ్యర్థి చెవిరెడ్డి భాస్కర్ రెడ్డి అని ఆయన ద్వారా మన ప్రాంత సమస్యలపై ముఖ్యమంత్రి దృష్టికి తీసుకుపోయి ప్రతి నిత్యము అభివృద్ధి పదములో నడిపించే విధంగా చర్యలు తీసుకొనుటకు అవకాశం ఉన్నదని కనుక ప్రతి ఒక్కరు ఈ విషయాన్ని గమనించి వైయస్సార్ పార్టీని ఆదరించవలసిన అవసరం ఎంతైనా ఉందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ సింగారెడ్డి పోల్ రెడ్డి, ఏపీ ఐడిసి డైరెక్టర్ దుగ్గెంపూడి వెంకట్ రెడ్డి,మండల పార్టీ అధ్యక్షుడు గంట వెంకటరమణారెడ్డి, ఎంపీపీ గుమ్మ పద్మజ యల్లేష్, జడ్పిటిసి లతా చంద్రకాంత్ నాయక్, దోర్నాల ఉపసర్పంచి దూదేకుల రసూల్, సొసైటీ ప్రెసిడెంట్ వెన్న కాశిరెడ్డి, చిట్యాల వెంకటరమణారెడ్డి, మాజీ ఉపాధ్యక్షులు యక్కంటి వెంకటేశ్వర్ రెడ్డి, వెన్న వెంకటేశ్వర రెడ్డి, దొండేటి నాగేశ్వర్ రెడ్డి, దుగ్గంపూడి వెంకటనారాయణ రెడ్డి, కటకానిపల్లి సర్పంచ్ పిక్కిలి కోటిలింగం, చిన్నగుడిపాడు సర్పంచి వల్లపునేని పవన్ కుమార్, మాజీ ఏఎంసి వైస్ చైర్మన్ ఒంటేరు నాగేశ్వరరావు, దొండేటి కృష్ణారెడ్డి నాగేశ్వర్ రెడ్డి, ఎం.రమణయ్య, వెంగల్ రెడ్డి, వివిధ గ్రామాల నాయకులు, కార్యకర్తలు, అభిమానులు భారీగా పాల్గొన్నారు.

## రంజాన్ శుభాకాంక్షలు: మాగుంట



ఒంగోలు, మేజర్‌న్యూస్: ముస్లీం సమాజానికి ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలు, నమాజులతో శరీరాన్ని శుష్కింపచేయడం వలన అరిషడ్వర్గాలు నశించి ప్రశాంతత, ఆధ్యాత్మికత, మత సామరస్యం, సోదరభావం, దానగుణం, సహనం, సత్య ప్రవర్తన పెంపొందుతాయి. ఈ మాసంలో స్వచ్ఛమైన మనస్సుతో అల్లా దయ, కరుణకు ప్రార్థనలు చేయడం, చేసిన పాపాలకు క్షామాపణ కోరడం, నరకం నుండి విముక్తి పొందుటకు అల్లాను ప్రార్థించడం వలన అల్లా విముక్తి కల్పిస్తారు. జిల్లాలోని ముస్లింలు ముఖ్యంగా పేదలకు దానాలు, ఉపవాస దీక్షలు, నమాజులతో రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని మాగుంట ఆకాంక్షించారు.

## ముస్లీం సమాజానికి రంజాన్ శుభాకాంక్షలు: షేక్ రియాజ్



ఒంగోలు, మేజర్‌న్యూస్: రంజాన్ పండుగను ముస్లీం సమాజం ఆనందంగా జరుపుకోవాలని జనసేన ఉమ్మడి ప్రకాశం జిల్లా అధ్యక్షులు షేక్ రియాజ్ ఆకాంక్షించారు. పవిత్ర రంజాన్ మాసంలో ముస్లింలు చేసే కఠోర ఉపవాస దీక్షలు, నమాజులతో శరీరాన్ని శుష్కింపచేయడం వలన అరిషడ్వర్గాలు నశించి ప్రశాంతత, ఆధ్యాత్మికత, మత సామరస్యం, సోదరభావం, దానగుణం, సహనం, సత్య ప్రవర్తన పెంపొందుతాయి. ఈ మాసంలో స్వచ్ఛమైన మనస్సుతో అల్లా దయ, కరుణకు ప్రార్ధనలు చేయడం, చేసిన పాపాలకు క్షమాపణ కోరడం, నరకం నుండి విముక్తి పొందుటకు అల్లాను ప్రార్థించడం వలన అల్లా విముక్తి కల్పిస్తారు. జిల్లాలోని ముస్లింలు ముఖ్యంగా పేదలకు దానాలు, ఉపవాస దీక్షలు, నమాజులతో రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని షేక్ రియాజ్ ఆకాంక్షించారు.







# జోరుగా టిడిపిలోకి వలసలు

**సైకిల్ ఎక్కుతున్న వైసిపి క్యాడర్**
**దామచర్ల, మాగుంట సమక్షంలో టిడిపి తీర్థం**

ఒంగోలు, మేజర్‌న్యూస్ :ఎన్నికలు సమీపిస్తున్న వేళ తెలుగు దేశం పార్టీలోకి జోరుగా వలసలు సాగుతున్నాయి. నియోజకవర్గ పరిధిలోని అన్నీ ప్రాంతాల్లో వైసిపి క్యాడర్ సైకిల్ ఎక్కుతున్నారు. ఎన్డీయే కూటమి ఒంగోలు అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులురెడ్డి సమక్షంలో పార్టీ తీర్థం పుచ్చుకుంటున్నారు. వారికి పార్టీ కండువా కప్పి అభ్యర్థులు సాదర స్వాగతం పలుకుతున్నారు.

**10వ డివిజన్‌లో...**

ఒంగోలు నగరంలోని దామచర్ల జనార్దన్ నివాసం నందు 10వ డివిజన్ అగ్రహారంకు చెందిన వైసీపీ నాయకులు మాజీ సర్పంచ్ భత్తుల రామ చంద్రయ్య, అడపాళ్ల శ్రీను, ఉంగరాల ప్రశాంత్, కాట సాయి, తోటకూర శ్రీకాంత్, రావూరి వెంకటేశ్వర్లులు టిడిపిలోకి చేరారు. దామచర్ల జనార్దన్ సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు 20 కుటుంబాల కు పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు.

**పిన్నివారిపాలెం గ్రామంలో...**

కొత్తపట్నం మండలం పిన్నివారిపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు అంగా బుజ్జింగరావు, పిన్ని రత్తయ్య, పిన్ని నాగరాజు, అంగా సుబ్బారావు పెద్దశింగు శివాజీలు టిడిపిలోకి చేరారు. వారితో పాటు సుమారుగా 35 మందికి అభ్యర్థి దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు.

**వజ్జిరెడ్డిపాలెం పంచాయితీలో...**

కొత్తపట్నం మండలం వజ్జిరెడ్డిపాళెం పంచాయతీ లోని పట్టప్పుపాలెం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు కోమూరి వంశీ, కోమూరి అశోక్, కాటం అశోక్, కోడూరి అర్జున్, కోమూరి విష్ణు, వాయల వడివేలు టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు సుమారుగా 25 మందికి దామచర్ల జనార్ధన్ పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు.

ఈ కార్యక్రమంలో 10వ డివిజన్ నాయకులు, కొత్తపట్నం మండల నాయకులు పాల్గొన్నారు.

**37వ డివిజన్‌లో....**

ఒంగోలు నగరంలోని 37వ డివిజన్ నందు నందు 37వ డివిజన్‌కు చెందిన వైసీపీ కార్పొరేటర్ చెన్నూపాటి వేణుగోపాల్ వారి సోదరులు చెన్నూపాటి వరప్రసాద్, చెన్నూపాటి హరిబాబు, చెన్నూపాటి శ్రీనివాస్‌లు టిడిపిలోకి వచ్చారు. ఎన్డీయే కూటమి అసెంబ్లీ అభ్యర్థి దామచర్ల జనార్ధన్, ఎంపి అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి సమక్షంలో టిడిపి తీర్థం పుచ్చుకున్నారు. వారితో పాటు వారి అనుచరులు, కుటుంబ సభ్యులు సుమారుగా 200 మంది వైసిపిని వీడి టిడిపిలోకి వచ్చారు. వారికి పార్టీ కండువా కప్పి సాదర స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో నగర, డివిజన్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అర్హులందరూ ఓటు హక్కును వినియోగించుకోవాలి :కలెక్టర్





సంతనూతలపాడు, మేజర్‌న్యూస్ : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమిషన్ నిబంధనల మేరకు జిల్లాలోని ప్రతి ఓటరు తమ ఓటు హక్కును వినియోగించుకునేలా జిల్లావ్యాప్తంగా అవగాహహన కార్యక్రమాలను విస్తృతంగా చేపడుతున్నట్లు కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి ఏ.ఎస్ దినేష్ కుమార్ పేర్కొన్నారు. బుధవారం సాయంత్రం సంతనూతలపాడు నియోజకవర్గం చీమకుర్తి మండల కేంద్రంలో ఏ.పి. మైన్స్ డెవలప్మెంట్ కార్పొరేషన్ వారి లీజు ప్రాంతంలో ఓటు హక్కు వినియోగంపై కార్మికులకు ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమంలో కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి దినేష్‌కుమార్, జాయింట్ కలెక్టరు, సంతనూతలపాడు నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి ఆర్. గోపాల కృష్ణతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జిల్లాలో త్వరలో జరగనున్న పార్లమెంట్, అసెంబ్లీ నియోజకవర్గాల ఎన్నికల సందర్భంగా జిల్లాలోని ప్రతి ఒక్క ఓటరు తమ ఓటు హక్కును వినియోగించు కునేలా స్వీప్ కార్యక్రమం ద్వారా విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. సంతనూతలపాడు నియోజకవర్గ పరిధిలోని చీమకుర్తి పరిసర ప్రాంతాలలో ఉన్న గ్రానైట్ పరిశ్రమలలో తమిళ నాడు, జార్ఖండ్, బీహార్, రాజస్తాన్, తదితర రాష్ట్రాలకు చెందిన సుమారు 12వేల మంది కార్మికులు పనిచేస్తున్నా రని, వీరికి ఓటు హక్కు ప్రాధాన్యత తెలుపుతూ ఓటు హక్కు వినియోగంపై పరిశ్రమలశాఖ అధికారులు పరిశ్రమల యాజమాన్యాలతో సమన్వయం చేసుకొని అవగాహన కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు కలెక్టరు తెలిపారు. ఎన్నికల కమిషన్ ఆదేశాల ప్రకారం జిల్లాలోని ఆని పరిశ్రమల ప్రాంతాలలో పని చేస్తున్న కార్మికులకు ఓటు అవగాహన కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా కార్మికులతో ఓటు హక్కును వినియోగించుకునేలా వారి మాతృభాషలో ప్రతిజ్ఞ చేయించారు. 'స్వీప్ ప్రకాశం' అక్షరాల రూపంలో కార్మికులు కూర్చుని తాము కచ్చితంగా ఓటు వేస్తామని ప్రతిజ్ఞ చేశారు. ఈ కార్యక్రమంలో గనుల శాఖ డిప్యూటి డైరెక్టరు జగన్నాధరావు, స్వీప్ కార్యక్రమ నోడల్ అధికారి రవి, శ్రీమతి జ్యోతి, వెంకటేశ్వర రావు, ఇతర అధికారులు, తదితరులు పాల్గొన్నారు. అనంతరం చీమకుర్తి మున్సిపల్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సాధారణ ఎన్నికల రిటర్నింగ్ అధికారి కార్యాలయాన్ని కూడా కలెక్టర్ సందర్శించారు. వివిధ విభాగాల ఏర్పాటు, టోల్ ఫ్రీనెంబర్‌కు వస్తున్న ఫిర్యాదులను పరిష్కరిస్తున్న తీరుపై ఆయన ఆరా తీసి సంబంధిత రికార్డులను పరిశీలించారు.

## రోడ్డు ప్రమాదంలో ఉద్యోగులకు గాయాలు

**వెంకట రమణ వైద్యశాలలో క్షతగాత్రులను పరామర్శించిన జేసీ గోపాలకృష్ణ**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఎన్నికల విధులు నిర్వర్తిస్తూ మద్దిపాడులో రోడ్డు ప్రమాదానికి గురైె ఒంగోలులోని వెంకటరమణ నర్సింగ్ హోం నందు చికిత్స పొందుతున్న మద్దిపాడు మండలం, వెల్లంపల్లి, కొలచనకోట గ్రామాల విఆర్ఎలు సిహెచ్ వెంకటేశ్వర్లు, టి. నరసింహారావులను, వారి కుటుంబ సభ్యులను బుధవారం జాయింట్ కలెక్టర్ ఆర్. గోపాల క్రిష్ణ పరామర్శించి, వారి ఆరోగ్య పరిస్థితుల గురించి వైద్యులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ ఆసుపత్రి మేనేజ్మెంట్ వారితోను, ఆరోగ్య శ్రీ జిల్లా కో ఆర్డినేటర్‌తో ప్రత్యేకంగా మాట్లాడి మెరుగైన వైద్య చికిత్స అందించాలని సూచించారు. వీరు ఆరోగ్య పరిస్థితిపై ఆందోళన చెందాల్సిన అవసరం లేదని వైద్యులు జాయింట్ కలెక్టర్‌కు వివరించారు.

## శ్రీరామ్ హాస్పటిల్ వైద్య సేవలు భేష్

**జాళ్లపాలెం తిరునాళ్లలో**
**ఉచిత వైద్యశిబిరానికి విశేష స్పందన**
**400 మందికి పైగా ఉచిత వైద్య సేవలు, మందులు**




ఒంగోలు, మేజర్‌న్యూస్ : శ్రీరామ్ సూపర్ స్పెషాలిటీ వైద్య సేవలు భేష్ అనేలా ఉన్నాయి. కార్పొరేటర్ వైద్య సేవలు పేదలకు అందించాలనే ధృడ సంకల్పంతో వైద్యశాల అధినేత డాక్టర్ చాపల వంశీ కృష్ణ తీసుకుంటున్న కార్యక్రమాలకు ప్రజల నుండి విశేష స్పందన లభిస్తుంది. కొండేపి మండలం జాళ్లపాలెంలో వేంచేసి ఉన్న శ్రీ కొత్తపల్లి వీరబ్రహ్మయ్య స్వామి వారి తిరునాళ్ల సందర్భంగా తిరునాళ్లకు వచ్చు భక్తుల సౌకర్యార్థం ఒంగోలు శ్రీరామ్ హాస్పిటల్ ఆధ్వర్యంలో గుడి ఎదురుగా వున్న భక్తుల విశ్రాంత శాలలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రముఖ కీళ్ల మార్పిడి వైద్య నిపుణులు డాక్టర్ చాపల వంశీ కృష్ణ సహకారంతో నిన్న మంగళవారం ఉదయం నుండి ఈ రోజు బుధవారం ఉదయం వరకు పగలు, రాత్రి నిరంతరం జరిగిన ఈ ఉచిత వైద్య శిబిరంలో అన్ని రకాల ఎమర్జెన్సీ కేసులకు అనుభవజ్ఞులైన వైద్యులచే ప్రాథమిక వైద్యం అందించడం జరిగింది. షుగర్, బీపీ పరీక్షలు చేసి మందులు ఉచితంగా అందించడం జరిగింది.

400 మందికి పైగా భక్తులు సద్వినియోగం చేసుకున్న ఈ ఉచిత వైద్య శిబిరంలో జనరల్ వైద్య నిపుణులు డా. కొప్పోలు సౌమిత్ర, పల్లవ్, మేనేజర్ దాసరి సుధాకర్, హాస్పిటల్ సిబ్బంది రవి, నాగరాజు, స్వర్ణలత, కృష్ణ వేణి, సునీత, కోటేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు. స్వామి వారి భక్తుల సౌకర్యార్థం ఈ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించిన డా.చాపల వంశీ కృష్ణని, శ్రీరామ్ హాస్పిటల్ సిబ్బందిని ఆలయ ఈఓ కొండా రెడ్డి ప్రత్యేకంగా అభినందించారు.

## నేడు మాగుంట రాఘవరెడ్డి పర్యటన

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులు రెడ్డి తనయుడు మాగుంట రాఘవ రెడ్డి నేడు గురువారం జిల్లాలో పర్యటించనున్నారు. ఉదయం 11:30గంటలకు దర్శిలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో పమిడి రమేష్ జన్మదిన వేడుకల్లో, తెలుగుదేశం పార్టీలో చేరికలు కార్యక్రమంలో పాల్గొనుట, ఈ కార్యక్రమంలో దర్శి శాసనసభ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, పమిడి రమేష్, లలిత్ సాగర్‌లు పాల్గొంటారన్నారు. మధ్యాహ్నం 2గంటలకు దొనకొండ తెలుగుదేశం పార్టీలో చేరికల కార్యక్రమంలో పాల్గొనుట, దర్శి శాసనసభ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి, పమిడి రమేష్, లలిత్ సాగర్ పాల్గొంటారన్నారు. సాయంత్రం 4గంటలకు దొనకొండలో దర్శి శాసనసభ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మితో జరుగు ప్రచార కార్యక్రమంలో పాల్గొనుట, రాత్రి 8గంటలకు దొనకొండలో రాత్రి బస చేస్తానని -మాగుంట కార్యాలయం, ఒంగోలు ఒక ప్రకటనలో తెలిపారు.

## కేంద్ర బలగాలతో కవాతు

మర్రిపూడి, మేజర్ న్యూస్: మండల కేంద్రం మరిపూడి లో కేంద్ర బలగాలతో బుధవారం పోలీస్ కవాయత్ నిర్వహించారు, సార్వత్రిక ఎన్నికల దృశ్య ఈ కవాత్ ను ప్రధాన రహదారి గుండా నిర్వహించారు. అనంతరం ఎస్సై శివ బసవరాజు ఆధ్వర్యంలో వాహనాలను తనకి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామంలో ఎలాంటి వివాదాలు తావు లేకుండా శాంతియుతంగా మేలగాలన్నారు. ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలన్నారు. ప్రజలకు ఎన్నికల నియమాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎ ఎస్సై రవికుమార్ , సిబ్బంది పాల్గొన్నారు.



# జగన్ పాలనకు చరమగీతం పాడుదాం

**- అద్దంకి ఎమ్మెల్యే తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్**

**- ముప్పవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహించిన హర్షవర్ధన్**

పంగులూరు, మేజర్ న్యూస్: రాబోయే ఎన్నికల్లో జగన్మోహన్ రెడ్డి పాలనకు ప్రజలు చమరగీతం పాడబోతున్నారన్నారని అద్దంకి శాసనసభ్యులు గొట్టిపాటి రవికుమార్ తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ అన్నారు. మండలంలోని ముప్పవరం గ్రామంలో బుధవారం పర్యటించిన ఉమ్మడి కూటమి అద్దంకి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్ తనయుడు



గొట్టిపాటి హర్షవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఉదయాన్నే రైతులు, గ్రామ ప్రజలతో కలిసి మాట్లాడుతూ ఓట్లను అభ్యర్థించారు.అనంతరం స్థానిక టీ-దుకాణం వద్ద టీ తాగుతూ గ్రామస్థులతో సమావేశమయ్యారు. తెదేపా అధికారంలోకి రాగానే గ్రామంలోని సమస్యలను పరిష్కరించేందుకు కృషి చేస్తామని చెప్పారు,వచ్చే



నెల మే13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.కూటమి అభ్యర్థుల గెలుపునకు టిడిపి -జనసేన-బిజెపి నాయకులు, కార్యకర్తలు,అభిమానులు కృషి చేయాలని అన్నారు. సూపర్ సిక్స్ పథకాలను ఇంటింటికి వెళ్లి వివరించాలని హర్షవర్ధన్ కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెలుగుదేశంపార్టీ నాయకులు రావూరి రమేష్ , కుక్కపల్లి ఏడుకొండలు, చింతల సహదేవుడు, గరిమిడి జగన్మోహన్రావు, అమర్తపూడి చిన్న, తెలగ తోటి రాధాకృష్ణ మూర్తి, బాచిన చౌదరి బాబు, పలు గ్రామాల నాయకులు , పార్టీ అనుబంధ విభాగాల నేతలు పాల్గొన్నారు.

# బీసీల అభ్యున్నతే నా లక్ష్యం :ఎమ్మెల్యే ఏలూరి





ఒంగోలు, మేజర్‌న్యూస్: బీసీల అభ్యున్నతి లక్ష్యంగా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీ బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు అన్నారు. బుధవారం రాత్రి వలపర్ల గ్రామంలో జయహొ బిసి సదస్సుకు ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ తో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వలపర్ల గ్రామంలోని అన్ని సమస్యలను పరిష్కరించి అభివృద్ధిలో అగ్రగామిగా నిలుపుతానన్నారు. వలపర్ల అభ్యున్నతికి గత తెలుగుదేశం ప్రభుత్వం హయాంలో విశేష కృషి చేశామని ప్రభుత్వం మారడంతో మిగిలిన పనులు చేయలేక పోయామన్నారు. అధికారంలోకి వచ్చిన వైసీపీ ఒక పని కూడా చేయలేదని ఆయన పేర్కొన్నారు. వలపర్ల ఆంజనేయస్వామి దేవాలయాన్ని కోటప్పకొండ దేవాలయంలా అభివృద్ధి చేస్తానన్నారు. గ్రామంలో ప్రతి సమస్యను పరిష్కరించే బాధ్యత తనదేనన్నారు. తాను లోకల్ అని అభివృద్ధి చేసింది తానేనని చేసేది కూడా తానేనని ఆయన పేర్కొన్నారు. ప్రతి ఒక్కరూ ఆలోచించి ఓటు వేసే ముందు నిర్ణయం తీసుకోవాలన్నారు. చదువుకున్న వ్యక్తి ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ అని, అవతల వ్యక్తి గురించి తాను చెప్పనక్కర లేదన్నారు. ప్రజల సంక్షేమం అభివృద్ధి కోసం తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలోకి రావాలన్నారు. ఎంపీ అభ్యర్థి కృష్ణ ప్రసాద్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతోనే సమగ్ర అభివృద్ధి సాధ్యమన్నారు. విశేష అనుభవం ముందుచూపు కలిగిన చంద్రబాబుతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందన్నారు. కార్యక్రమంలో బి సి నేతలు వెంకట్రావు శ్రీనివాస్ సింగయ్య వెంకటేశ్వర్లు, బుల్లోడు, రాంబాబు, శ్రీను బషీర్ ఆదినారాయణ, రంగయ్య, పాల్గొన్నారు.

## అమ్ముడుపోయిన వారిని దళితవాడలోకి రానీయకండి: జోగి రాజా



బాపట్ల టౌన్, మేజర్ న్యూస్: మాలల పంతం - వైసీపీ అంతం అనే నినాదంతో టిడిపికి అమ్ముడు పోయి దళితవాడలోకి వస్తున్న దళిత దళారులను తరిమికొట్టండి అలాగే వారి ప్యాకేజీ మాటలను తెలివిగా తిప్పికొట్టండి ఆ దళిత దళారులు మీ గ్రామాల్లోకి వస్తే వారిని ఈ క్రింది ప్రశ్నలు అడగండి అని పిలుపునిచ్చారు జోగి రాజా. చంద్రబాబు నాయుడు అమరావతిలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ స్మృతి వనం కడతానని కట్టకుండా మోసం చేసినందుకు, గత ప్రభుత్వం హయాంలో జన్మభూమి కమిటీలను పెట్టి లంచాలు ఇచ్చిన కొంత మందికే ఎస్సీ కార్పొరేషన్ లోన్లు ఇచ్చి మిగతా వారికి ఇవ్వకుండా అన్యాయం చేసినందుకు, అమరావతి రాజధానిలో ఎస్సీ ఎస్టీ లకు సంబంధించిన సుమారు 50 వేల ఎకరాల అసైన్డ్ భూములను కాజేసి తన వర్గం వారికి అప్పనంగా కట్టబెట్టినందుకు, ఒక ముఖ్యమంత్రి హోదాలో ఉండి ఎస్సీల్లో ఎవరైనా పుట్టాలని కోరుకుంటారా అన్నందుకు, తన ప్రభుత్వం హయాంలో చింతమనేని ప్రభాకర్ అనేవాడు ముండా కొడకల్లారా మీరు ఎస్సీలు రా మీకెందుకురా రాజకీయాలు అన్నందుకు, మంత్రిగా పనిచేసిన ఆదినారాయణ రెడ్డి అనేవాడు ఎస్సీలు శుభ్రంగా ఉండరు అన్నందుకు,అమరావతి రాజధాని ప్రాంతంలో ఎస్సీ ఎస్టీలకు ఇళ్ల స్థలాలు ఇస్తే ఆ ప్రాంతమంతా మురికి కుపాలుగా మారుతాయి అని మరియు డెమోగ్రాఫికల్ ఇంబ్యాలెన్స్ వస్తుంది కనుక ఎస్సీ ఎస్టీలకు అమరావతి రాజధాని ప్రాంతంలో ఎట్టి పరిస్థితుల్లో ఇళ్ల స్థలాలు ఇవ్వకూడదు అని చంద్రబాబు నాయుడు కోర్టు కెళ్లి ఎస్సీ ఎస్టీలకు ఇళ్ల స్థలాలు ఇవ్వకుండా ఆపినందుకు, తన హయాంలో ఎస్సీలు సాగు చేసుకునే అసైన్డ్ భూములను మరియు పోరంబోకు భూములను దౌర్జన్యంగా లాక్కొని నీరు చెట్టు ప్రోగ్రాం కింద ఇంకుడు గుంతలు తవ్వి ఎస్సీ ఎస్టీ లకు అన్యాయం చేసినందుకు ఈ మాల సంఘ నాయకులు చంద్రబాబు నాయుడుని గెలిపిస్తారా మీ గ్రామాలకు ఆ టిడిపి దళిత దళారులు వచ్చినప్పుడు పై ప్రశ్నలు అడిగి వారిని తరిమికొట్టాలని దళిత సోదరులకి విజ్ఞప్తి చేశారు.

## భారత చైతన్య యువజన పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా రావెళ్ల భాగ్యలక్ష్మి

ఒంగోలు, మేజర్‌న్యూస్ : భారత చైతన్య యువజన పార్టీ మార్కాపురం ఎమ్మెల్యే అభ్యర్థిగా రావెళ్ల భాగ్యలక్ష్మిని జాతీయ అధ్యక్షులు రామచంద్ర యాదవ్ ప్రకటించారు. ఈ సందర్భంగా భాగ్యలక్ష్మికి బీసీవై పార్టీ రాష్ట్ర సమన్వయ సారధి మిరియం శ్రీనివాసులు ఒక ప్రకటనలో హర్షం వ్యక్తం చేశారు. రానున్న ఎన్నికల్లో భాగ్యలక్ష్మిని అధిక మెజార్టీతో గెపిలించాలని తెలిపారు. సామాజిక న్యాయంలో భాగంగా 32 మంది ఎమ్మెల్యే అభ్యర్థులను మొదటి విడతగా ప్రకటించిన రామచంద్ర యాదవ్‌కి ధన్యవాదాలు తెలియజేశారు. స్వాతంత్రం వచ్చి 77 సంవత్సరాలు గడుస్తున్న



అత్యధిక జనాభా గలిగిన బీసీ కులాలు అన్ని రాజకీయ పార్టీలకు ఓటు బ్యాంకుగా ఉన్నారే తప్ప రాజ్యాధికారం కొరకు నేటికీ ప్రయత్నం చేయకపోవడం శోచనీయం అని అన్నారు. ఇది గమనించిన రామచంద్ర యాదవ్ బీసీలకు రాజ్యాధికారం సాధించడమే ఏకైక మార్గమని, బీసీవై పార్టీని స్థాపించి ప్రస్తుత రాజకీయ పార్టీలకు వణుకు పుట్టించాలనేటువంటి ఉద్దేశంతో ముఖ్యమంత్రి పీఠమే బీసీలు ఆకాంక్షగా ఉండాలని బహుజనులను చైతన్య పరుస్తూ రాజకీయ సునామీని సృష్టించాలని, ప్రయత్నం చేస్తున్న రామచంద్ర యాదవ్ ధైర్య సాహసాలు ఎంతో గొప్పగా ఉన్నాయని తెలిపారు. రానున్న ఎన్నికల్లో బీసీవై పార్టీ కీలకం కానున్నదని తెలిపారు.

## భారీ ర్యాలీతో దర్శికి గరికపాటి

**- కూటమి అభ్యర్థి విజయం కృషి చేద్దాం**

**- వై.సి.పి అరాచక పాలనకు చరమ గీతం పాడాలి**





దర్శి, మేజర్‌న్యూస్: నియోజకవర్గం జనసేన ఇంచార్జ్‌గా నియమితులు అయిన తర్వాత భారీ ర్యాలీ తో గరికపాటి వెంకట్ దర్శికి చేరు కున్నారు. ముండ్లమూరు మండలం లోని వేంపాడులోని తన ఇంటి వద్ద నుండి భారీ ర్యాలీతో బయలు దేరారు. వందలాది వాహనాలతో ర్యాలీగా బయలు దేరారు. పులిపాడు శివాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం దర్శి జనసేన పార్టీ కార్యాలయంలో కార్యకర్తలతో ఆత్మీయ సమావేశం నిర్వహించారు. ఎన్.డీ.ఎ కూటమి అభ్యర్థి డాక్టర్ గొట్టిపాటి లక్ష్మి గెలుపుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని కోరారు. లక్ష్మిని గెలిపించి జనసేన అధినేత పవన్ కళ్యాణ్, చంద్రబాబుకి గిఫ్ట్‌గా ఇద్దామన్నారు. వైసీపీ అరాచక పాలనకు చరమ గీతం పాడాలని కోరారు. తన మీద ఎంతో నమ్మకంతో దర్శి జనసేన ఇంచార్జ్ ఇచ్చినందుకు పవన్ కళ్యాణ్, చిరంజీవి, నాదెండ్ల మనోహర్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

## ప్రజలకు పవిత్ర రంజాన్ శుభాకాంక్షలు

**- షేక్ బుజ్జి, పఠాన్ మహబూబ్, గౌస్ బాషా**





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా మండల ప్రజలకు ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు వైసీపీ మైనార్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి షేక్ బుజ్జి(సర్పంచ్), మండల కోఅప్షన్ సభ్యుడు పఠాన్ మహబూబ్, హ్యూమన్ రైట్స్ డాక్టర్ షేక్ గౌస్ బాషా ఒకప్రకటనలో తెలిపారు. ముస్లింలు అత్యంత పవిత్రంగా భావించి నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టి పవిత్ర రంజాన్ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ప్రతిఒక్కరూ అల్లాదీవెనలు కలిగి ఉండాలని కోరుకుంటూ రంజాన్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బుజ్జి, మహబూబ్, గౌస్ తెలిపారు.

## సార్వత్రిక ఎన్నికలు సజావుగా నిర్వహించాలి జాన్ ఇర్విన్



కనిగిరి, మేజర్‌న్యూస్: మే 13న జరిగే సార్వత్రిక ఎన్నికలలో ఎటువంటి లోటుపాట్లు లేకుండా సజావుగా నిర్వహించాలని కనిగిరి ఎన్నికల అధికారి పాలపర్తి జాన్ ఇర్విన్ అన్నారు. స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈవిఎంల వినియోగంపై ఎన్నికల నిర్వహణ అధికారులు, సెక్టార్ అధికారులకు బుధవారం శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఎన్నికల విధులలో పాల్గొనే ప్రతి ఒక్కరూ బాధ్యతగా ప్రత్యేక చొరవతో పనిచేయాలని సూచించారు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ యంత్రాలు (ఈవిఎం) వినియోగం, పనితీరు ,వివి ఫ్యాట్ లపై శిక్షణ ఇచ్చి అవగాహన కల్పించారు. ఎన్నికలు జరిగే పోలింగ్ రోజున ఈవిఎంలలో ఎలాంటి సాంకేతిక అవరోధాలు తలెత్తకుండా ఉండేలా చూసుకోవాలన్నారు. వాటి నిర్వహణ బాధ్యత సెక్టార్ అధికారులదేనని తెలిపారు. వీటికి సంబందించి పలు సూచనలు సలహాలు ఇచ్చారు. ఈ కార్యక్రమంలో సెక్టార్ అధికారులు, తహసీల్దార్లు పాల్గొన్నారు.

## ప్రజలకు రంజాన్ ఆశుభాకాంక్షలు



సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: మండల ప్రజలకు ముస్లింసోదరులకు పవిత్ర రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు కోవి లంపాడు పంచాయతీ ప్రముఖులు షేక్ బడేనాయబ్ రసూల్(చంద్ర పూర్)ఒక ప్రకటలో తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ము స్లింలు అత్యంత పవిత్రంగా ఉపవాస దీక్షలు చేసి ఘనం గా జరుపుకునే పవిత్ర రంజాన్ పండుగను ఆనందంగా జరుపుకోవాలని అల్లాదీవెనలతో సంతోషం గా ఉండాలని కోరుకుంటూ పవిత్ర రంజాన్ పండుగ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు బడే నాయబ్ రసూల్ అన్నారు.

## రంజాన్ ఆశుభాకాంక్షలు

**- సర్పంచ్ తాతపూడి సురేఆష్ బాబు**



వెలిగండ్ల, మేజర్‌న్యూస్: గురువారం రంజాన్ పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లా, వెలిగండ్ల మండల ముస్లిం సోదరులకు కనిగిరి నియోజకవర్గం అధ్యక్షుడు వెలిగండ్ల సర్పంచ్ తాతపూడి సురేష్ బాబు రంజాన్ శుభాకాంక్షలు తెలిపారు. ముస్లిం సోదరుల భక్తి శ్రద్ధలకు ప్రతీక రంజాన్ పవిత్ర మాసమని ఆయన అన్నారు. ఆధ్యాత్మికతతో చేసే ఏ పని అయినా మనసుకు సంతోషాన్ని ఇస్తుందని అదే ఆధ్యాత్మికతతో ప్రజాసేవ కూడా చేయటం ప్రతి ఒక్కరు అలవర్చుకోవాలన్నారు. ముస్లిం సోదరులందరూ రంజాన్ పండుగను సుఖ సంతోషాలతో జరుపుకోవాలని జడ్పిటిసి గుంటక తిరుపతిరెడ్డి ఆకాంక్షించారు. రంజాన్ మాస ఉపవాస దీక్షలను ముగించుకొని ఈద్ ఉల్ పితర్ వేడుకను జరుపుకుంటున్న సందర్భంగా రంజాన్ ముబారక్ అల్లా మీ జీవితంలో ఆనందాలు నింపాలని కోరుకున్నారు.

# బసవన్న పాలెంలో బిఎన్ ఎన్నికల ప్రచారం



మద్దిపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని బసవన్న పాలెం గ్రామంలో బాబు షూరిటీ భవిష్యత్తు గ్యారంటీ కార్యక్రమం జరిగింది. ముఖ్య అతిథిగా తెలుగుదేశం పార్టీ శాసనసభ అభ్యర్థి బిఎన్ విజయ్ కుమార్ హాజరయ్యారు, వృద్ధులకి పెన్షన్ రూ.4వేలుకి పెంచి,పెంచిన పెన్షన్ ఏప్రిల్ నెల నుండి కలిపి ఒక్కసారిగా జూన్ నెలలో రూ.7వేలు అందిస్తామని తెలియపరిచారు. వికలాంగులకు రూ.6వేలు పెన్షన్, వాలంటీర్లకు 10 వేల రూపాయలు జీతం తెలుగుదేశం ధ్యేయం. నిత్యావసరాల ధరల నియంత్రణ, విద్యుత్ ధరల సవరణ, అభివృద్ధి-సంక్షేమం రెండింటిని సమానంగా పరుగులెత్తిస్తామని విజయ్ కుమార్ తెలియజేశారు. పారిశ్రామిక అభివృద్ధి ద్వారా నిరుద్యోగులకు ఉద్యోగ భద్రత కల్పిస్తామని తెలియజేశారు. చంద్రన్న బీమా 10 లక్షలకి పెంచడం ద్వారా ప్రతి పేద కుటుంబానికి అండగా ఉంటామని చెప్పారు. గుండ్లకమ్మ ప్రాజెక్టు పూర్తి చేసి పంటలకు సకాలంలో నీరు అందజేసి రైతులను ఆదుకుంటామని తెలియజేశారు. పంటలకు గిట్టుబాటు ధరలు కల్పిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు మండవ జయంత్ బాబు, మాజీ ఏఎంసీ చైర్మన్ మండవ రంగారావు, అడకా స్వాములు, జనసేన మండల పార్టీ అధ్యక్షులు నున్నా బాలసుబ్రమణ్యం, ఆర్ల రామాంజనేయులు, మండల ఎస్సీ సెల్ రెబ్బవరపు ప్రభాకర్, మండవ గోవిందరాజులు, అబ్బూరి శేషగిరి, శివరాం, మండవ గోపీచంద్ తదితరులు పాల్గొన్నారు.

# నేతన్నల ఆత్మహత్యలకు ప్రభుత్వ విధానాలే కారణం



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: రాష్ట్రంలో జరుగుతున్న చేనేత కార్మికుల ఆత్మహత్యలకు కేంద్ర ప్రభుత్వ రహస్య విధానాలే కారణమని ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి గొట్టుముక్కల బాలాజీ మండిపడ్డారు. భట్టిప్రోలు లోని ఏఐటీయూసీ కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ పాలక ప్రభుత్వాలు చేనేతపట్ల అవలంబిస్తున్న విధానాల ఫలితంగా పరిశ్రమ రోజు రోజుకు సంక్షోభంలో కూరుకు పోతుండడంతో కార్మికులకు ఉపాధి కరువై అప్పుల ఊబి లో కూరుకు పోతూ ఆత్మహత్యలకు బలవుతున్నారని ఆయన ఆవేదన చెందారు.గత మూడు రోజులుగా రాయలసీమ జిల్లాల్లో ఇద్దరు చేనేత కార్మికులు ఆత్మహత్యలకు గురైన సంఘటన బాధాకరంగ ఉందన్నారు. అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన చేనేత కార్మికుడు జి మల్లికార్జున(42),అనంతపురం జిల్లా కేసపల్లి నాగానంద(44)లు అప్పులు తీర్చే మార్గం లేక ఆత్మాభిమానాన్ని చంపుకోలేక ఆత్మహత్య చేసుకున్నారని బాలాజీ తెలిపారు. కేంద్రంలో బిజెపి అధికారంలోకి వచ్చిన తర్వాత గతంలో ఎన్నడూ లేని విధంగా వివిధ పన్నుల పేరుతో చేనేతపై 47 శాతం జిఎస్టిని విధించి చేనేతను నాశనం చేసేందుకు కంకణం కట్టుకుందని బాలాజీ ఆరోపించారు. ఆత్మహత్యలు చేసుకున్న చేనేత కార్మికుల కుటుంబాలకు రూ 50 లక్షల చొప్పున ఎక్స్గ్రేషియా అందించాలని ఆయన డిమాండ్ చేశారు.కేంద్ర ప్రభుత్వం చేనేత పై విధించిన జీఎస్టీ ని రద్దుచేసి చేనేత పరిశ్రమకు కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు చర్యలు చేపట్టడంతో పాటు చేనేత కార్మికుల సంక్షేమ పథకాలన్నీ పునరుద్ధరించి చేనేత కార్మికులను ఆకలి చావులు,ఆత్మహత్యల నుండి రక్షించాలని డిమాండ్ చేశారు.ఈ సమావేశంలో ఆంధ్రప్రదేశ్ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర సమితి సభ్యులు కొడాలి రామకోటేశ్వరరావు,జి లక్ష్మి,కే.వీర మోహన రావు తదితరులు పాల్గొన్నారు.

## టీడీపీ ప్రభుత్వం తోనే మహిళా సంక్షేమం



వేమూరు(భట్టిప్రోలు),మేజర్ న్యూస్: మహిళా సాధికారతకు పాటుపడింది చంద్రబాబు నాయుడు అని తెలుగుదేశం ప్రభుత్వంలో మహిళలకు పెద్దపీట వేస్తారని ఉమ్మడి కూటమి అభ్యర్థి నక్కా ఆనందబాబు తెలియజేశారు. ఎన్నికల ప్రచారంలో భాగంగా బుధవారం మండలంలోని వరాహపురం,కుచ్చళ్ళపాడు గ్రామాలలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళా సాధికారతే ధ్యేయంగా రాబోయే తెలుగుదేశం ఉమ్మడి ప్రభుత్వంలో మహిళా శక్తి పథకం ద్వారా అనేక మేలు చేసే కార్యక్రమాలు రూపొందించారని గుర్తు చేశారు. జగన్ ప్రభుత్వంలో ఆంధ్రప్రదేశ్ అరాచక రాష్ట్రం గా తయారైందని గాడి దప్పిన పాలన సరైన గాడిలో పెట్టేందుకు తెలుగుదేశం పార్టీని రాబోయే ఎన్నికల్లో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఆఆయనతోపాటు పార్టీ నాయకులు జొన్నలగడ్డ విజయబాబు,వేమూరు మురళీకృష్ణ,జనసేన సమన్వయకర్త ఉసా రాజేష్,సోమరవుతు అనురాధ,కుచ్చళ్ళపాడు సర్పంచ్ గాజుల వెంకటసుబ్బయ్య,మాజీ సర్పంచ్ తాడికొండ సుధీర్ బాబు, రమేష్,యల్లమాటి రాజేంద్ర,గ్రామ సర్పంచి యల్లమాటి సుజాత, యల్లమాటి రాజు,పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పేద ప్రజలకు జగదీష్ భోజన ప్యాకెట్లు పంపిణీ



ఒంగోలు, మేజర్‌న్యూస్: రంజాన్ పండగ సందర్భంగా విద్యార్థి యువజన సంఘాల ఉద్యమ నేత ఒంగోలు ఎంపీ అభ్యర్థి రాయపాటి జగదీష్ ఆధ్వర్యంలో రంజాన్ పండగ సందర్భంగా పేద ప్రజలకి భోజనం అందిస్తున్న రాయపాటి జగదీష్ ఒంగోలులోని రిమ్స్, ఇతర ప్రాంతాల్లో ఉన్న పేదలకి భోజనం పంపిణీ చేసిన రాయపర్తి జగదీష్ రంజాన్ పండగంటే పేదలకి సహాయం చేయటానికి జరుగుతున్న అతిపెద్ద ముస్లింస్ పండగ రంజాన్ పండుగ సందర్భంగా ముస్లిలందరికీ మనవి కొన్ని రాజకీయ పార్టీలు ఇఫ్తార్ విందులతో మైనార్టీలను మోసం చేయాలని చూస్తున్నాయి. పార్లమెంట్లో ప్రకాశం జిల్లా ముస్లిం మైనార్టీ మే మోసం చేయటానికి సిద్ధంగా ఉన్నాయని సిఏఏ గురించి పార్లమెంట్లో మాట్లాడటం కూడా చేతకాని ఎంపీలను ఇప్పుడు దాకా ఎన్నుకున్నారని ఎన్ఆర్సిని రద్దు చేయాలని గురించి పోరాటం చేసిన రాయపాటి జగదీష్‌కి అండగా ఉండి గెలిపించాలని ముస్లింలకు రాయపాటి జగదీష్ విన్నవించుకున్నారు.

## దేశాయిపేట ప్రచారంలో టీడీపీ శ్రేణులు



వేటపాలెం, మేజర్‌న్యూస్: మండలంలోని దేశాయిపేట పంచాయతీ విఘ్నేశ్వర కాలనీ శారదా కాలనీ లోహియాపురం యానాది సంఘం నందు గ్రామ పెద్దలని, ప్రజలని కలిసిన చీరాల ఎన్డీఏ ఎమ్మెల్యే అభ్యర్థి మద్దులూరి మాలకొండయ్య తనయుడు యువ నాయకులు అమర్నాథ్ రానున్న ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని వారిని కోరారు. ఈ కార్యక్రమంలో చిన్నంశెట్టి దుర్గాప్రసాద్, నాసిక వీరభద్రయ్య, పిచ్చుక వెంకట సుబ్బారావు, గుత్తి సుబ్బారావు, అయ్యప్ప, శివారెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ రాజ్య స్థాపనకు సహకరించండి: కేంద్ర మాజీ మంత్రి జేడీ శీలం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్: పేద బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి స్వర్గీయ మాజీ ప్రధాని ఇందిరా గాంధీ నిర్వహించిన జాతీయ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఇందిరమ్మ రాజ్య స్థాపనకు ప్రతి ఒక్కరూ సహకరించాలని కేంద్ర మాజీ మంత్రి,మాజీ రాజ్యసభ సభ్యులు,బాపట్ల కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి జెడి శీలం కోరారు. బుధవారం మండల కేంద్రమైన భట్టిప్రోలు లో వేమూరు నియోజకవర్గ స్థాయి జాతీయ కాంగ్రెస్ పార్టీ విస్తృతస్థాయి సమావేశం రమాగుప్తా కళ్యాణమండపంలో వేమూరు నియోజకవర్గ ఇన్చార్జి తాడికొండ వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశంలో ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జెడి శీలం, వేమూరు అసెంబ్లీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న బూరగ సుబ్బారావు లు పాల్గొని ప్రసంగించారు. అధ్యక్షత వహించిన వెంకటేశ్వరరావు మాట్లాడుతూ పెద్దలు శీలం కేంద్ర మంత్రిగా చేస్తున్న సమయంలో బాపట్ల నియోజకవర్గ పరిధిలో 450 పైచిలుకు మంచినీటి అవసరార్థం ఆర్వోప్లాంట్లు స్థాపించారన్నారు.రానున్న ఎన్నికల నేపథ్యంలో పిసిసి అధ్యక్షురాలు వైయస్ షర్మిల రెడ్డి నేతృత్వంలో 175 నియోజకవర్గాల్లో అభ్యర్థులు పోటీ చేయనున్నారన్నారు.పార్టీ రూపొందించిన మేనిఫెస్టోను సభలో వినిపించారు.అనంతరం ప్రచార యాత్ర ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో భట్టిప్రోలు, వేమూరు, కొల్లూరు, అమృతలూరు,చుండూరు మండల పార్టీల అధ్యక్షులు నిజాంపట్నం ఏడుకొండలు,నల్లూరు గోపి,పెదపూడి ప్రభాకర్,బి సి సెల్ జిల్లా అధ్యక్షులు యార్లగడ్డ గోపి,జిల్లా ఎస్సీ సెల్ కార్యదర్శి బేతాళ వీరయ్య,చుండూరు రామారావు,దేవరపల్లి అంబేద్కర్,గౌస్ బేగ్,తాడిపర్తి ప్రసాద్ అధిక సంఖ్యలో కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వీఆర్ఏలకు గాయాలు



మద్దిపాడు, మేజర్‌న్యూస్: గుర్తు తెలియని వాహనం ఢీకొని ఇద్దరు విఆర్ఏలు గాయపడ్డారు. ఈ ఘటన మద్దిపాడు మండల పరిధి లోని గుండ్లపల్లి వద్ద బుధవారం చోటు చేసు కుంది. వివరాల్లోకి వెళితే కొలచనకోట గ్రామానికి చెందిన తేళ్ల నరసింహారావు, వెల్లంపల్లి గ్రామానికి చెందిన చల్లపల్లి వెంకటేశ్వర్లు వి.ఆర్.ఏలుగా విధులు నిర్వహిస్తున్నారు. వీరిద్దరు ఎలక్షన్ విధుల్లో భాగంగా గుండ్లపల్లి చెక్పోస్ట్ వద్ద నైట్ డ్యూటీ ముగించుకొని ఇంటికి వెళుతుండగా సిద్ధ గ్రానైట్ ఫ్యాక్టరీ పక్కన ఉన్న పెట్రోల్ బంకులో ఆయిల్ కొట్టించుకుని బయటికి వస్తున్న క్రమంలో గుర్తుతె లియని వాహనం వీరి ద్విచక్ర వాహనాన్ని ఢీకొట్టింది. దీంతో ఇద్దరు గాయపడ్డారు. వీరిని 108 వాహనం ద్వారా ఆస్పత్రికి తరలించారు. క్షతగాత్రులను జేసీ, తాసిల్దార్ పరామర్శించారు.

## అడ్వకేట్ శంకర్ ప్రసాద్ జన్మదిన వేడుకలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, ప్రముఖ అడ్వకేట్ తిరువీధుల శంకర్ ప్రసాద్ పుట్టినరోజు వేడుకలను నరాల శెట్టి ప్రకాష్ రావు ఆధ్వర్యంలో బాపట్ల పట్టణంలో ని శ్రీ కన్యకా పరమేశ్వరి కాంప్లెక్స్ నందు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణానికి చెందిన ప్రముఖులు నరాలశెట్టి వీర రాఘవయ్య, పర్వతరెడ్డి సుబ్బారావు, నున్న వెంకట రామారావు, ఉమ్మారెడ్డి ప్రసాద్, బండి శ్రీనివాసరావు, బండికళ్ళ బాబురావు, బిల్లూరి భావన్నారాయణ, రామ గోపాల్ తదితరులు యానాది హక్కుల పోరాట సమితి అధ్యక్షులు, ప్రముఖ అడ్వకేట్ తిరువీధుల శంకర్ ప్రసాద్ కు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ వారిని ఘనంగా సన్మానించారు.

## ప్రజలకు రంజాన్ శుభాకాంక్షలు





సి.ఎస్.పురం, మేజర్‌న్యూస్: అత్యంత పవిత్రమైన రంజాన్ పండుగ సందర్భంగా మండల ప్రజలకు ముస్లిం మైనారిటీ సోదరులకు రంజాన్ ఈద్ ముబారక్ శుభాకాంక్షలు తెలుపుతున్నట్లు జిల్లా తెలుగుయువత అధికార ప్రతినిధి షేక్ రజ్జాబ్ బాషా, కోవిలంపాడు గ్రామటిడిపి అధ్యక్షుడు షేక్ నాయబ్ రసూల్ ఒకప్రకటనలో తెలిపారు. ముస్లింలు అత్యంత పవిత్రం గా భావించి నెలరోజులపాటు ఉపవాస దీక్షలు చేపట్టి పవిత్ర రంజాన్ పండుగను ఆన ందోత్సాహాలతో జరుపు కోవాలని ప్రతిఒక్కరూ అల్లాదీ వెనలు కలిగి ఉండాలని కోరుకుంటూ రంజాన్ శుభాకాం క్షలు తెలుపుతున్నట్లు రజ్జాబ్, నాయబ్ రసూల్ తెలిపారు.

## గుడిలో ప్రత్యేక పూజలు



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం భీమా వారి పాలెం లోని కోదండ రామాలయంలో విశ్వహిం దుపరి షత్ సత్సంగ మహిళా ప్రముఖ్ బండ్రెడ్డి రజని ఆధ్వర్య ంలో సీతారాములా కల్యాణ గానామృతం, రాముని పాటలు పాడటం జరిగింది. తదనంతరం బండ్రెడ్డి రజని శ్రీరాముని యొ క్క విశిష్టత ఆయన జీవిత చరిత్ర చెప్పటం జరిగింది. విశ్వ హిందూ పరిషత్ సంస్థ యొక్క కార్యక్రమాలు గురించి సభ్యులకు వివరించారు.ఈ కార్యక్రమంలో మద్దుల వెంకటే శ్వరావు, ఆలూరి నాగరాజు, అంగళకుదురు నటరాజన్, గృ హలక్ష్మి, లలితా, కళ, మాలతి, వెంకటరమణ, లక్ష్మి, భక్తులు పాల్గొన్నారు.

# కందుల సమక్షంలో వైసీపీ నేతలు టీడీపీ తీర్థం

తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని తర్లుపాడు గ్రామంలో టిడిపి ఎమ్మెల్యే అభ్యర్థి కందుల నారాయణరెడ్డి సమక్షంలో వైసిపీ ముస్లిం మైనార్టీ నాయకులు, అలీసా పఠాన్. ఫిరోజ్ ఖాన్, షేక్ ఇమాంసా, షేక్. నన్నేసా, షేక్. రఫీ, షేక్. అప్రోజ్, సయ్యద్. రజాక్, షేక్. అస్లాం, అఫ్రీద్, అక్బర్, గుంటు. ఆశీర్వాదం, చింతం. శ్రీనివాసులు.మొత్తం 20 కుటుంబాలు వైసీపీని వీడి టిడిపి గూటికి చేరారు.పార్టీ కండువా కప్పి టిడిపిలోకి ఆహ్వానించిన మార్కాపురం మాజీ శాసనసభ్యులు కందుల. నారాయణరెడ్డి ఈ సందర్భంగా నారాయణరెడ్డి మాట్లాడుతూ స్వయంగా వైసీపీ నేతలు, కార్యకర్తలే జగన్ పాలనపై అసంతృప్తితో ఉన్నారని దీంతో వారంతా టీడీపీలో చేరిపోతున్నారు. అని ఒక్కొక్కరుగా నేతలు, కార్యకర్తలు దూరమవుతుండడంతో అధికార వైసీపీకి షాక్ మీద షాక్‌లు తగులుతున్నాయి అని ఈ మధ్య కాలంలో అయితే ఏకంగా కుటుంబాలతో సహా టీడీపీలో చేరుతున్నారు. ఈ మధ్య కాలంలో ఈ ఘటనలు ఎక్కువ అవుతుండడంతో అధికార వైసీపీకి ఊపిరి ఆడడం లేదని టిడిపి గెలుపు ఖాయం అని రాష్ట్రానికి పేద ప్రజలకి నిరుద్యోగులకి, వ్యాపారులకి, ఉద్యోగస్థులకి మంచిరోజులు రాబోతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మాజీ జడ్పీటిసి సభ్యులు రావి. భాషాపతి రెడ్డి, సహకార సంఘం సొసైటీ మాజీ ప్రెసిడెంట్ తిప్పిరెడ్డి. వెలుగొండ రెడ్డి, టిడిపి సీనియర్ నాయకులుకంచర్ల కాశయ్య, గ్రామ పార్టీ అధ్యక్షులు గౌతకట్ల. సుబ్బయ్య యాదవ్ , టీడీపీ యూత్ అధ్యక్షులు మేకల వెంకట్ యాదవ్, వాణిజ్య విభాగం సభ్యులు పుచ్చనూతలగోపినాథ్ చౌదరి,కాలంగి పెద్దశ్రీనివాసులు ఈర్ల పెద్ద కాశయ్య, గోసు వెంకటేశ్వర్లు, వెన్న వెంకట్రెడ్డి, టిడిపి నాయకులు ఈర్ల. వెంకటయ్య, కాలంగి. చిన్నశ్రీనివాసులు, ఖాసీంవాలి, టిడిపి వార్డ్ మెంబర్ గోసు నరసింహ షేక్. ఇమాంసా (చిన్న హెూమ్), కొందురు చిన్న కాశిరెడ్డి, కోలగొట్ల గంగాధర్ రెడ్డి, చింతగుంట్ల చిన్ని , మండలంలోని టిడిపి నాయకులు, కార్యకర్తలు, ముస్లిం మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.



# మాజీ ఎంపీపీ పోతు కొండారెడ్డి టీడీపీలో చేరిక



కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని లింగారెడ్డిపల్లికి చెందిన మాజీ ఎంపిపి పోతు కొండారెడ్డి టీడీపి ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి సమక్షంలో బుధవారం రాత్రి వైసీపిని వీడి టిడిపిలో చేరారు. అలాగే పోతు కొండారెడ్డితోపాటు లింగారెడ్డిపల్లి, కొత్తపల్లి గ్రామాలకు చెందిన 31 కుటుంబాలు వారు వైసీపి వీడి టీడీపిలో చేరారు. ఈ సందర్భంగా రచ్చబండ కార్యక్రమం నిర్వహించారు. మాజీ ఎంపిపి పోతు కొండారెడ్డి మాట్లాడుతూ ఉగ్ర నరసింహారెడ్డిని తాను ఎప్పుడూ ఎమ్మెల్యే గానే చూస్తానని మాజీ ఎమ్మెల్యేగా చూడలేదన్నారు. ఎమ్మెల్యేగా కనిగిరి ప్రాంత అభివృద్ధికి విశేష కృషి చేసారని తెలిపారు. కనిగిరి ప్రాంతం అన్ని విధాలా అభివృద్ధి చెందాలంటే ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి ని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఎమ్మెల్యే అభ్యర్థి ఉగ్ర నరసింహారెడ్డి మాట్లాడుతూ టీడీపి అధికారంలోకి వచ్చిన వెంటనే వెలిగొండ ప్రాజెక్టు, ట్రిపుల్ ఐటీ, నిమ్జ్, నడికుడి రైల్వే లైను, ఇంటింటికి త్రాగునీరు వంటి సమస్యలు పరిష్కరిస్తానని చెప్పారు. వైసీపి ఐదేళ్ల పాలనలో అరాచకాలు, అక్రమ కేసులు, దోపిడీ తప్పా అభివృద్ధి ఏమి జరగలేదని పేర్కొన్నారు. ఎమ్మెల్యేగా పనిచేసిన అనుభవం, ఈ ప్రాంత సమస్యలపై పూర్తి అవగాహన ఉందని తెలిపారు. సార్వత్రిక ఎన్నికల్లో సైకిల్ గుర్తుపై తనను గెలిపిస్తే అందరికి అందుబాటులో ఉండి ప్రజా సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని చెప్పారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు నంబుల వెంకటేశ్వర్లు, పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి, నాయకులు బేరి పుల్లారెడ్డి, కుందురు తిరుపతిరెడ్డి, బైరెడ్డి జయరామిరెడ్డి, ఉప్పలపాటి హరిబాబు, పాలపర్తి వెంకటేశ్వర్లు, యడవల్లి శ్రీనివాసులురెడ్డి తదితరులు ఉన్నారు.

## ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం

### - సంక్షేమ ప్రభుత్వాన్ని కొనసాగిద్దాం



గిద్దలూరు, మేజర్‌న్యూస్: గిద్దలూరు ఎమ్మెల్యే అభ్యర్థి కుందూరు నాగార్జునను గెలిపించాలని కోరుతూ గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులో ప్రచారం చేసిన ఎమ్మెల్యే అభ్యర్థి సతీమణి కల్పన రెడ్డి, సోదరి అరుణ ఘన స్వాగతం పలికిన వైసీపీ నాయకులు, కార్యకర్తలు రాబోయే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా నాగార్జునను, ఎంపీగా చెవిరెడ్డిని అత్యధిక మెజారిటీతో గెలిపించండి ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డితోనే రాష్ట్రానికి బంగారు భవిష్యత్తు ఉంటుందని, మే 13న జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాను గుర్తుకు ఓటేద్దాం- సంక్షేమ ప్రభుత్వాన్ని అందుకుందామని గిద్దలూరు నియోజకవర్గ వైఎస్సార్సీపీ అభ్యర్థి, ఎమ్మెల్యే కుందూరు నాగార్జున రెడ్డి సతీమణి కల్పన రెడ్డి, సోదరి అరుణ కోరారు. బుధవారం సాయంత్రం గిద్దలూరు మున్సిపాలిటీ పరిధిలోని 4వ వార్డులోని ప్రతి ఇంటింటికి తిరిగి గిద్దలూరు వైసీపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న కుందూరు నాగార్జున రెడ్డిని, ఎంపీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న చెవిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి వేయించి అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని వారు ఇరువురు అభ్యర్థించారు.

## మామయ్య గెలుపుకై అపురూప ప్రచారం



బాపట్ల టౌన్, మేజర్‌న్యూస్: బాపట్ల పట్టణం 22, 23 వ వార్డులలో వైఎస్ఆర్సిపి ఎమ్మెల్యే అభ్యర్థి కోన రఘుపతి కోడలు అపురూప ప్రచారంలో ప్రజలకు అభివాదం చేసుకుంటూ ఆప్యాయంగా పలకరిస్తూ రాబోయే ఎన్నికల్లో కోన రఘుపతిని ఎమ్మెల్యేగా నందిగం సురేష్ ఎంపీగా అత్యధిక మెజారిటీతో గెలిపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బాపట్ల పట్టణ వైఎస్ఆర్సిపి అధ్యక్షుడు కాగిత సుధీర్ బాబు, జెసిఎస్ కన్వీనర్ చింతల రాజ శేఖర్, వైఎస్ఆర్సిపి టౌన్ కన్వీనర్ ఆడే కేథరిన్, మహిళా కార్యకర్త సేరమ్మ, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 50 మంది పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ



కర్లపాలెం, మేజర్‌న్యూస్: ప్రతి పేదవారు ప్రతి ఒక్క రు సంతోషంగా రంజాన్ పండుగ జరుపుకోవాలని ముస్లింలు యూత్ అన్నా రు. కర్లపాలెం ము స్లిం రంజాన్ మాసం పండుగ పురస్కరించుకొని కర్లపా లెంలో ఉన్న పేదలకు, వృద్ధులు 50 మందికి నిత్యవసర సరుకులు పంపిణీ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రంజాన్ ,బక్రీదు పండుగకు పేదలకు నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరుగుతుందన్నారు.అదే విధంగా గతంలో పేద కుటుంబానికి పెళ్లి కూడా చేయడం జరిగిందని తెలిపారు. ఈ కమిటీ ముఖ్య ఉద్దేశం పేదలకు ఆదుకోవడమే లక్ష్యంగా పెట్టడం జరిగింది అని పేర్కొన్నారు.ఇలాంటి కార్యక్రమాలు చేసేందుకు సహకరిస్తున్న కర్లపాలెం ముస్లిం సోదరులకు ముస్లిం కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదములు తెలి యజేశారు. ఈ కార్యక్రమంలో కర్లపాలెం ముస్లిం సోదరులు, ముస్లిం కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కుందుర్తిలో గొట్టిపాటి తనయుడు ఎన్నికల ప్రచారం



సంతమాగులూరు, మేజర్‌న్యూస్: మండలంలోని కుందుర్తి గ్రామంలో ఉమ్మడి కూటమి అభ్యర్థి గొట్టిపాటి రవికుమార్‌కు మద్దతుగా తనయుడు గొట్టిపాటి హర్షవర్ధన్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఇంటింటికి వెళ్లి తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే చేపట్టబోయే పథకాలను వివరిస్తూ మే 13న జరగనున్న ఎన్నికల్లో సైకిల్ గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. ఈ సందర్భంగా హర్షవర్ధన్ మాట్లాడుతూ సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ళు అనే నినాదంతో తెలుగుదేశం పార్టీ ఆవిర్భవించిందని, సమాజంలో ప్రతి పౌరుడు బాధ్యతతో ఆలోచించి తమ ఓటు హక్కును ఉపయోగించుకోవాలని కోరారు. పతనమైన రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను పునరుద్ధరించి రాష్ట్రాన్ని స్వర్ణాంధ్రప్రదేశ్‌గా చేయగల సమర్థుడు నారా చంద్రబాబునాయుడని ఆయన్ను తిరిగి రాష్ట్ర ముఖ్యమంత్రి చేయాల్సిన భాధ్యత ప్రజలపై ఉందని తెలిపారు. వాలంటీర్ వ్యవస్థకు తెలుగుదేశం పార్టీ వ్యతిరేకం కాదని తెదేపా అధికారంలోకి రాగానే 5వేల రూపాయలు ఉన్న గౌరవ వేతనం రూ.10వేలుకు పెంచుతామని, అంతేకాక ఉన్నత ఉద్యోగాలు పొందేందుకు శిక్షణ కూడా ఉచితంగా ఇస్తామని తెలిపారు. అవ్వ తాతలకు ఏప్రిల్ నెల నుండే రూ.4 వేలు ఆడబిడ్డలకు అండగా ఉండేందుకు 18 సం.లు నిండిన ప్రతి ఆడబిడ్డకు నెలకు రూ.1500లు, తల్లికి వందనం కింద చదువుతున్న ప్రతి చిన్నారికి సంవత్సరానికి రూ.15వేలు, ప్రతి పేదకుటుంబానికి సంవత్సరానికి 3 ఉచిత గ్యాస్ సిలెండర్లు, నిరుద్యోగ యువతకు 3వేల రూపాయలు నిరుద్యోగ భృతి 4 లక్షల ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన తదితర పథకాలను ఎటువంటి వివక్ష లేకుండా అందించి పేద ప్రజలను ఆదుకుంటామని హామీ ఇచ్చారు. ఇళ్ల స్థలాలను మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఎస్సీ, ఎస్టీ హక్కులను కాపాడటానికి చిత్తశుద్ధితో కృషి చేస్తామని, రాజ్యాంగం వారికి కల్పించిన హక్కులను చట్టబద్దంగా అమలు చేసి సాధికార సంక్షేమాన్ని అందిస్తామని గొట్టిపాటి హర్షవర్ధన్ భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక తెదేపా, బిజెపి, జనసేన శ్రేణులు, గొట్టిపాటి అభిమానులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.